ఆదివారం
ఆంధ్రప్రభ
18 సెప్టెంబర్ 2016

కారుమేఘాలు





అసలు పేరు స్వీటీనే!

సినిమాల్లోకి రావడం వల్లే తన జీవనశైలి పూర్తిగా మారిపోయిందని అనుష్క చెప్పుకొచ్చారు. తెలుగు, తమిళ భాషలలో అగ్ర కథానాయికగా కొనసాగుతున్న ఆమె తాజాగా 'బాహుబలి2', 'భాగమతి', 'సింగం3', 'ఓం నమో వెంకటేశ' చిత్రాలు చేస్తూ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. తెలుగు, తమిళ భాషలలో తాను నటించిన కొన్ని చిత్రాలు తనకు ఎనలేని పేరు తెచ్చిపెట్టడం తనకెంతో సంతోషాన్ని కలిగించిందని అంటున్నారు. సినిమారంగంలో కొందరు తనను స్వీటీగా సంభోదిస్తుంటారని, అది తన ముద్దుపేరు కాదని, వాస్తవానికి తన అసలు పేరు అదేనని అన్నారు. నటి అయిన కారణంగానే వివిధ దేశాలు తిరగగలిగానని, వివిధ చిత్రాల షూటింగ్‌ల నిమిత్తం అనేక దేశాలను సందర్శించే అవకాశం కలిగిందని వివరించారు. నటి కావడంతో అంతస్తు పెరిగిందని, తాను నటించిన సినిమాలు విడుదలైనపుడు అభినందనలు, ప్రశంసలు లభించడం కొత్త ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని ఇస్తుంటాయని, ఒకవేళ తనకు అవేవీ లేకపోయినా సంతోషంగానే ఉంటానన్న అభిప్రాయాన్ని ఆమె వ్యక్తంచేశారు. తనకు స్థోమత ఉన్నప్పటికీ ఆడంబరాల జోలికి వెళ్లనని, సింపుల్‌గా ఉండటానికే ఇష్టపడతానని ఆమె చెప్పుకొచ్చారు. షూటింగ్ పూర్తయిన తర్వాత ఇంటికి రాగానే ఓ సాధారణ అమ్మాయిలా మారిపోయి, అందరితో కలివిడిగా ఉంటానని అంటోంది.

\- శ్రీరామ్

విజయం చుట్టూ పరిభ్రమించే సినిమారంగంలో అది అందకపోతే ఆ తారల పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించవచ్చు. వాస్తవానికి అపజయమైనా, విజయమైనా ఒకరి కారణంగానే ఏదీ జరగదని అనుభవజ్ఞులు అంటుంటారు. ఒక్కోసారి తారలు తమ పాత్రలలో ఎంతో బాగా నటించి, మంచిమార్కులే తెచ్చుకున్నా వారు నటించిన చిత్రం అపజయం పాలైతే ఆ ప్రభావం ఎంతో కొంత పడక మానదు. వర్థమాన కథానాయిక నీహారిక స్థితి కూడా ఇందుకు భిన్నంగా ఏమీలేదు. ఆమె నటించిన తొలి చిత్రం 'ఒక మనసు' ఆశించినస్థాయి విజయాన్ని అందుకోలేకపోయిన విషయం తెలిసిందే. అయినా నటనాపరంగా నీహారికకు మాత్రం మంచి మార్కులే

మరో ప్రయత్నం...!

పడ్డాయి. ఈ నేపథ్యంలో ఆ సినిమా విడుదలై కొద్దిరోజులు కావడంతో ఇప్పుడామె రెండవ సినిమా కోసం అభిమానులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. పంజాబీలో విజయాన్ని అందుకున్న ఓ సినిమా రీమేక్‌లో ఆమె నటించనున్నట్లు సమాచారం. ఇందులో వర్థమాన హీరో విజయ్ దేవరకొండ నటించనున్నట్లు, అతనికి జంటగా ఆమె కనిపించనున్నట్లు పరిశ్రమలో వినిపిస్తోంది. ఇదిలావుండగా, తన సొంత బేనర్‌లో 'మొదటి పెళ్లిచూపులు' అనే వెబ్ సిరీస్‌ను నీహారిక నిర్మిస్తున్నట్లు, హరీష్ నాగరాజ్ ఈ సిరీస్‌కు దర్శకత్వం వహిస్తున్నట్లు తెలిసింది. గతంలో నీహారిక చేసిన ముద్దపప్పు ఆవకాయ వెబ్ సిరీస్ నెటిజన్లను అలరించినప్పటికీ, ఈ వెబ్ సిరీస్‌లో మాత్రం ఆమె నటించడం లేదని అంటున్నారు. ఇందులో నయా అనే నూతన నటి నటిస్తున్నట్లు సమాచారం.



ఆదివారం

ఆంధ్రప్రభ

లోపలి పేజీల్లో...

''చెడ్డవారి దురాగతాల కంటే మంచివారి మౌనమే అత్యంత విషాదకరం'.

- మార్టిన్ లూథర్ కింగ్



''రిమ్‌జిమ్ రిమ్‌జిమ్ హైదరాబాద్... రిక్షావాలా జిందాబాద్...
మూడు చక్రములు గిరగిర తిరిగితే మోటారు కారు బలాదూర్''

మట్టిలో మాణిక్యం సినిమాలో హీరో (చలం) హైదరాబాద్ నగర వీధుల్లో రిక్షా తొక్కుతూ హాయిగా పాడుకున్న పాట ఇది. అది కాలుష్యపు కోరలకు చిక్కని ప్రశాంత నగర జీవనం. ఇప్పుడు సరదాగా చూద్దామన్నా సైకిల్ రిక్షాలు కనిపించడంలేదు. పాతిక సంవత్సరాల క్రితం భాగ్యనగరంలో సిటీబస్సులు, అక్కడక్కడ ఆటోలు ఉండేవి. లోకల్‌గా తిరగాలంటే ఎక్కువగా సైకిల్ రిక్షాలే ఉండేవి. స్కూటర్లు, సైకిళ్లకు కొదవలేదు. కార్లు మాత్రం చాలా తక్కువగా ఉండేవి. అందుకే అప్పుడు రోడ్లు ఖాళీగా, విశాలంగా కనిపించేవి. పొల్యూషన్ బాధ కూడా ఉండేదికాదు. కానీ ఇప్పుడు ఏ రోడ్డు మీద, ఏ సందులో చూసినా కార్లే.. కార్లు... విపరీతమైన కాలుష్యం... చిన్న వర్షం పడితే ట్రాఫిక్ జామ్... ఒకచోట నుంచి మరో చోటుకు వెళ్లాలంటే దూరంతో సంబంధం లేకుండా పెరిగిపోతున్న ప్రయాణ సమయం. అందుకే ఇప్పుడు అందరూ కారుల్లో వెళ్లడానికే ప్రాధాన్యతనిస్తున్నారు. దాంతో ఒక్క హైదరాబాద్ నగరమే కాదు.. ప్రపంచ వ్యాప్తంగా ప్రధాన నగరాలన్నీ కాలుష్యపు 'కారు' మేఘాల కింద విలవిల్లాడిపోతున్నాయి. గుడ్డిలో మెల్ల అన్నట్టుగా వీటినుంచి ధరణిని, మనుషులను కాపాడాలనే పనిలో పడింది ప్రపంచం. కారులేని లోకానికి పిలుపునిస్తూ 1994లో 'వరల్డ్ కార్ ఫ్రీ డే'ని ప్రవేశపెట్టింది. అఫీషియల్‌గా 2000 సెప్టెంబర్ 22వ తేదీన మొట్టమొదటిసారిగా 'ప్రపంచ కార్ ఫ్రీ డే'ని అమలుచేశారు. అధికారికంగా సెప్టెంబర్ 22న కార్ ఫ్రీ డే నిర్వహిస్తున్నప్పటికీ ఒక్కో ప్రాంతంలో ఒక్కో తేదీన దీనిని జరుపుకుంటున్నారు.

విశిష్టమైన సంచిక

ఈవారం 4 సెప్టెంబర్,2016 ఆదివారం అనుబంధంలో వినాయకుని ప్రత్యేక సంచిక 'మట్టి గణపయ్య వందనం' ముఖచిత్రం ఫొటోగ్రఫీ బాగుంది. విఘ్నరాజా అని పేరు ఎలా వచ్చిందో, వినాయకుడికి తులసి ఎందుకు నిషిద్ధం అనే రెండు విషయాలు తెలుసుకొని ఆనందించాం.



ఇంతవరకు ఈరెండు విషయాలు మాకు తెలియవు. తమిళనాడులోని నాగర్ కోయిల్ జిల్లాలోని కేరళాపురంలో మిరాకిల్ వినాయగర్ ఆలయం పూనాలోని సోమర్‌పేట త్రిసూంద్ గణపతి దేవాలయం రెండు దేవాలయాల విశిష్టత భగవంతుడంటే అనగా వినాయకునిపై భక్తుల నమ్మకం బాగా తెలియజేసారు. పత్రిపూజలోని పరమార్థం పేజీలో 21 రకాల ఆకులతో వినాయకున్ని పూజించడం వినాయకుని పూజించే పత్రాలు పేర్లు వాటి ఉపయోగాలు బాగా రాసారు. అర్కపత్రం, జిల్లేడాకు పాము తేలుకుట్టినప్పుడు విషాన్ని హరించడానికి ఈ ఆకుని ఉపయోగిస్తారు అని తెలుసుకొన్నాం. ఈవారం వినాయక చవితి ప్రత్యేక సంచిక ఆంధ్రప్రభ పాఠకులకు ఆనందాన్ని కలుగజేసింది. ప్రతి ఒక్కరు గణపతి గురించి తెలుసుకోదగిన చాలా వ్యాసాలు అనుబంధంలో పొందుపరిచారు. ఇటువంటి అమూల్యమైన విషయాలను తెలియజేసిన ఆంధ్రప్రభ ఎడిటర్ గారికి అభినందనలు.

- పట్నాల సూర్యనారాయణ, రాజమండ్రి

● మీ మెయిల్

విలువైన ప్రత్యేక సంచిక

ఈవారం వినాయక చవితి సందర్భంగా 4 సెప్టెంబరు ఆదివారం అనుబంధంలో సిద్ధి వినాయక వ్రత కల్పం, కథతో బాటు అన్ని వ్యాసాలూ బాగున్నాయి. ముఖ్యంగా పత్రి పూజ లోని పరమార్థం వ్యాసంలో ఆయా ప్రతాల లోగల ప్రత్యేకతలు చక్కగా వివరించారు. ధన్యవాదములు.


-శాంతమూర్తి,హైదరాబాద్


చదివించే కథనాలు

ఈవారం వినాయక చవితి సందర్భంగా 4 సెప్టెంబరు ఆదివారం అనుబంధంలో 24వ పేజీలో 'విఘ్నాలను తొలగించే అయినవిల్లి వినాయకుడు' అనే శీర్షికతో వచ్చిన కథనం బాగుంది. అయినవిల్లి ఆలయ ప్రత్యేకతను, వినాయకచవితిరోజు జరిగే ఉత్సవాల గురించి చక్కటి వివరాలు మాకు అందజేసారు. ఇలాంటి పుణ్యక్షేత్రాల వివరాలు తెలియజేసినందుకు ఆదివారం ఆంధ్రప్రభకు అభినందనలు.


-ఎమ్. సుశీల, నిజామాబాద్

మీ అభిప్రాయాలు కింది చిరునామాకు తెలియజేయగలరు.
ది ఎడిటర్, ఆంధ్రప్రభ ఆదివారం అనుబంధం
జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, హైదరాబాద్ - 500033.
ఇ-మెయిల్ ఐ.డి.: sundayprabha@gmail.com


ఐడియా దేశాన్ని మార్చేయాలి: మోడీ
మోడీ గారు ఐడియాల మధ్యలో చిక్కుకున్నారు.. వెతుక్కో


జిల్లాలన్నీ తిరిగిన అనుభవం ఉందట
ఏ జిల్లాకు పంపినా ఓకేనట
కొత్త జిల్లాలకు ఆర్టీసీ బస్సులు


టాప్ 10 సంపన్న దేశాల్లో భారత్ @ 7
లేకపోతే ఇన్నేసి ధరలు పెట్టి ఏ దేశంవాళ్లు కొంటారు చెప్పు? ఉప్పు-పప్పు


అబ్బే...న్యూస్ పేపర్ కాదర్రా మీరిచ్చిన హామీలు గుర్తు చేసేందుకు రోజుకో పత్రమట...
హామీలు నెరవేర్చకవడంలో కేంద్రంతో ఇబ్బందేమీ లేదు
— చంద్రబాబు

వేదంలో ప్రముఖం సరమా కథ

ఇంద్రస్యాంగిరసాం చేష్టౌవిదత్ సరమా తనయాయ ధాసితు।
బృహస్పతిర్భినదద్రిం విదద్గాః సముస్రియాభార్వావశన్త నరః॥
(ఋగ్వేదం 1,62-3)

ఇంద్రుడు, అంగీరసుల కోరికను అనుసరించి సరమా తన సంతానానికి జీవికను కనుగొంది. బృహస్పతి పర్వతాలను చీల్చాడు. పశువులను కనుగొన్నాడు. దేవతలు విజయ నినాదాలు చేశారు. వేదంలో అనేక సంఘటనలున్నాయి. వాటి మామూలు అర్థాలు తీసుకుంటే మామూలు కథలుగా ఉంటాయి. వాటిలోని ప్రతీకలను తెలుసుకుని పై పదాలలో దాగున్న అర్థాలను విశ్లేషించి తెలుసుకుంటే, అద్భుతమైన గాథలుగా అనిపిస్తాయి. ప్రతీకలను దాటి పదాల వాడకం వెనుక ఉన్న సృజనాత్మకపుటావేశాన్ని, భావనా బలాన్ని, అనిర్వచనీయమైన ఆధ్యాత్మిక సత్యదర్శన సంజనిత తీవ్రమైన సృజనాత్మపుటావేశాన్ని అనుభవిస్తే అత్యద్భుతమైన ఆధ్యాత్మిక సత్యాలు అవగతమౌతాయి.

సాధారణంగా, ఇద్దరు వ్యక్తులు కలిస్తే, ఒక వ్యక్తి మరో వ్యక్తిపై తన ఆధిక్యతను నిరూపించుకోవాలని ప్రయత్నిస్తాడు. ఎదుటి వాడి కష్టాలను చులకన చేసి, సమస్యలను తేల్చేసి వాడి బాధలు వాడివి కావని తేలికగా తీసిపారేస్తాడు. ఇది మానవ స్వభావం. ఇద్దరు కలిస్తేనే ఒకరు మరొకరిపై తన ఆధిపత్యాన్ని నిలుపుకోవాలని, ఆధిపత్యం సాధించాలని ప్రయత్నించటం స్వాభావికమైతే, ఒక సమాజాన్ని మరొక సమాజం గెలుచుకున్నప్పుడు, గెలిచిన సమాజం ఓడిన సమాజంపై ఆధిక్యం సంపాదించటం సులభమవుతుంది. అయితే, భౌతికంగా ఓడినా, మానసికంగా ఆ సమాజం శక్తివంతమైనదైతే ఆ సమాజంపై తన ఆధిక్యతను సాధించటం గెలిచిన వారికి కష్టమౌతుంది. అలాంటి సందర్భాలలో ఓడిన సమాజంపై దాడి కేవలం భౌతికానికి పరిమితం కాదు. అది మానసికం, సాంస్కృతికం, ధార్మికస్థాయిలలో కూడా సాగితే కానీ గెలిచిన వారి విజయం సంపూర్ణం కాదు. భారతీయధర్మానికి, చరిత్రకు, సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన ఏ అంశాన్నయినా ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని విశ్లేషించాల్సి ఉంటుంది అంటే, భారతీయ ధర్మానికి, సంస్కృతి సంప్రదాయాలకు సంబంధించిన విషయాలేవైనా ఎదుటివారు ముఖ్యంగా పరాయి వారు చెప్పిన ప్రతిదాన్నీ సత్యంగా భావించి నమ్మాల్సిన అవసరం లేదన్న మాట. కానీ భారతీయ ధర్మం, చరిత్ర, సంస్కృతి, సాంప్రదాయాలు, సమాజంతో సహా ప్రతివిషయానికీ విదేశీయుల వ్యాఖ్యలు, రాతలు, తీర్మానాలు ప్రామాణికం అనటం గమనార్హం. ఇందువల్ల అనేక అద్భుతమైన సత్యాలు అవహేళనకు గురయ్యాయి. అసలు అర్థాన్ని కోల్పోయి పెడార్థంలో ప్రచారమయ్యాయి.

వేదంలో సరమా కథ అత్యంత ప్రాచుర్యం పొందిన కథ. నదికి ఆవలి వైపున ఉండే 'పాణి'లు ఆవులను ఎత్తుకుని పోయి గుహలో దాస్తారు. ఇంద్రుడి ఆదేశాలను అనుసరించి 'సరమా' గుహలో దాగిన ఆవుల జాడ తెలుసుకుంటుంది. పాణిలను హెచ్చరిస్తుంది. ఇంద్రుడి శక్తి గురించి తెలిపి ఆవులను విడుదల చేయమంటుంది. సరమా చూపిన జాడను అనుసరించి ఇంద్రుడు గుహ నుండి గోవులను విడిపిస్తాడు. పైపైన చూస్తే ఇదీ కథ.

ప్రాచీనకాలంలో పశువులే ధనం కాబట్టి, గోవులను ఎత్తుకు పోయి దాచటం, వాటిని విడిపించటం కోసం దేవతల రాజు, వీరుడు అయిన ఇంద్రుడు రంగంలో దూకటం....ఇదంతా ఇంకా నాగరికత అభివృద్ధి చెందని కాలంలోని అనాగరికుల కాల్పనిక కథలుగా అనిపిస్తాయి. ఈ కథను పాశ్చాత్యులూ అలాగే అర్థం చేసుకోవటంలో ఆశ్చర్యం లేదు. ఎందుకంటే ఇలాంటి కథే గ్రీకు పురాణాలలో ఉంది. సరమా లాంటి వాడు హెర్మెస్. ఇతడు దేవతల దూత. ముఖ్యంగా 'జియాస్' అనే దేవుడి మాట వింటాడు. హెర్మెస్ కొడుకు పాణి. హెర్మెస్ పశువుల కాపరుల దేవుడు. గొర్రెలు కాచేవారికి కుక్కల అవసరం ఉంటుంది. గ్రీకు పురాణ కథ ప్రకారం 'అపోలో'తో దేవుడి నుండి హెర్మెస్ గోవులను దొంగిలించి 'ఆల్ఫెయాస్' అనే నది దగ్గరి గుహలో దాస్తాడు. గ్రీకుల సంప్రదాయం ప్రకారం గోవులను దాచిన గుహలను 'పానీ' అంటారు. జియాస్ ఆజ్ఞను అనుసరించి హెర్మెస్ గుహలో దాచిన గోవులను విడుదల చేస్తాడు. మాక్స్‌ముల్లర్ సరమాను 'హెలెన్ ఆఫ్ ట్రాయ్'తోటి పాణిలను 'పారిస్'తోటీ పోలుస్తాడు. గ్రీకు కథల ప్రకారం 'అందమైన హెలెన్'ను ట్రాయ్ రాజయిన 'పారిస్' ఎత్తుకుని వచ్చేస్తాడు. దాంతో అక్కడ ఎత్తుకుపోవటం, ఇక్కడ ఎత్తుకుపోవటం ఉంది కాబట్టి రెండు ఎత్తుకుపోయే కథలూ ఒకటేనని తీర్మానించాడు మాక్స్‌ముల్లర్. వేదంలోని పాణిలలాంటి వాడు పారిస్. వేదంలోని పాణిలలాగే పారిస్ హెలెన్‌ను ఆశపెట్టి లోబరచుకోవాలని చూస్తాడు. హెలెన్ వేదంలో సరమా లాంటిది. వేదంలో సరమా ప్రలోభాలకు లొంగదు. కానీ గ్రీకు పురాణాల్లో లొంగిపోతుంది' అని వ్యాఖ్యానించాడు. అంటే వేదఋషులు ఒక ఆధ్యాత్మిక అనుభవాన్ని పొంది, తాము దర్శించిన సత్యాన్ని భౌతిక ప్రపంచంలో అందరికీ అర్థమయ్యే రీతిలో ప్రకటించేందుకు అందరికీ పరిచయమయిన ప్రతీకల ఆధారంగా చేసుకుంటే, ఆ ప్రతీకాలతో, భావావేశంతో ఏమాత్రం పరిచయం, అనుబంధం లేని పాశ్చాత్యులు తమ దృష్టితో వేదమంత్రాలను చూసి ప్రతి పదార్థ తాత్పర్యాలు తెలుసుకుని తమ సంస్కారాన్ని అనుసరించి వ్యాఖ్యానించేశారన్నమాట. పైగా, వారికి అలాంటి కథలు వారికి పరిచయమున్న పురాణాలలోనూ ఉండటంతో ఇంకేం వేదంలో గొప్ప ఏమీ లేదు. ఇదీ మన పురాణాలలాంటిదే'అని తీర్మానించారు. వేదాన్ని భారతీయులు గౌరవించి అనుసరిస్తూండటంతో కాస్త హేళన చేసి, వేదాలను, గ్రీకు పురాణాల స్థాయికి దించేసి 'ఇదే నిజం' పొమ్మన్నారు. కానీ భారతీయుల సంస్కారం వేరు. భారతీయ అనుభూతుల స్వరూపం వేరు. భావతీవ్రత వేరు. జీవలక్షణం వేరు. దానికి పూర్తిగా భిన్నమయిన వ్యాఖ్యలను వారు ఆమోదించటం కష్టం. అందుకే, ఆరంభం నుంచీ పాశ్చాత్య వ్యాఖ్యలను భారతీయ వ్యాఖ్యాతలు ఆమోదించటం కష్టం. అందుకే, ఆరంభం నుంచీ



పాశ్చాత్య వ్యాఖ్యలను భారతీయ వ్యాఖ్యాతలు ఆమోదించటం లేదు. తమ సంస్కారాన్ని, అనుభూతిని, భావనాబలాన్ని అనుసరించి ఈ కథలో దాగి ఉన్న మార్మికతను, సత్యాన్ని విశ్లేషించి వివరిస్తున్నారు. వేదంలో ఆరంభంలో 'సరమా'అనేది ఓ 'దేవతల శునకం' అన్న భావన లేదు. 'సరమా' దేవతల దూత అన్న భావనే కనిపిస్తుంది. కానీ 'సరమా' దేవతల శునకం అయింది. తరువాత కథలలో 'సరమా' పాణిల ప్రలోభానికి లొంగింది. కానీ 'సరమా' అనేది 'దివ్యశునకం' లా స్థిరపడింది.

గ్రీకుపురాణాల్లో హెర్మెస్ మరణించిన వారికి దారిచూపటం, మన పురాణాల్లో యముడి దగ్గరో ఓ కుక్క ఉండటం .....'మీది తెనాలి మాది తెనాలి' రీతిలో వేదాన్ని వ్యాఖ్యానించి, నమ్మించే వీలు కల్పించింది. కానీ పాశ్చాత్యుల వ్యాఖ్యానాలు, విడిచి, వారి దృష్టిని వదలి, మనదైన దృష్టితో చూస్తే 'సరమా' కథలో పలు విభిన్నమైన కోణాలు కనిపిస్తాయి. పదాల భౌతిక అర్థాన్ని విడిచి, పైపై పొరలు తొలగించి పదాలలో దాగి ఉన్న ఆధ్యాత్మిక మార్మిక సత్యాలను గ్రహించే ప్రయత్నం చేస్తే మామూలు పశువులను ఎత్తుకుపోతే విడిపించే కథ అంత మామూలు కాదనీ, భవిష్యత్తు కాలంలో చెలరేగిన అనేక ఆలోచనలకూ, సిద్ధాంతాలకూ ఆధారమైన సత్యాన్ని తనలో పొదుగుకున్న అత్యద్భుతమైన మంత్రం అనీ అర్థమవుతుంది.

- కస్తూరి మురళీకృష్ణ
సెల్ నెం. 98496 17392

మంచి చెడుల సంగమమైన ఈ జీవితంలో కీర్తిప్రతిష్ఠలే శాశ్వతం కానీ సిరిసంపదలు కాదు ●




స్వచ్ఛంద ప్రజాసేవకుడు
గుండాల రామకృష్ణయ్య

"ప్రార్థించే పెదవులకన్నా పనిచేసే చేతులే మిన్న" అన్న మదర్ థెరిసా సూక్తి జాతీయ స్వచ్ఛంద సంస్థలకు చుక్కానిలాంటిది. తన స్వార్థమే చూసుకోకుండా సామాజిక పరంగా పరులకు సేవలందించే వారు ధన్యులని పలువురు కవులు, రచయితలు తమ రచనల్లో వెలువరించారు.

స్వచ్ఛంద సంస్థలకు జాతీయ నిధులో, అంతర్జాతీయ నిధుల వెల్లువ వస్తే కానీ పనిచేయలేమని, సహాయ కార్యక్రమాలు అందించలేమని పలు స్వచ్ఛంద సంస్థల ఉవాచ. కాని అటువంటి నిధులకు ఎదురుచూడకుండా తన శక్తిసామర్థ్యాలతో స్వచ్ఛంద ప్రజాసేవకు పూనుకున్నవారు గుండాల రామకృష్ణయ్య. ఆయన సేవకు తగిన గుర్తింపు లభించింది. 2016 సంవత్సరానికి ఢిల్లీలోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్, మేనేజ్ మెంట్ సంస్థనుండి 'భారత ఆణిముత్యం' అవార్డును అందుకున్నారు.

రామకృష్ణయ్య చిత్తూరు జిల్లా వాయిల్పాడ్, చిన్నగొట్టిగల్లు గ్రామంలో పేదకుటుంబంలో 1929న జన్మించారు. తండ్రి గుండాల వెంకటస్వామి బడిపంతులు. 1952-54లో మదనపల్లె థియోసాఫికల్ కళాశాలలో డిగ్రీ పూర్తిచేశారు. డిగ్రీలో తెలుగులో ప్రథమ శ్రేణి మార్కులకు "రుక్మిణి అరుండేల్" బహుమతిని పొందారు. కళాశాలలో నాయకత్వ, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలపై నాయకత్వ లక్షణాలను పొంది, సంస్థ ఏర్పాటు చేసి ప్రజలకు ఉత్తమ సేవలందించారు. 1953లో సంభవించిన కరువు బాధితులకు రష్యా దేశం పంపిన గోధుమలు పంపిణీలో, గోదావరి వరదబాధితుల సహాయార్థం విరాళాల సేకరణలో పాల్గొన్నారు. 1953లో మదనపల్లె కళాశాలలో "ఆంధ్ర సారస్వత పరిషత్"ఆధ్వర్యాన రాయలసీమలో ప్రప్రథమంగా తెలుగు భాషా, సాహిత్యం, చరిత్ర, సంస్కృతి కళల అభివృద్ధికి దోహదపడేలా "ఆంధ్ర సంస్కృత వారోత్సవాలు, ఘనం గా నిర్వహించి పలువురు కవులను, కళాకారులను సత్కరించడం జరిగింది. అవార్డు గ్రహీత విద్యార్థి దశ నుండి ప్రజా సమస్యల్ని తెలుగు, ఇంగ్లీష్ పత్రికల్లో ప్రచురింపజేసి సీనియర్ పాత్రికేయుడిగా పేరు సంపాదించుకొన్నారు. ఎలాంటి విదేశీ నిధులు గానీ, కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖల గ్రాంట్లు గానీ లేకుండా స్థానిక వనరులతోను, అభివృద్ధి శాఖల సహకార సమన్వయంతో వంద శాతం స్వచ్ఛంద సంస్థగా 64 సంవత్సరాలుగా కొనసాగిస్తున్న స్వచ్ఛంద సేవా పిపాసి చిత్తూరు జిల్లా వాసి గుండాల రామకృష్ణయ్య 2016 సంవత్సరానికి గాను ఢిల్లీలోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్,మేనేజ్‌మెంట్ సంస్థ నుండి 'భారత ఆణిముత్యం' అవార్డును ఆయనకు ఇవ్వడం అభినందనీయం.

1952వ సంవత్సరం నుండి చిత్తూరు జిల్లా, పుంగనూరు నియోజకవర్గం, చౌడేపల్లి మేజర్ గ్రామ పంచాయితీలో వ్యవస్థాపితమైన పుంగనూరు గ్రామీణ పునర్నిర్మాణ సంస్థ వ్యవస్థాపకులుగా గుండాల రామకృష్ణయ్య నియామకమయ్యారు. ఆయన గత ఐదు దశాబ్దాలుగా సంస్థ వ్యవస్థాపకుడిగా, గ్రామీణాభివృద్ధికి తోడ్పడే పలురంగాలలో అవగాహనతో పనిచేస్తున్నారు. విదేశీ నిధులు జాతీయ నిధులను ఆశించకుండా తనదైన రీతిలో సామాజిక సేవ,ప్రభుత్వపరమైన, సంక్షేమాల వివరాలను ప్రజలకు తెలియజేసేవారు. గ్రామాలలో



● నువ్వు చేసే పని గొప్పది అయితే ఆ పని నిన్ను ఈ ప్రపంచంలో గొప్పవాడిగా నిలబెడుతుంది

యువజన సంఘాలు సంఘటితమైతే గ్రామీణ అభివృద్ధికి ఢోకా ఉండబోదని యువతకు బోధించి యువజన సంఘాలను సంఘటితం చేసారు. అంతేకాకుండా ఆరోగ్యం, వైద్య పరంగా గ్రామీణులను చైతన్యపరచటం, కుటుంబ నియంత్రణ, మాత శిశు సంక్షేమం గురించి గ్రామాలలో సమగ్ర అవగాహన కల్పించటం, సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ శాఖలలోని లొసుగుల్ని సామాజికపరంగా రాబట్టి వారిని చైతన్యవంతుల్ని చేయడం లాంటి కార్యక్రమాల ద్వారా ఐదు దశాబ్దాలకు పైగా బృహత్తర సామాజిక సేవలను తమ సంస్థ ద్వారా అందించారు. మితం వ్యయంతో సామాజికపరంగా అత్యంత విలువైన సేవలు అందించిన సంస్థ వ్యవస్థాపకుడు గుండాల రామకృష్ణయ్యకు ఢిల్లీలోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్, మేనేజ్‌మెంట్ సంస్థ నుండి 2016 సంవత్సరానికిగానూ ''భారత ఆణిముత్యం'' అవార్డును అందజేసింది.

ఈ అవార్డు ప్రదానం పట్ల చిత్తూరు జిల్లాలోని పలు స్వచ్ఛంద సేవాసంస్థలు, సేవా కార్యక్రమాల పట్ల నిజాయితీగా వ్యవహరించే సామాజిక సేవా కార్యకర్తలు తమ హర్షాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భంగా వ్యాసకర్త (ఫ్రీలాన్సర్) గుండాల రామకృష్ణయ్యను ప్రశ్నిస్తే పుంగనూరు తాలూకాలోని గ్రామాలలో యువజనులను ప్రోత్సహించి మొదట సంఘాలను ఏర్పాటు చేశాను. ఆ తర్వాత సంఘాలకు ప్రభుత్వపరమైన సంక్షేమ కార్యక్రమాలు, విద్యా, వైద్య సదుపాయాలు అందేలా చర్యలు తీసుకొన్నాను. రైతాంగం వ్యవసాయపరంగా అవలంబించాల్సిన ఆధునిక వ్యవసాయ పద్ధతులను తెలియజేసాను. ప్రభుత్వ పరమైన నిధులకు ఎదురుచూడకుండా గ్రామమంతా ఏక త్రాటిపై నిలిచి శ్రమదాన కార్యక్రమాలు నిర్వహిస్తే గ్రామానికే కాకుండా, పలు గ్రామాల ప్రజలు ఆ గ్రామానికి వచ్చేందుకు సౌకర్యం ఒనగూడుతుందని యువజన సంఘాల వారిని చైతన్యపరిచాను. దీని వలన ప్రభుత్వ నిధులను ఏమాత్రం ఆశించకుండా గ్రామీణులే స్వయం శ్రమదానంతో అనేక గ్రామాలకు రోడ్లు ఏర్పాటు చేసుకొన్నారని ఆయన తెలిపారు.

అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల వారికి ప్రభుత్వ 'వైద్యశాలల్ని' ఎలా ఉపయోగించుకోవాలో తెలియజేసాం. వైద్యపరంగా అనుభవశూన్యులైన వారితో వైద్యం చేయించుకోవడం వలన వ్యాధి తీవ్రతరం అవుతుందని, ప్రభుత్వ పరంగా వైద్యపట్టా పొందిన డాక్టర్లతోనే వైద్యసేవలు చేయించుకోవాలని సంస్థ ద్వారా అవగాహన కల్పించాను. దీంతో ఎంతోమంది రోగులు మెరుగైన వైద్య సేవలు పొందినట్లు ఆయన తెలిపారు.

రాయలసీమ ప్రాంతంలో తరచు వర్షాభావానికి గురై భూగర్భ జలాలు ఇంకిపోవడం, మెట్టపంటలు ఏమాత్రం పండించలేని పరిస్థితుల్లో రైతులకు చెక్‌డ్యాంలు ఏర్పాటు, ఇంకుడు గుంతల వల్ల లాభాలను గురించి తెలియజెప్పడమే కాకుండా, వర్షాభావ పరిస్థితుల్లో రైతులు వేయాల్సిన పంటల్ని గురించి గ్రామాలలో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పరమైన పథకాలు ప్రజలకు అందుబాటులోకి రాకుండా పోతే సమాచార హక్కుల చట్టాన్ని ఎలా ప్రజలు వినియోగించుకోవాలో తెలియజెప్పి ప్రజలను చైతన్యవంతులుగా మార్చామని ఆయన తెలియజేశారు.

పునర్నిర్మాణ సంస్థ ఆవిర్భావం

పుంగనూరు తాలూకు గ్రామీణ పునర్నిర్మాణ సంస్థకు వ్యవస్థాపకులైన గుండాల రామకృష్ణయ్య గత ఐదు దశాబ్దాలుగా గ్రామీణాభివృద్ధి, సామాజిక సంక్షేమ రంగాల్లో నిర్వహించిన ఉత్తమ సేవలను గుర్తించి ఢిల్లీలోని 'ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ మేనేజ్‌మెంట్ సంస్థ సేవారంగంలో అత్యంత విలువైన జాతీయ అవార్డు ''భారత ఆణిముత్యం''ను 2016కుగాను ప్రకటించారు.

సేవారంగంలో సంస్థల పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి కోటానుకోట్లు మంజూరు చేయించుకొని నిర్వహించే సామాజిక కార్యక్రమాల కంటే స్వచ్ఛందంగా గ్రామీణులను, భాగస్వాములను చేసి నిర్వర్తించే కార్యక్రమాలు ఎంతో విజయవంతంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. శ్రీగుండాల రామకృష్ణయ్య యువజన అభ్యుదయ కార్యక్రమాలలో సల్పిన ఉత్తమ కృషికిగాను 1966లో ఆయనకు 'ఫుల్ బ్రైట్ స్కాలర్‌షిప్ 'మంజూరైంది. దీనివలన అంతర్జాతీయ యువజన, సామాజిక కార్యకర్తల కార్యక్రమంలో భారత ప్రతినిధిగా నాలుగు నెలల పాటు అమెరికాలో ఉంటూ 64 దేశాలకు చెందిన 144మంది ప్రతినిధులతో పాల్గొనే అవకాశం లభించింది. ఈసభలో పాల్గొనడంతో ఆయన ప్రపంచవ్యాప్తంగా సామాజిక సేవా అవగాహన పొందారు. ఆయన అమెరికా పర్యటనలో ''భారత హరిత విప్లవం''పై చర్చ్ వరల్డ్ సర్వీస్ ఆహ్వానం మేరకు చర్చాగోష్ఠిలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడిన స్పీచ్‌ను రికార్డు చేసి ఆ టేప్‌ను అమెరికాలో చర్చ్‌లో



వినిపించారు. అది విని క్రైస్తవ పీఠం సేకరించిన 40,000 డాలర్ల విరాళంతో భారత్‌లో క్షామపీడిత రాష్ట్రమైన బీహార్‌కు బావులు త్రవ్వే యంత్రాన్ని కానుకగా పంపడం జరిగింది.

స్వచ్ఛంద నిర్వహణతోనే...

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల భాగస్వామ్యంతో మౌలిక సదుపాయాలు కల్పించారు. స్వచ్ఛంద యువజన సంఘాలను 1960లో పుంగనూరు తాలూకాలో ఏర్పాటు చేయడం జరిగింది. యువత ఆయా గ్రామీణ సమస్యల్ని గుర్తించి, వాటికి సంబంధించిన పరిష్కార మార్గాలకు ప్రభుత్వ శాఖల నుండి సహాయం పొందే దిశగా వారికి శిక్షణనివ్వడం జరిగింది. శ్రమదానం, పారిశుద్ధ్యం, అక్షరాస్యత, పొదుపు, ఆధునిక వ్యవసాయంలో శాస్త్రీయ సాంకేతిక మెళకువలు, పశుపోషణ, క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో అద్వితీయమైన కృషి సల్పినందుకే ఆయనకు భారత ఆణిముత్యం అవార్డు 2016కు లభించింది. వీరికి ఈ అవార్డే కాకుండా 1991లో రాష్ట్ర యువజన అవార్డు, 1968లో సుప్రసిద్ధ సాహితీవేత్త కె.సభా ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా రచయితల సంఘం రామకృష్ణయ్యకు ''బహుజన బాంధవ'' బిరుదు ప్రదానం చేసింది. సేవా దృక్పథంతో పనిచేసేవారికి అవార్డులు, రివార్డులకు కొదవలేకుండా అందివస్తాయనే నగ్నసత్యం రామకృష్ణయ్య సేవాపథం రుజువు చేసింది.

-దాసరి కృష్ణారెడ్డి
సెల్ నెం. 9885326493

ఎదుటివారి ఆలోచనల్ని గౌరవించకపోయినా పర్లేదు అపహాస్యం చేయకండి ●



కారుమేఘాలు

"రిమ్‌జిమ్ రిమ్‌జిమ్ హైదరాబాద్... రిక్షా వాలా జిందాబాద్...
మూడు చక్రములు గిరగిర తిరిగితే మోటారు కారు బలాదూర్"

మట్టిలో మాణిక్యం సినిమాలో హీరో (చలం) హైదరాబాద్ నగర వీధుల్లో రిక్షా తొక్కుతూ హాయిగా పాడుకున్న పాట ఇది.

అవి నగరంలో మోటారు కార్లు అక్కడొకటి, ఇక్కడొకటి కనబడే రోజులు.

అది కాలుష్యపు కోరలకు చిక్కని ప్రశాంత నగర జీవనం.

ఇప్పుడు సరదాగా చూద్దామన్నా సైకిల్ రిక్షాలు కనిపించడంలేదు. పాతిక సంవత్సరాల క్రితం భాగ్యనగరంలో సిటీబస్సులు, అక్కడక్కడ ఆటోలు ఉండేవి. లోకల్ గా తిరగాలంటే ఎక్కువగా సైకిల్ రిక్షాలే ఉండేవి. స్కూటర్లు, సైకిళ్లకు కొదవలేదు. కార్లు మాత్రం చాలా తక్కువగా ఉండేవి. అందుకే అప్పుడు రోడ్లు ఖాళీగా, విశాలంగా కనిపించేవి. పొల్యూషన్ బాధ కూడా ఉండేదికాదు. కానీ ఇప్పుడు ఏ రోడ్డు మీద, ఏ సందులో చూసినా కార్లే... కార్లు...

ఫలితంగా నగర జీవితం నరకప్రాయంగా మారిపోయింది. విపరీతమైన కాలుష్యం... చిన్న వర్షం పడితే ట్రాఫిక్ జామ్... ఒకచోట నుంచి మరో చోటుకు వెళ్లాలంటే దూరంతో సంబంధంలేకుండా పెరిగిపోతున్న ప్రయాణ సమయం. అందుకే ఇప్పుడు అందరూ కారుల్లో వెళ్లడానికే ప్రాధాన్యతనిస్తున్నారు. దాంతో ఒక్క హైదరాబాద్ నగరమే కాదు... ప్రపంచ వ్యాప్తంగా ప్రధాన నగరాలన్నీ కాలుష్యపు 'కారు' మేఘాల కింద విలవిల్లాడిపోతున్నాయి.

ఏసిలో కూర్చుని ప్రయాణం చేస్తుంటే హాయిగానే ఉంటుంది. కానీ మనిషి ఆరోగ్యంపై ఆ కారుమేఘాలు కమ్ముకుంటున్నాయి. గుడ్డిలో మెల్ల అన్నట్టుగా వీటినుంచి ధరణిని, మనుషులను కాపాడాలనే పనిలో పడింది ప్రపంచం. కారులేని లోకానికి పిలుపునిస్తూ 1994లో 'వరల్డ్ కార్ ఫ్రీ డే'ని ప్రవేశపెట్టింది. అఫీషియల్ గా 2000 సెప్టెంబర్ 22వ తేదీన మొట్టమొదటిసారిగా 'ప్రపంచ కార్ ఫ్రీ డే'ని అమలుచేశారు. ప్రపంచం మొత్తంమీద దాదాపు 5వేల నగరాల్లో ఈ కార్ ఫ్రీ కార్యక్రమాలు జరుగుతున్నాయి. అధికారికంగా సెప్టెంబర్ 22న కార్ ఫ్రీ డే నిర్వహిస్తున్నప్పటికీ ఒక్కో ప్రాంతంలో ఒక్కో తేదీన దీనిని జరుపుకుంటున్నారు.



సైకిళ్లు వాడే నగరాలివే...



ప్రపంచ వ్యాప్తంగా సైకిళ్లను ఎక్కువగా వాడే నగరాలు కొన్ని ఉన్నాయి. అమెరికాలోని పోర్ట్‌ల్యాండ్ అందులో ఒకటి. ఇక్కడ తిరిగే వాహనాల్లో 6 శాతం సైకిళ్లే. వీటిని తొక్కేవారికోసం ప్రత్యేకంగా సైకిల్ పాథ్‌లు ఏర్పాటుచేశారు. లోస్పీడ్ బైక్‌లైన్స్ కూడా నిర్మించారు. అలాగే మరో అమెరికా నగరం మినెపోలిస్ కూడా సైకిల్ వినియోగంలో అగ్రస్థానంలో ఉంది.

డెన్మార్క్‌లోని కోపెన్‌హెగన్‌లో 30 శాతం వాహనాలు సైకిళ్లే. నెదర్లాండ్స్‌లోని ప్రఖ్యాత పర్యాటక ప్రాంతం ఆమెస్టర్‌డాంలో సైకిళ్లే ప్రధాన ఆకర్షణ.

బ్రెజిల్‌లోని కుంటిబా, ఆస్ట్రేలియాలోని పెర్త్, జపాన్‌లోని క్యోటో, తైవాన్‌లోని కవోసియంగ్, జర్మనీలోని బెర్లిన్ వాసులకు సైకిళ్లంటే మహామోజు. బెర్లిన్‌లో అయితే సైకిల్‌వాలా కోసం ఏకంగా కారు పార్కింగ్ స్థలాలకన్నా రెండింతలు సైకిల్ పార్కింగ్ ప్లేస్‌లు ఉన్నాయి. ఏకంగా 400 మైళ్ల పొడవును బైక్‌పాథ్‌లు ఏర్పాటుచేయడం అక్కడి విశేషం.

1886లో మొదటి మోటార్ వాహనం రోడ్డుపై నడిచిన నాటి నుంచి అంచెలంచెలుగా మోటారు వాహనాలు పెరుగుతూ ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా బిలియన్ల వాహనాలు రోడ్లపై పరుగులు తీస్తున్నాయి. దాంతో భూమండలంపై వాయు, శబ్ద కాలుష్యాలు పెరిగిపోయాయి. ప్రమాదాలు పెరిగిపోయాయి.

ఒకనాడు సంపన్నుల వాహనం కారు. ఇప్పుడు మధ్యతరగతి రేఖకు కొంచెం ఎగువన వున్నవారందరి ఇంటిముందు కారు ఉంటోంది. అప్పుడు కారు కొనాలంటే ఎన్ని లక్షలైనా సొంతంగా పెట్టుకోవాల్సిందే. ఇప్పుడు ఆ బాధలేదు. అభివృద్ధి చెందిన ఐటి పుణ్యమా అని బ్యాంకుల వాళ్లు పిలిచి మరీ కారు లోన్లు ఇచ్చేస్తున్నారు. మొదటి వాయిదాకు సరిపడా జేబులో ఉంటే చాలు... మూడేళ్లు లేదా ఐదేళ్లలో రుణం మొత్తం నెమ్మదిగా తీర్చుకోవచ్చు. అందుకే కార్ల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. ప్రధానంగా గత ఐదేళ్లలో చూసుకుంటే వాహనాల సంఖ్య చెప్పుకోలేనంతగా పెరిగిపోయింది.

ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం కాలుష్యాన్ని వెదజల్లుతున్న కార్లు, ఇతర వాహనాల వల్ల దాదాపు 70 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. అందుకే మనిషి భద్రమైన లోకం కోసం అన్వేషించడం ప్రారంభించాడు. ప్రపంచంలో పలు దేశాలు ఇప్పటికే ఆబాటలో దూసుకుపోతూంటే మనం ఇప్పుడు అటువైపు నెమ్మదిగా అడుగులు వేస్తున్నాం. 1974లో కొలంబియా రాజధాని బొగొటలో తొలిసారిగా కార్‌ఫ్రీ జోన్ ప్రయోగంచేసి విజయవంతమైంది. ఇక అప్పట్నించి కార్లకు బ్రేక్‌లు పడటం ప్రారంభమైంది. గత సంవత్సరం ఢిల్లీలో అక్టోబర్ 22న కారు ఫ్రీ డేని నిర్వహించారు. అలాగే ఈ సంవత్సరం జనవరి 1 నుంచి సరి, బేసి సంఖ్యల వారీగా కార్లు రోజు విడిచి రోజు మాత్రమే పదిహేను రోజులు కారును వినియోగించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఈ ఆలోచనకు దేశవ్యాప్తంగా ప్రశంసలు వచ్చాయి. ఈ ఉద్యమానికి గుర్‌గావ్ దారిచూపింది. హైదరాబాద్ కూడా అడుగులు కలిపింది. ప్రజలు తమ సుఖాలను ఒక్కరోజు పక్కకు పెడితే కార్‌ఫ్రీ సమాజం ఏర్పడటం పెద్ద కష్టమేమీ కాదు.

సమస్య ఏమిటంటే...

అనగనగా ఆ రోజుల్లో ఆరు ఋతువులు ఉండేవి. ఆయా సమయాల్లో ప్రకృతిలో సహజసిద్ధమైన మార్పులు వచ్చేవి. అంటూ కథలు చెప్పుకునే రోజులు ఇప్పుడు వచ్చాయి. ఎందుకంటే ఒకప్పుడు వాతావరణం ఒక పద్ధతి ప్రకారం మార్పులు వచ్చేవి. వాతావరణ శాఖవారే కాదు పెద్దవాళ్లు కూడా ఏ నెలలో వాతావరణం ఎలా ఉంటుందో అప్పట్లో ఖచ్చితంగా చెప్పగలిగేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. పంచభూతాలు కలుషితమై తమ పట్టును కోల్పోతున్నాయి. భూతాపం పెరిగిపోతోంది. దానికి వాయుకాలుష్యం పాత్ర కూడా పెద్దదే. ఈమధ్య ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) 1600 నగరాల్లో వాయుకాలుష్యంపై సర్వే చేసింది. ఆ జాబితాలో మన రాజధాని ఢిల్లీ తొలిస్థానంలో నిలిచింది. రెండోస్థానంలో చైనా రాజధాని బీజింగ్ ఉంది. ఇంతకూ అంత పెద్ద నగరాలు చెత్తగా తయారవడానికి కారణమేంటి, అసలు వాయుకాలుష్యం ఏ స్థాయిలో ఉంది. ఈ విషయాలు తెలుసుకుంటే భయం వేస్తుంది.

కాలుష్యం కోరల్లో దేశ రాజధాని

దేశ రాజధాని ఢిల్లీలో గాలి ఎంతగా కలుషితమయిందో తెలుసుకుంటే గుండె బేజారవుతుంది. మనిషికి అవసరమైన స్వచ్ఛమైన గాలి ఇక్కడ కరువైపోయింది. గాలిలో మన కంటికి కన్పించని ధూళి కణాలు కలిసి ఉంటాయి. పరిమిత సంఖ్యలో ఆ కణాలుంటే నష్టమేం లేదు. కానీ ఢిల్లీలో ఉన్న కాలుష్యం స్థాయి, సాధారణ స్థాయికన్నా 13 రెట్లు అధికంగా ఉంది. పి.ఎం.2.5 స్థాయిలో అక్కడ కాలుష్యం ఉంది. ఆ ధూళి కణాలున్న గాలిని పీల్చడం వల్ల ప్రజలు ఊపిరితిత్తులు, శ్వాసకు సంబంధించిన రోగాల బారిన పడుతున్నారు. అక్కడ నివసించేవారికి క్యాన్సర్, గుండెజబ్బుల్లాంటి అనారోగ్యాలు వచ్చే ప్రమాదం ఉంది. ఢిల్లీలో గాలి ఇలా మారిపోవడానికి ఇంధనంతో నడిచే వాహనాలు ప్రధాన కారణమని తేల్చారు. దేశ రాజధానిలో రోజూ దాదాపు 90 లక్షల వాహనాలు తిరుగుతున్నాయి. వీటిలో డీజిల్‌తో నడిచే వాహనాలు ఎక్కువ. వాటిలో కార్లు మరీ ఎక్కువ. ఈ వాహనాల్లో 65 శాతం కార్లే. ఇవి వెదజల్లే కార్బన్ డయాక్సైడ్ ఇప్పుడు ప్రాణాంతకంగా మారింది. పొగకమ్ముకుపోవడం, గాలి స్వచ్ఛత కోల్పోవడం, ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలకు ఈ కార్ల వల్ల కలిగే కాలుష్యం కారణమవుతోంది. ఢిల్లీ నగరంలో ఉన్న వాహనాలకు తోడుగా దాదాపు రోజుకు 4500 కార్లు



2025 నాటికి ఎలక్ట్రిక్ కార్లు



పెరుగుతున్న కాలుష్యం దృష్ట్యా నెదర్లాండ్స్ ప్రభుత్వం డీజిల్, పెట్రోల్ కార్లను నిషేధించడానికి ప్రయత్నిస్తోంది. వీటికి బదులు విద్యుత్‌తో నడిచే ఎలక్ట్రిక్ కార్లను నడిపే ప్రయత్నం చేస్తోంది. నెదర్లాండ్స్ ప్రభుత్వం కీలక బిల్లును ఆదేశ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. ఒకవేళ ఈ బిల్లుకు ఆమోదం లభిస్తే ప్రపంచ వ్యాప్తంగా ఎలక్ట్రిక్ కార్ల అమ్మకాలకు ఇదొక సానుకూల అంశంగా మారే అవకాశం ఉంది. ఎలక్ట్రిక్ కార్ల వినియోగంతో పెట్రోల్, డీజిల్ కార్ల ద్వారా వచ్చే కాలుష్యానికి చెక్ పెట్టవచ్చు. 2025కల్లా డీజిల్, పెట్రోల్ కార్ల వాడకంపై పూర్తిగా నిషేధం విధించాలని ప్రభుత్వం భావిస్తోంది. గత సంవత్సరం 43,000 ఎలక్ట్రిక్ కార్లను డచ్ డ్రైవర్లు కొనుగోలు చేశారని గణాంకాలు తెలియజేస్తున్నాయి. దీంతో ఆటోమొబైల్ మార్కెట్‌లో ఎలక్ట్రిక్ వాహనాల షేర్ 9.6 శాతానికి పెరిగింది.

కొత్తగా రిజిస్టర్ అవుతున్నాయి. ఇలా ఈ సంఖ్య పెరిగిపోతే ఇక ఢిల్లీని ఎవరూ రక్షించలేరు. అందుకే స్థానిక ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేసి కార్లకు రెడ్ సిగ్నల్ వేయడం మొదలుపెట్టింది.

నగరంలో కాలుష్యాన్ని తగ్గించేందుకు కార్ ఫ్రీ నగరంగా మార్చాలి ఆడ్- ఈవెన్ నెంబర్ విధానాన్ని ఈ సంవత్సరం జనవరిలో 1వ తేదీ నుంచి 15 రోజులపాటు ట్రయల్ రన్‌గా అమలుచేసింది. అంటే సోమ, బుధ, శుక్రవారాల్లో చివర బేసిసంఖ్య ఉన్న కార్లు తిరిగితే, మంగళ, గురు, శనివారాల్లో సరిసంఖ్య ఉన్న కార్లు రోడ్లపై తిరుగుతాయి. అలాగే గత సంవత్సరం అక్టోబర్ 22ను కార్ ఫ్రీ డేగా రాజధాని ప్రజలు సైకిళ్లలోనూ, పబ్లిక్ వాహనాల్లోనూ ప్రయాణించారు. పదేళ్లు సర్వీస్ పూర్తయిన డీజిల్ వాహనాల రెన్యువల్ వద్దని, ప్రభుత్వాలు కూడా డీజిల్ వాహనాల రిజిస్ట్రేషన్‌ను అనుమతించవద్దని, ప్రభుత్వం మున్ముందు ఇలాంటి వాహనాలను కొనుగోలు చేయవద్దని సూచించింది. అలాగే 'ఒక కుటుంబం... ఒక కారు' అన్న నినాదాన్ని కూడా ప్రవేశపెట్టింది. దీనివల్ల కాలుష్యం బాగా తగ్గడంతోపాటు, ట్రాఫిక్ సమస్య కూడా తగ్గుతుంది. ప్రపంచంలో ఇప్పటికే ఈ విధానం అమలవుతున్న దేశాల్లో తీసుకున్న చర్యలు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయి.

తొలి అడుగు కొలంబియాలో

1974 సంవత్సరంలో కార్ ఫ్రీ జోన్ ప్రయోగాన్ని ప్రారంభించిన తొలి దేశం కొలంబియా. ఈ దేశ రాజధాని బొగొటలో వారాంతంలో కార్లు నడపటం నిషేధం. దీనికి ప్రజల నుంచి బ్రహ్మాండమైన మద్దతు లభించింది. ఈ నగరంలో అత్యంత రద్దీగా ఉండే ప్రాంతంలో ఇది అమలవుతోంది. వారాంతంలో కార్లకు బదులు సైకిళ్లు వాడతారు. వారికోసం 75 మైళ్ల నిడివిన సైకిల్ పాథ్‌లు నిర్మించారు. వారికోసం ప్రత్యేక సిగ్నలింగ్ వ్యవస్థను నెలకొల్పారు. చాలా ప్రాంతాలను సైకిళ్లపై చుట్టివచ్చేలా ఏర్పాట్లు చేశారు. ఈ ఉద్యమాన్ని స్పానిష్ భాషలో సైక్లోవియా అని ముద్దుగా పిలిచారు. అంటే బైక్ పాథ్ అని అర్థం.

పారిస్ ప్రయోగించిన పథకం

ప్రపంచంలో ఎక్కువ సంఖ్యలో కార్లను వినియోగిస్తున్న నగరం పారిస్. ముఖ్యంగా డీజిల్‌తో నడిచే వాహనాల సంఖ్య అక్కడ ఎక్కువ. అందువల్ల వాయు కాలుష్యం చాలా ఎక్కువ. టూరిస్టుల రద్దీ అధికంగా ఉన్న నగరాల్లో ఇది మొదటి స్థానంలో ఉంది. అందుకే ఈ నగర వాతావరణం మెరుగ్గా ఉండాలని స్థానిక నగరపాలక సంస్థ నిర్ణయించింది. తొలిసారి పారిస్ మేయర్ షిడల్గో వినూత్న ప్రతిపాదనలతో కార్‌ఫ్రీజోన్ పథకాన్ని అమలుచేసి భేష్ అనిపించుకున్నారు. పారిస్ నగరంలో రద్దీ ఎక్కువగా ఉండే కొన్ని ప్రాంతాల్లో దీనిని అమలు చేశారు. కారు యజమానులు వారాంతంలో నిర్దేశిత సమయాల్లో వాటిని ఉపయోగించకూడదు. అలాగే విశాలమైన సొంత పార్కింగ్ వ్యవస్థ ఉండాలి. అది లేని కారు యజమానులు పారిస్‌లో ఉండటానికి వీలులేదు. ఒకవేళ బొగ్గు పులుసు వాయువును ఎక్కువగా విడుదల చేసే కార్లుంటే జరిమానాలు అధికంగా ఉంటాయి. ఇక కార్ ఫ్రీ జోన్‌లో ఉండేవారి కోసం యోగా సెషన్స్, ఆటలపోటీలు, గెట్ టుగెదర్ పార్టీలు నిర్వహిస్తారు. ఇలా ఈ కార్యక్రమంలో జనభాగస్వామ్యాన్ని తెలివిగా కల్పించారు షిడల్గో. నిజానికి యూరప్‌తోసహా అన్ని ఖండాల్లోనూ ఇలాంటి ప్రయోగాలు జరుగుతున్నాయి. అయితే తక్కువ సమయంలో తక్కువ దూరానికి మాత్రమే దీన్ని అమలుచేస్తున్నారు.



కార్ ఫ్రీకి శ్రీకారం చుట్టిన గుర్‌గావ్

మనదేశంలో హర్యానాలోని గుర్‌గావ్‌లో తొలిసారి కార్‌ఫ్రీ ప్రయోగం అమలుచేశారు. ఢిల్లీ శివారు ప్రాంతమైన గుర్‌గావ్ ఐటీ సెక్టర్‌కు కేంద్రం. ఇక్కడికి వచ్చిపోయేవారంతా కార్లపైనే ఆధార పడతారు. దీంతో అక్కడ అది పెద్ద సమస్యగా మారిపోయింది. ఈ సమస్య నుంచి బయటపడటానికి 'రాహ్‌గిరి డే' కార్యక్రమాన్ని అమలుచేశారు.

(మిగతా 12వ పేజీలో)



కారు వద్దు అంటున్న దేశాలు

సింగపూర్

వాతావరణ కాలుష్యం, పార్కింగ్ సమస్యలు, ట్రాఫిక్ జామ్‌లు, వాహన రద్దీలను తగ్గించడానికి సింగపూర్ ప్రభుత్వం మొదటి నుంచి ప్రాధాన్యతనిస్తోంది. అందుకే సింగపూర్ పారిశుధ్యంలో చక్కటి పేరు సంపాదించుకుంది. ఇక్కడ కారు కొనాలంటే కారు ఖరీదుకంటే ఎక్కువగా కొనుగోలు పన్ను చెల్లించాలి. ఒకవేళ కారు కొనుగోలుచేసినా పార్కింగ్ రుసుము అధికంగా చెల్లించాలి. దాంతో సింగపూర్ ప్రజలు ఎక్కువగా మెట్రో రైళ్ళు, సిటీ బస్సుల్లోనే వెళతారు. ఎంతటి కోటీశ్వరులు అయినా సరే కారును వాడరు.

మాడ్రిడ్ (స్పెయిన్)

ఈ నగరంలోని 500 ఎకరాలను కారులేని ప్రాంతంగా ప్రకటించారు. ఈ ప్రాంతంలో నివసించేవారికి సొంత కారు ఉన్నా కర్బన ఉద్గారాలు విడుదల చేయకుండా ఉండాలి. ఒకవేళ ఆ వాయువులు విడుదలైతే జరిమానా విధిస్తారు. ప్రత్యేక పార్కింగ్ ప్లేస్ ఉండాలి. కారు వాడని వారికోసం 150 ప్రాంతాల్లో 1500 ఎలక్ట్రికల్ బైక్‌లు అద్దెకు అందుబాటులో ఉంచుతారు.

కారులేనివారికి ప్రాధాన్యంపారిస్ (ఫ్రాన్స్)

ఈ మహానగరంలోని కొన్ని ప్రాంతాల్లో డీజిల్‌తో నడిచే వాహనాలు నిషేధించారు. ఇక్కడ నివసించేవారు వారాంతంలో కార్లను ఉపయోగించకూడదు. కారులేనివారికి ప్రాధాన్యం ఇస్తారు. దాంతో కార్ల వాడకం తగ్గిపోయింది. 2001లో ఇక్కడ కారులేనివారు 40 శాతం ఉంటే ఇప్పుడు 60 శాతం మంది ఉన్నారు.

చెంగ్డు (చైనా)

అత్యాధునిక రవాణా వ్యవస్థ ఇక్కడి ప్రత్యేకత. కార్లకు నిషేధం. సౌర, వాయు, విద్యుత్ సహాయంతో నడిచే ఆధునిక రవాణా సాధనాలు అందుబాటులో ఉంచారు.

హంబర్గ్ (జర్మనీ)

2034 సంవత్సరం నాటికి పూర్తిగా కార్లు లేని నగరంగా తీర్చిదిద్దాలని లక్ష్యం. కాలిబాటలు, సైకిల్ లైన్లు ఇక్కడి ప్రత్యేకత. భూతాపం వల్ల ఇక్కడ సముద్ర నీటిమట్టం గత 60 ఏళ్లలో 20 సెంటీమీటర్లు పెరిగింది. వేడి కూడా అదే స్థాయిలో పెరిగింది. దీంతో ఇక్కడి ప్రజలకు వాతావరణం బాగుండాలన్న స్పృహ పెరిగింది.

కోపెన్‌హెగన్ (డెన్మార్క్)

ఇక్కడ జనంకంటే సైకిళ్లు ఎక్కువ. రోజూ 36వేల సైకిళ్లు నడుస్తాయి. కార్గొబైక్‌లో కుటుంబ సమేతంగా వెళ్లి పిల్లల్ని స్కూలుకు దింపడం ఇక్కడ సర్వసాధారణం. ఇక్కడ తిరిగే వాహనాల్లో సగానికి సగం సైకిళ్లు లేదా ఇలాంటి ఎలక్ట్రిక్ రిక్షాలు, కార్గొబైక్‌లే 2020 నాటికి కర్బన ఉద్గారాలు లేని నగరంగా తీర్చిదిద్దాలని లక్ష్యం. ఇక్కడ 390 కి.మీ. పొడవున సైకిల్ లైన్స్ వేశారు.

హెల్సింకి

ఈ దేశం 2050కల్లా సేఫ్‌సిటీగా మార్చాలని లక్ష్యం. ఇక్కడ బైక్, కార్గొబైక్‌లు, ఎలక్ట్రిక్ వాహనాలు అందుబాటులో ఉంటాయి. వారంలో కొన్ని రోజులు, కొన్ని వేళల్లో కార్లపై నిషేధం ఉంది. ఆ సమయంలో ప్రత్యామ్నాయ సౌకర్యాల గురించి తెలుసుకునేందుకు ప్రభుత్వమే ఒక యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది.

మిలన్ (ఇటలీ)

కారు వాడనివారికి ఈ ప్రభుత్వం బహుమతులు ఇస్తుంది. ఉదయం 7.30 నుంచి రాత్రి 7.30 వరకు కారు వాడని వారికి ప్రభుత్వం 1.5 యూరోల మొత్తానికి కూపన్ బహుమతిగా ఇస్తుంది. వారు కారును వాడిందీ లేనిదీ తెలుసుకునేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థతో వారి వాహనం అనుసంధానమై ఉంటుంది.

డబ్లిన్ (ఐర్లాండ్)

ప్రపంచంలో అతి ఇరుకైన నగరం ఇది. దాంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్ ఫ్రీ పథకం సక్సెస్ అయింది. ప్రజల నుంచి మంచి మద్దతు లభిస్తోంది.

మస్దర్ సిటి (యుఎఇ)

ఎటువంటి వాతావరణ కాలుష్యం లేని నగరం ఇది. ఈ నగరం ఆధునిక సాంకేతిక ప్రగతికి అద్దంపడుతుంది. కర్బన ఉద్గారాల మాటేలేని జీరోవేస్ట్ నగరంగానూ ఉంది. ఇక్కడ కార్లు వాడరు. ఎలక్ట్రోపవర్డ్ ఆటోమేటిక్ సింగిల్‌కేబిన్ రాపిడ్ ట్రాన్సిస్టమ్ అందుబాటులో ఉంటుంది. దీనిని ఫ్యూచర్ టౌన్‌గా పిలుస్తారు. సోలార్, విండ్, థర్మల్ ఎనర్జీతో ఈ వాహనాలను నడుపుతారు.



ఫ్రీ జోన్‌లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

కార్ ఫ్రీ జోన్‌లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసే విషయాన్ని కొన్ని దేశాలు సీరియస్‌గానే తీసుకున్నాయి. కార్ల వాడకాన్ని నిషేధించిన ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు. అయితే కొన్ని మైళ్ల విస్తీర్ణంలో మాత్రమే ఈ జోన్లు ఉండడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో ఇబ్బందులేమీ ఉండటంలేదు.

● కార్లకు బదులు సైకిళ్లు, బైక్‌లు వినియోగించడానికే అందరూ ఇష్టపడుతున్నారు. సౌరశక్తితో పనిచేసే చిన్నపాటి వాహనాలు, ఎలక్ట్రికల్ రిక్షాలు ఉపయోగిస్తున్నారు.

● సైక్లింగ్ కోసం ప్రత్యేక మార్గాలు (బైక్ పాథ్)లను ఏర్పాటుచేస్తున్నారు. ఈ వాహనాలు తిరిగే మార్గాల్లో ప్రత్యేక సిగ్నలింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టారు.

● బైక్‌పాథ్‌ల జంక్షన్లూ, ఇన్నర్‌లింక్ పాథ్‌లు ఏర్పాటుచేసి సైక్లిస్ట్ ఎక్కడా వేరే వాహనం ఎక్కాల్సిన అవసరంకానీ, సైకిల్ దిగి రోడ్డు మారాల్సిన అవసరంకాని లేకుండా ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటుచేస్తున్నారు.

● వారాంతంలోనేకాకుండా మామూలు రోజుల్లో కూడా కారును వాడనివారికి ప్రత్యేక మనీ కూపన్లు ఇచ్చి వారికి సొమ్ము చెల్లించే పథకాలను మరికొన్ని ఐరోపా దేశాలు అమలుచేస్తున్నాయి. కారును వారువాడిందీ లేనిదీ తెలుసుకోవడానికి వారి వాహనంలోని డాష్‌బోర్డులో ఉండే ఒక సెన్సార్ ఈ వివరాలను నమోదుచేసి అధికారులకు పంపుతుంది. దానిని బట్టి చెల్లింపులు జరుగుతాయి.

● కార్‌ఫ్రీ జోన్ ప్రాంతాల్లో కార్లకు బదులు వాడుకునేందుకు సైకిళ్లు, బైక్‌లు, ఎలక్ట్రికల్ రిక్షాలను అద్దె ప్రాతిపదికన ప్రభుత్వమే అందజేసే వెసులుబాటును ఆయా ప్రభుత్వాలు కల్పిస్తున్నాయి. మాడ్రిడ్, మెక్సికోలో ఇలాంటి ఎలక్ట్రికల్ రిక్షాలు, సైకిళ్లు అందుబాటులో ఉంటాయి.

● నార్వేలోని ఓస్లో కూడా కార్ ఫ్రీ కార్యక్రమాన్ని అమలుచేస్తోంది. పలు దేశాలు సైకిల్స్, బైక్స్ కోసం ప్రత్యేక పార్కింగ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువస్తున్నాయి.

(10వ పేజీ తరువాయి)

వారంలో ఒకరోజు ఈ ప్రాంతంలో కార్లు తిరగవు. రోడ్లు మూసేస్తారు. పిల్లాపాపలతో రోడ్డుపైనే కాలక్షేపం చేస్తారు. తిండీతిప్పలు, ఆటపాటలు, యోగాలాంటి కార్యక్రమాలన్నీ రోడ్లపైనే. దీంతో మేలైన వాతావరణ మార్పులు నమోదయ్యాయి. కాలుష్యం గణనీయంగా తగ్గింది. ఒక్కరోజులో ఎంత మార్పు వచ్చిందో గమనించారు. దీనికి ప్రజల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభించింది.

హైదరాబాద్‌లో...

దేశంలో అత్యధికంగా కార్లు తిరుగుతున్న నగరాల్లో హైదరాబాద్ టాప్ ప్లేస్‌లో ఉంది. ప్రస్తుతం సిటీ రోడ్లపై దాదాపు తొమ్మిది లక్షల కార్లు తిరుగుతున్నాయి. రోజూ 200 కొత్తకార్లు అదనంగా వచ్చి చేరుతున్నాయి. ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోంది. గత సంవత్సరం ఆగస్టు నెలలో మొదటిసారిగా ప్రతి గురువారం కార్ల వినియోగం తగ్గించాలని 'కార్ ఫ్రీ డే'ని ప్రయోగాత్మకంగా అమలుచేశారు. ఐటి రంగం కేంద్రీకృతమైన హైటెక్ సిటీ ప్రాంతంలో రోజూ దాదాపు 50వేల కార్లలో కొన్ని లక్షల మంది ప్రయాణిస్తుంటారు. దాంతో గురువారం ఒక్కరోజు అయినా కనీసం పదివేల కార్లను తగ్గించి నడపాలని మొదట నిర్ణయించారు. దీనివల్ల లక్ష లీటర్ల ఇంధనం ఆదా అవుతుంది. ఆ ఒక్కరోజుకు 273 టన్నుల కార్బన్ డయాక్సైడ్ విడుదల తగ్గుతుంది. ప్రస్తుతానికి దీని అమలు కూడా అంతంతమాత్రంగానే ఉంది.

దేశంలోని వివిధ ప్రాంతాలలో...

నిజానికి గుర్‌గావ్ ప్రయోగంతో ఊపొచ్చినా అంతకుముందే పంజాబ్‌లో ఈ కార్యక్రమాన్ని అమలుచేశారు. సిటీ సెంటర్ నుంచి క్లాక్ టవర్ మార్గంలో కార్లను నిషేధించారు. ఆ తరువాత సిమ్లాలోని హిల్ మార్కెట్ నుంచి మాల్ రోడ్డు వరకు కార్లు వాడకాన్ని అనుమతించ లేదు. ఇప్పటికీ అది అక్కడ అమలవుతోంది. ఇక కోయంబత్తూర్‌లో ఆగస్టు 9న కార్ ఫ్రీ డేను అమలుచేస్తారు. అహ్మదాబాద్‌లో ఏడాదికి ఓసారి, కొన్ని ప్రాంతాల్లో ఇది అమలుచేస్తున్నారు. మహారాష్ట్రలోని మథేరాన్ హిల్‌స్టేషన్‌లో కార్లకు బదులు గుర్రాలు, టాంగాలు, సైకిళ్లు వాడటం సంప్రదాయంగా వస్తోంది. బెంగళూరు, చెన్నై, కోల్‌కతా వంటి నగరాల్లో ఇప్పుడిప్పుడే ఈ సంప్రదాయం వస్తోంది.

ప్రపంచంలో చాలామంది సుఖమైన, భద్రమైన, వ్యయంలేని రవాణా సాధనంగా సైకిల్‌ను ఎంచుకుంటున్నారు. కారు వద్దన్నప్పుడు వారు ఎంచుకునే వాహనం సైకిలే. వ్యాయామానికి వ్యాయామం, ఖర్చులేకపోవడంతో వారికి ఇది పుష్పక విమానమై పోయింది. సైకిల్ లభించనప్పుడు మాత్రమే వారు ఎలక్ట్రికల్ కార్లను వాడుతున్నారు. అయితే సైకిళ్లపై ఒకరు లేదా ఇద్దరే ప్రయాణించే అవకాశం ఉంది. నలుగురైదుగురు ఉండే కుటుంబం ప్రయాణించాలంటే ఎలక్ట్రికల్ కార్లను ఎంచుకుంటున్నారు.

ప్రజలంతా ఒక్కటైతేనే...

యూరప్, ఆఫ్రికాలాంటి దేశాల్లో కార్ ఫ్రీ ప్రయోగానికి జనం నుంచి మంచి మద్దతు లభించింది. ఆరోగ్యం కోసం వారంతా ఒక్కట య్యారు. ప్రభుత్వాలు కూడా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఘనంగా, ప్రణాళికాబద్ధంగా చేస్తోంది. నిర్దీతకాల వ్యవధిలో పూర్తిగా కార్లను నిషేధించేందుకు స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెడుతున్నాయి. మనదేశంలో ఇప్పుడిప్పుడే ప్రారంభమవుతున్న ఈ ఉద్యమం విజయ వంతం కావాలంటే ప్రజల్లో మార్పు రావాలి. ప్రజలంతా ఒక్కటైతేనే ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుంది. కారుమబ్బులు తొలగిపోయి హాయిగా ఊపిరి పీల్చుకోగలుగుతాం.

- వై.వసంత

● నీలో మంచితనం పెరిగే కొద్దీ మనిషిగా మారతావు

ఒత్తిడిని చిత్తుచేద్దాం!



డా॥విడియాల చక్రవర్తి
కౌన్సెలింగ్ సైకాలజిస్ట్
సెల్.నెం. 9440139025

"ఈరోజు నువ్వు ఎదుర్కొంటున్న పెద్ద సమస్యలన్నీ
నిన్న నీవు నిర్లక్ష్యం చేసిన చిన్న సవాళ్ళే'


***

ఒత్తిడి అక్షరాలు మూడే...అనర్థాలు అనేకం. విపరీతమైన ఆందోళన, విసుగు, చిరాకు, నిరాసక్తత, విచారం, అకారణ ఆగ్రహం, సమస్యలను భూతద్దంలో చూసి కంగారుపడడం-ఈ లక్షణాలన్నీ ఒత్తిడికి దారితీస్తాయి. ఇవన్నీ ఇలాగే కొనసాగితే, కొన్ని రకాల అనారోగ్యాలు, అనర్థాలు తప్పవంటున్నారు మానసిక నిపుణులు. ఒత్తిడి మనిషిలోని శక్తియుక్తులను హరించివేస్తుంది. ఎప్పుడూ ఉత్సాహంగా ఉండేవారు ఒత్తిడికి గురైతే అకాల వృద్ధాప్యం దాపురించే ప్రమాదం ఉంది. అందుకే ఒత్తిడి దరిచేరకుండా చూసుకోవాలి.

నేటి ఆధునిక ప్రపంచంలో కొన్ని సౌఖ్యాలు, సౌకర్యాలతో పాటు స్ట్రెస్, స్ట్రెయిన్, టెన్షన్‌లు అనివార్యమే. శరవేగంలో విస్తరిస్తున్న కార్పొరేట్ ప్రపంచంలో మానవ జీవన సరళిలో ఎంతో మార్పు వచ్చింది. పోటీయుగంలో కాలంతో పరుగులు తీస్తున్న జీవన శైలిలో ఏదో దశలో ఏదో ఒక సందర్భంలో ఒత్తిడి తప్పనిసరి. కాని పరిమితి దాటిన ఒత్తిడి శారీరక, మానసిక సమస్యగా పరిణమిస్తుంది. వాస్తవానికి అనేది భావోద్వేగానికి ఆనవాలు. ఒక అవాంఛనీయమైన వ్యవహారం.

ఒత్తిడి ఎక్కువ కాలం కొనసాగితే అది ఆరోగ్యానికి, హానికరమని, చిన్నచిన్న రుగ్మతలు నుంచి మధుమేహం, అధిక రక్తపోటు వంటి తీవ్ర అనారోగ్య సమస్యలకు కూడా దారి తీస్తుందని రుజువయింది. భౌతిక, రసాయనిక, భావోద్వేగపరమైన అంశాల దృష్ట్యా ఒత్తిడి తీవ్రత మారుతూ ఉంటుంది. తత్ఫలితంగా శారీరక, మానసిక ఆందోళనలకు కారణమవుతుంది. మన జీవితాలలో ఒత్తిడి లేకుండా చూసుకోవడానికి, చేసుకోవడానికి జాగ్రత్తలు తీసుకోవాలి. అనతికాలంలో అనుకూల ఫలితాలనిచ్చే అద్భుత మార్గాలు కొన్నింటిని అనుసరిస్తే ఒత్తిడిని హాయిగా దూరం చేసుకోవచ్చు.

సమాజంలో ఇప్పుడిప్పుడే ఆరోగ్య స్పృహ పెరుగుతోంది. వ్యాయామం ప్రాముఖ్యత గురించి అందరిలో అవగాహన పెరుగుతోంది. దానిపై దృష్టి పెడుతున్నారు. శ్రద్ధ వహిస్తున్నారు. ఇంతకు మునుపు ఈ పరిస్థితి లేదు. వర్తమాన జీవనశైలిలో మార్పులు చోటు చేసుకోవడం వలన, యాంత్రీకరణ పెరగడం వలన, ఆధునిక ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ పరికరాల వాడకం వలన శారీరక శ్రమ తగ్గింది. నడక మానేశారు. వీధి చివర దుకాణానికి వెళ్లడానికి కూడా టూవీలర్‌నే వాడుతున్నారు. శరీరం అలసిపోకుండా చూసుకుంటున్నామని అనుకుంటున్నాం కాని, మనకు తెలియకుండా హాని చేసుకుంటున్నాం. శారీరక, మానసిక ఆరోగ్యం కోసం అన్ని వయసుల వారికి వ్యాయామం అవసరమని వైద్యులు చెబుతున్నారు. ఈ విషయాన్ని మనం పట్టించుకోం. మనకెందుకొచ్చిన కసరత్తులులే అని వాటి జోలికిపోం.



శరీరం ఫిట్‌గా, ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామాలు చేయాలి. వ్యాయామం చేయడానికి, చేయవలసి రావడానికి కారణాలు మనిషికి మనిషికి మారుతుంటాయి. కొంతమంది బరువు తగ్గించుకోవడానికి వ్యాయామం చేస్తే, కొంతమంది బరువు తగ్గించుకోవడానికి వ్యాయామం చేస్తే, కొంతమంది ఆరోగ్యం కాపాడుకోవడానికి, మరికొంతమంది అందం, ఆకర్షణ తగ్గకుండా అలా నిలిచిపోవడానికి వ్యాయామం చేస్తుంటారు. ఈ అంశాలన్నీ పక్కన పెడితే, వ్యాయామం చేయడం వలన ఒత్తిడి తగ్గి శారీరక, మానసిక ఉపశమనం కలుగుతుందని కొందరికే తెలిసిన విషయం.

రోజూ వ్యాయామం చేయడం వలన అది 'కార్టిసోల్' వంటి స్ట్రెస్ హార్మోన్స్ తగ్గడానికి, మన మానసిక స్థితికి సహజమైన శక్తి ఉల్లాసాన్నిచ్చే 'ఎండార్ఫిన్లు' మన శరీరంలోని ఆనందాన్ని కలిగించే హార్మోన్లు) పెరగడానికి దోహదం చేస్తుంది. వ్యాయామం చేయడం వలన ఒనగూరే ఇతర ప్రయోజనాలలో బరువు తగ్గడం, శరీరాకృతిని కాపాడడం, దేహానికి సాధారణ ఆరోగ్య స్థితిని ఇవ్వడం, ఆరోగ్యవంతమైన మెరుపు, కాంతి నిలిపి ఉంచడానికి తోడ్పడుతుంది. విశ్వాసాన్ని, శక్తిని ఇనుమడింపజేస్తుంది. తేజస్సునిస్తుంది. ముఖం మీద చిరునవ్వు చిందేస్తుంది.

నిద్రలేమి ఒక జబ్బుగా పరిగణిస్తున్నారు నేటి వైద్యులు. రకరకాల భయాలు, ఆందోళనలు నిద్రను దూరం చేస్తాయి. శరీరానికి చాలినంతగా నిద్రలేకపోతే అది ఒత్తిడికి దారి తీస్తుంది. ఒత్తిడి హార్మోన్లు మనలో ఉత్పత్తి అవుతాయి. ఈ స్ట్రెస్ హార్మోన్ ప్రభావం వలన, నిద్ర దూరమవుతుంది.

మంచి నిద్ర మనల్ని ప్రశాంతంగా, ఎంతో నిర్మలంగా, ఆనంద, విషాదాలసమ్మేళనం. ఆనంద, విషాదాల మధ్య విభ్రమంగా ప్రస్తావించేజీవితంలో మన మనస్సుకు, తనువుకు, చిరు స్వాంతన కోసం చాలినంత విరామం కావాలి. ఇలా చేయడం వలన ఒత్తిడి స్థాయి తగ్గుతుంది.

ఒత్తిడి నుంచి ఉపశమనం పొందే దిశలో మానసిక వైద్య నిపుణులను ఆశ్రయించే వారి సంఖ్య నానాటికీ పెరుగుతోందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఒత్తిడి వలన తలనొప్పి, హైబిపి, శ్వాసక్రియలో ఇబ్బందులు, జీర్ణక్రియకు సంబంధించిన శారీరక రుగ్మతలు సంభవిస్తే మానసికంగా కుంగుబాటు, ఆందోళన, చిరాకు, అకారణ కోపం, ఏకాగ్రత లోపించడం వంటివి ఇబ్బంది పెడతాయి.

జీవితమన్నాక ఏదొక సందర్భంలో ఒత్తిడి తప్పదు. ఒత్తిడి లేని మనిషి ఉండడు. అయితే అది జీవన ప్రమాణాలను దెబ్బతీసే స్థాయిలో ఉండకూడదు.

ఒత్తిడిని దూరం చేసే శక్తి పోషకాహారానికి ఉంది. కాబట్టి పోషకాహారాన్ని తీసుకోవాలి. భావోద్వేగాలకు లోనుకాకుండా మనస్సును ప్రశాంతంగా ఉంచుతూ, సమస్యలను, బాధ్యతలను, చక్కగా అవగాహన చేసుకుంటూ, అవసరమైన సందర్భాలలో అవసరమైనంత మేరకు స్పందిస్తూ, అవసరమైన కార్యాచరణను ప్రణాళికా బద్ధంగా రూపకల్పన చేసుకునేవారు ఎలాంటి ఒత్తిడిని అయినా అవలీలగా అధిగమిస్తారు.

ఒత్తిడి లేని జీవితాన్ని గడపగలుగుతారు. అలాంటి వారు అన్ని రంగాలలోనూ విజయాన్ని సాధించడమే గాకుండా, మంచి ఆరోగ్యాన్ని, ఆయుర్దాయాన్ని సొంతం చేసుకుంటారు. •

జీవితం అనేది ఒక ప్రశ్నలాంటిది ఎవరూ సమాధానం చెప్పలేరు! •

బాస్ ఐడియా

ఎల్లో ఛానల్ అధినేత లింగం చాలా ఉత్సాహంగా ఉన్నాడు. ఛానల్ రేటింగ్ పెంచడానికి సరైన సమయం వచ్చిందనేది ఆయన ఉత్సాహానికి కారణం. 'ఎర్లీ మార్నింగ్ వచ్చే కలలు నిజమవుతాయని' బామ్మ చెప్పింది గుర్తుకువచ్చి మరింత ఖుషీ అయ్యాడు. వెంటనే ఇంటర్‌కమ్‌లో క్రియేటివ్ హెడ్ మూర్తికి ఫోన్ చేసి 'వన్ మినిట్‌లో తన దగ్గర ఉండాలని' ఆదేశించాడు. మరుక్షణం ఆయాసపడుతూ వచ్చాడు మూర్తి. అతడి ఆయాసం చూసి 'లిఫ్ట్ ఉందిగా...?' అన్నాడు.

"మీరు వన్ మినిట్‌లో రమ్మన్నారని మెట్లపై నుండి పరుగెడుతూ వచ్చాన్సార్."

"నీ ఆయాసం చూస్తుంటే నీకు హార్ట్ ప్రాబ్లమ్ ఉన్నట్టు డౌట్‌గా ఉందయ్యా..."

తనకి కొత్త జబ్బు అంటగడుతున్నందుకు మూర్తికి థర్టీ డిగ్రీల స్థాయిలో కోపం వచ్చింది. "అబ్బే నాకు అలాంటి ప్రాబ్లమ్ లేద్సార్. నాకే కాదు మా ఫాదర్‌కు, తాతయ్య అంటే ఇటు, అటు ఏడు తరాల్లో గుండె జబ్బు లేదండీ" అని వినయంగా చెప్పాడు.

"అంటే మీ ఫ్యామిలీలో ఎవరికీ గుండె సరిగా పనిచేయదా?" అనుమానంతో అడిగాడు.

"గుండెకు, గుండె జబ్బుకు చాలా డిఫరెన్స్ ఉందిసార్. మొన్ననే మనం టెలికాస్ట్ చేసిన 'ఆరోగ్యం హ్యాండ్‌లో..' డాక్టర్ కన్నారావు చెప్పారు."

"అంటే నాకు గుండెకు, గుండె జబ్బుకు తేడా తెలియదనా నీ అభిప్రాయం. ఒక ఛానల్ హెడ్‌ని అన్నీ తెలుసు.." అని సీరియస్‌గా అన్నాడు.

తనను వన్ మినిట్‌లో రమ్మని, విషయం తేల్చకుండా వేరే సబ్జెక్ట్ మాట్లాడుతున్నందుకు మూర్తికి సైతం కోపం వచ్చినా సైలెంట్‌గా ఉండిపోయాడు. "సార్.. మీరు అర్జంట్‌గా అంటే వన్ మినిట్‌లో రమ్మన్నారు" అంటూ గుర్తుచేశాడు.

"అవునోయ్ మూర్తి అసలు విషయం మర్చిపోయాను. మన ఎల్లో ఛానల్ రేటింగ్ అమాంతం పెంచుకునే ఐడియా ఎర్లీ మార్నింగ్ వచ్చిందయ్యా" థర్టీ టూ పళ్ళు ఇకిలిస్తూ ప్రకటించాడు.

మూర్తి నుండి బ్రహ్మాండం అనే పదం ఎక్స్‌పెక్ట్ చేసిన లింగంకు అలాంటిది రాకపోవడంతో నిరాశచెందాడు.

"మూర్తి నీ మీద నాకు డౌట్‌గా ఉందయ్యా. ఎగస్పార్టీ ఛానల్స్‌తో ములాఖత్ అయ్యావా?"

"సార్ టెన్ ఇయర్స్‌గా ఇక్కడే పనిచేస్తున్నాను. అలాంటి ద్రోహం చేస్తానా?" బేలగా అన్నాడు.

"మరేమిటీ... నాకు ఐడియా వచ్చిందంటే టీవీ యాంకర్‌లాగా ఎలాంటి ఎక్స్‌ప్రెషన్స్ ఇవ్వడం లేదు ?" అనుమానంగా అడిగాడు.

"ఓహ్ అదా... జస్ట్ మీరు ఐడియా వచ్చిందన్నారు కానీ, అదేమిటో చెప్పలేద్సార్... చెబితే స్పందిస్తా...."

మూర్తి చెప్పింది విన్నాక నిజమే అనిపించింది. "అవునోయ్.. నాదే పొరపాటు... సరే సరే.... ఇప్పుడు చెబుతాను..." అంటూ గ్యాప్ తీసుకున్నాడు.

లింగం చెప్పేలోపు మూర్తి చాంబర్ గది తలుపు మూసేందుకు నాలు గడుగులు వేశాడు.


ఆశ్చర్యంగా చూస్తూ "అదేమిటోయ్ డోర్ మూస్తున్నావ్?"

"మరేం లేద్సార్. మీలాంటి బ్రిలియంట్స్ చెప్పే ఐడియాలు డోర్ ద్వారా లీకయితే ప్రమాదం అందుకే వేశాను" అన్నాడు మూర్తి.

అతడి సమయస్ఫూర్తికి లింగం సంతోషించాడు. "గుడ్ నీలాంటి తెలివైన వాళ్ళు ఉన్నా మన ఛానల్ రేటింగ్ అడుగు స్థాయిలో ఎందుకుందయ్యా? ఈ నెల నుండి నీ జీతం మరో త్రీ థౌజండ్స్ పెంచుతున్నాను"అని ప్రకటించాడు.

బాస్ జీతం పెంచినందుకు ఆనందించినా ఆ వెంటనే మూర్తి ఫేస్‌లో బాధ కనిపించింది. "అదేమిటోయ్ ... సాలరీ పెంచితే హ్యాపీగా ఉండాలి కదా...."

"హ్యాపీనే కానీ సార్..ర్..."



● అబద్ధం చెప్పడం శాపం లాంటిది. ఎందుకంటే అది మనలో తప్పించుకునే ధోరణిని పెంచుతుంది

మూర్తి నసగడం లింగంకు ఆశ్చర్యం కలిగించింది. ''త్రీ థౌజండ్ సరిపోదా ఇంకా ఎక్కువ పెంచాలా? ఆశ్చర్యంగా అడిగాడు.

''అదికాదు సార్.. నాకు పెంచడం వద్దు కానీ...''

'జీతం పెంచవద్దు' అనే మాట వినిపించడంతో లింగం షాక్ అయ్యాడు. వెంటనే కళ్ళ వెంట బొటబొట టూ డ్రాప్స్ జారాయి. కర్చీఫ్‌తో తుడుచుకుంటూ ''నా లైఫ్‌లో జీతం పెంచమనే వాళ్ళనే చూశానయ్యా... ఫస్ట్ టైమ్ అంటే ఇప్పుడు వద్దనే నిన్నే చూస్తున్నాను మూర్తి. యూ ఆర్ గ్రేట్'' అన్నాడు. లింగం తనని మరో విధంగా అర్థం చేసుకున్నాడని గ్రహించిన మూర్తి '' సారీ సార్.. నా ఉద్దేశమేమంటే.. పెంచడం గట్రా వద్దు.. ఫోర్‌మంత్స్‌గా స్టాఫ్‌కు సాలరీలు ఇవ్వడం లేదు. అది ఇప్పిస్తే చాలు'' అని రిక్వెస్ట్ చేశాడు. అంతే లింగం ఫేస్‌లో మల్టీ కలర్ ఫీలింగ్ కనిపించాయి. '' మీ స్టాఫ్ ఇంతేనయ్యా ... ఎప్పుడూ జీతం జీతం అంటూ చంపుకుతింటారు. జస్ట్ అంటే 120 డేస్ అంటే ఫోర్ మంత్స్ సాలరీలు లేకుండా ఉండలేరా? ఇది టూ మచ్'' అని అరిచాడు.

బాస్ వితండవాదనకు ఏం చెప్పాలో తెలియక కళ్ళు తేలేశాడు మూర్తి.

మళ్లీ లింగం కూల్ అవుతూ ''ఇప్పుడు నాకు వచ్చిన బ్రహ్మాండమైన ఐడియా ఇంప్లిమెంట్ అవుతే మన ఛానల్ రేటింగ్ దారుణంగా సారీ.. పైకి పెరుగుతుంది. దాంతో యాడ్స్ విపరీతంగా వచ్చి ఆదాయం పెరుగుతుంది. అప్పుడు ఫోర్ మంత్స్ ఏం ఖర్మ.. అడ్వాన్స్ సాలరీ కూడా ఇచ్చేస్తా..'' అంటూ టూ మినిట్స్ స్పీచ్ ఇచ్చి, టేబుల్ మీద ఉన్న బాటిల్‌తో నీళ్ళు గుటగుట తాగేశాడు. రేటింగ్ పెరిగే ఐడియా అంటున్నాడు, ''సరే సార్ చెప్పండి మీ ఐడియా వెంటనే ఇంప్లిమెంట్ చేస్తా'' అని నెమ్మదిగా నోరు తెరి చాడు మూర్తి. దాంతో లింగం ఖుషీ అయ్యాడు. టూ మినిట్స్ ఛాంబర్‌లో అటూ ఇటూ నడిచాడు. గుండె నిండా గాలి పీల్చుకున్నాడు. కళ్ళజోడు తీసి కర్చీఫ్‌తో తుడిచాడు. ''యూ సీ మూర్తి... ఐడియాలు సహజంగా గొప్పగొప్ప వాళ్ళకే వస్తాయని జోర్డాన్‌కు చెందిన జమైఖాన్ అన్నాడు. అందుకే ఐడియాలను తేలిగ్గా తీసుకోవద్దని అమెరికా ప్రెసిడెంట్ ఒబామా తరచుగా చెబుతుంటాడు. ఆయనకు కూడా ఎవరో బ్లాక్ డ్రస్ వేసుకుంటే ప్రెసిడెంట్ అవుతాడని ఐడియా ఇచ్చారట. దాన్ని ఫాలో అయ్యాడు. టూ టైమ్స్ ప్రెసిడెంట్ అయ్యాడు. ఇంకా...'' అంటూ చెప్పబోతుంటే....

మూర్తి బ్రేక్ వేస్తూ ''సార్.. ముందు మీకొచ్చిన ఐడియా ఏమిటో చెబితే...'' అంటూ సణిగాడు.

తన వాగ్ధాటికి మూర్తి బ్రేక్ వేయడం లింగంకు నచ్చలేదు. ''మిస్టర్ మూర్తి ఇలా నువ్వు అడ్డుతగలకు... చెబుతా విను. ఈ రోజు ఎర్లీ మాణింగ్.. అంటే నైనో క్లాక్ అన్న మాట.''

'' నైనో క్లాక్ ఎర్లీ మాణింగా?'' ఆశ్చర్యంగా అడిగాడు.

''అవునయ్యా... నా దృష్టిలో అంతే.. ఇలా తిక్కతిక్కగా మాట్లాడితే మరో టూ థౌజండ్ సాలరీ పెంచేస్తా...''

''సారీ సర్. మీ ఇష్టం... మీరేది చెబితే అదే కరెక్ట్..''

''నువ్వు కూడా మా ఆవిడలా తిక్కతిక్కగా మాట్లాడతావేమిటయ్యా....''

''మరోసారి సారీ సర్.''

''ఓ కే విషయం చెబుతా విను. ఎర్లీ మాణింగ్. మా డాగ్ భౌ... భౌమని అరుస్తున్న వేళ. నాకు ఐడియా తట్టింది. అదేమంటే...'' అని చెప్పబోతుంటే సెల్‌ఫోన్ మోగింది. తన వాగ్ధాటికి ఫోన్ బ్రేక్ వేయడం నచ్చని లింగం ''ఛ ఇలాంటి అవాంతరాలు వస్తావేమిటయ్యా.. చూడు ఎవరు ఫోన్ చేశారో'' అంటూ సెల్ మూర్తికి ఇచ్చాడు. అందులో 'ఫ్రమ్ డెవిల్' అని ఉంది. ''సార్ ఎవరో డెవిల్'' అన్నాడు. అంతే లింగం గజగజ వణికిపోయాడు. ''గట్టిగా అరవకయ్యా బాబూ... అది మా ఆవిడ నుండి కాల్..'' అంటూ మీద పడి సెల్ లాక్కుని ''హలో... డాళింగ్..'' అన్నాడు. టెన్ రింగ్స్ తర్వాత తీశానా... బిజీగా ఉన్నా డాళింగ్.. అలాగే నువ్వేది చెబితే అదే కరక్ట్... అలాగే... అని మాట్లాడి కట్ చేశాడు. ముఖంలో చెమటలు పట్టాయి. కర్చీఫ్‌తో తుడుచుకుంటూ మూర్తివైపు చూశాడు. మరేంలేదయ్యా... మా ఆవిడ... '' అన్నాడు.

''ఫరవాలేదు సార్... ఇప్పుడైనా ఐడియా చెప్పండి'' అని నెమ్మదిగా అన్నాడు.

''సారీనయ్యా.... ఈ మూడ్‌లో చెప్పలేను. అన్నట్టు ఇందాక నీకు పెంచిన త్రీ థౌజండ్ సాలరీ తగ్గిస్తున్నాను. నెక్ట్స్ టైమ్ చూద్దాం'' అన్నాడు. మూర్తి ఊసురుమంటూ ఛాంబర్ నుండి బయటపడ్డాడు.

- కె. రామనారాయణరాజు

డ్రమ్స్

చంటి పుట్టినరోజుకు వాళ్ల నాన్న స్నేహితుడు రవి డ్రమ్స్ బహుమతిగా ఇచ్చాడు. నెల రోజుల తరువాత చంటి వాళ్లింటికి వచ్చాడు రవి.



'ఏరా చంటి...డ్రమ్స్ నచ్చాయా? నేర్చుకుంటున్నావా?'' అడిగాడు రవి.

ఆరోజు నాకు వచ్చిన బహుమతులన్నింటిలోకీ నాకు బాగా నచ్చింది అదే అంకుల్' హుషారుగా చెప్పాడు చంటి.

'ఎందుకని?'

'పొద్దున్నే దాన్ని వాయించకుండా ఉండటానికి నాకు అయిదు రూపాయిలిస్తున్నారు నాన్న. సాయంత్రం స్కూల్ నుంచి ఇంటికొచ్చాక కూడా దాన్ని వాయించకుండా ఉండటానికి అమ్మ మరో రెండు రూపాయిలిస్తోంది'. భలే గిట్టుబాటు అవుతుందిలే అని చెప్పాడు చంటి.

ఆ.....అంటూ నోరెళ్లబెట్టాడు రవి.

స్నేహితుడు

పున్నారావు తీవ్ర అనారోగ్యంతో హాస్పటల్‌లో ఉన్నాడు. బంధువులంతా చుట్టూ చేరారు. పక్కనే ఉన్న స్నేహితుడికి సైగ చేసి ఒక పెన్నూ పేపర్ తెమ్మన్నాడు. సరే ఏదో చివరి కోరిక నోటితో చెప్పలేక రాసి చూపిస్తాడని తెచ్చి ఇచ్చారు. అతి కష్టమ్మీద రెండు వాక్యాలు రాసి ప్రాణాలు విడిచాడు పున్నారావు.

సరే చనిపోయిన వెంటనే దాన్ని చదవడం ఎందుకని మడిచి జేబులో పెట్టుకున్నాడా స్నేహితుడు. దహన కార్యక్రమాలు అంతా అయిపోయిన తర్వాత ఆయన ఇంటికొచ్చి అందులో ఏం రాశాడో చదవాలని కుతూహలం కలిగింది.



మడత విప్పి చూశాడు. అందులో ''నా తల దగ్గర కూర్చున్నాయన నా ఆక్సిజన్ ట్యూబ్‌పై కూర్చున్నాడు. నాకు ఊపిరి ఆడటం లేదు'' అని రాసి ఉంది. •

నిజాయితీ వరం లాంటిది అది మనలో ఎదుర్కొనే ధోరణిని పెంచుతుంది •

ప్రాచీన కట్టడాలకు నెలవు



పూర్వం హైదరాబాద్‌లో ఉన్న బీదర్ ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు సమయంలో మైసూరు రాష్ట్రం (ఇప్పటి కర్నాటకలో) విలీనం అయింది. కొన్ని ప్రదేశాలు మామూలుగా అయితే పర్యాటక స్థలాల్లా అనిపించవు. అక్కడికి వెళ్లి చూస్తేనే వాటి ప్రత్యేకత తెలుస్తుంది. అటువంటి వాటిలో హైదరాబాద్‌కి దగ్గరలోని చారిత్రక ప్రదేశం బీదర్ ఒకటి. హైదరాబాద్ నుంచి 140 కి.మీ. దూరంలో ఉన్న బీదర్ ఎన్.హెచ్9 మీద ప్రయాణం చేస్తే 3 గంటల్లో చేరుకోవచ్చు. ఇక్కడి వాతావరణం, ప్రకృతి అందాలకు పరవశించిన బహమనీ సుల్తాన్ 1429లో బీదర్ నిర్మాణానికి పూనుకున్నాడని చరిత్ర చెబుతుంది. బీదర్ 1724 నుంచి 1948 వరకు నిజాం నవాబుల పాలనలో ఉంది. ఈ పట్టణం అయిదు ద్వారాలతో అనేక చారిత్రక కట్టడాలతో పర్యాటక కేంద్రంగా వెలుగొందుతోంది.

బీదర్ పట్టణం ఒకప్పుడు విదురా నగరం పేరుతో ఉండేది. మహాభారతంలోని విదురుడు ఇక్కడే ఉండేవాడట. అయితే అది పురాణకథ. చరిత్ర ప్రకారం క్రీ.శ. 1429లో బహమనీ రాజు ఒకటవ అహ్మద్‌షా దీన్ని రాజధానిగా చేసుకున్నాడు. 'అహ్మదాబాద్ బీదర్' అని పేరు మార్చాడు. దాదాపు ఒక శతాబ్దం పాటు బహమనీ రాజుల పాలనలో ఉన్న బీదర్ క్రీ.శ. 1527లో దక్కను పాలకులైన బరీద్ షాహీల చేతుల్లోకి వెళ్లింది. మరో రెండు వందల సంవత్సరాల తర్వాత ఔరంగజేబు బీదర్‌ని ఆక్రమించాడు. అతను క్రీ.శ. 1713లో ఆసఫ్ జాహీని దక్కను ప్రాంత సుబేదారుగా నియమించాడు. ఆసఫ్‌జాహీ క్రీ.శ. 1724లో నైజాం ప్రభుత్వాన్ని నెలకొల్పాడు. ఇంతమంది చేతులు మారినా, బీదర్‌లో మనకు కనిపించే శిథిల కట్టడాల్లో చాలావరకు బహమనీ రాజులవే కావడం విశేషం.ఇక్కడున్న కొన్ని సందర్శనీయ కట్టడాలివి-

పహారా గోపురం

చౌబారా ఎనభై అడుగుల ఎత్తున్న పహారా గోపురం. దానిని చౌబారా అంటారు. అయిదు శతాబ్దాల క్రితం దానిపైన సైనికులు పహారా కాస్తూ పట్టణానికి రక్షణగా ఉండేవారట. ఇప్పుడు మాత్రం అది ట్రాఫిక్ ఐలాండ్‌లా ఉంది. ఇటీవలి కాలంలో ఈ మహాగోపురంపై ఓ భారీ గడియారం అమర్చారు.

బీదర్ కోట

ఇక్కడ క్రీ.శ. 15వ శతాబ్దపు బీదరు కోట ఉంది. ఈ కోటలో కిలోమీటర్ల కొద్దీ వున్న గోడలు, వాటిపై అక్కడక్కడా టవర్లు ఇంకా గతకాలపు రాజసాన్ని చూపుతున్నాయి. అద్భుతమైన ఆర్చీలు, ఒక భారీ మర్రిచెట్టు చూడ్డానికి వింతగా ఉంటాయి. ఆ చెట్టుకి సమీపంలో రంగీన్ మహల్ ఉంది. దీన్ని క్రీ.శ. 1487లో ఒకటవ మహ్మద్‌షా నిర్మించాడు. దీనిలో ఇంకా రంగురంగుల పలకలు, ముత్యాలు అమర్చిన నగిషీలున్నాయి. దాని పక్కనే ఒక చిన్న మ్యూజియం ఉంది. ఒకప్పుడు అది రాజుల స్నానాలగది. రాతియుగం నాటి పరికరాలు, విగ్రహాలు, ఆభరణాలు ఇక్కడ ప్రదర్శనలో ఉంటాయి.





సోలాకంభ్ మసీదు

ఇవన్నీ ఒక ఎత్తయితే కాస్త దూరంలో ఉన్న సోలాకుంభ్ మసీదు చూడదగ్గ మరో చక్కని కట్టడం. దీన్ని క్రీ.శ. 1423లో నిర్మించారు. దీని మధ్యభాగంలో 16 స్తంభాలుంటాయి. అందువల్లే ఆ పేరు వచ్చింది. ఈ మసీదుకి తాళం వేసి ఉంటుంది. కానీ మ్యూజియం లో వారిని అడిగి తీయించుకుని వెళ్లి చూడవచ్చు. మసీదు చుట్టూ అందమైన గార్డెన్ కూడా ఉంది. మసీదు నుండి బయటికి వస్తుంటే కోట తాలూకు గాంభీర్యం ఇంకా కనిపిస్తుంది. అసలు ఈ కోట మూడవ శతాబ్దంలో యాదవులు, కాకతీయులకు చెందినదని పురాతత్వ శాస్త్రవేత్తలు అంటున్నారు. ఆ తర్వాత దీన్నే సుల్తాన్ అహ్మద్‌షా బహమనీ తన కోటగా మార్చుకుని, టర్కీ-పర్షియా





నుండి కళాకారులను పిలిపించి పునర్నిర్మించాడు.

మహమూద్ గవన్ మదరసా

చౌబారా గోపురానికి సమీపంలోనే మహమూద్ గవన్ మదరసా ఉంది. ఇది దాదాపుగా శిథిలమైపోయినట్లే. అప్పట్లో ఇది మూడంతస్థుల భవనమట. దీనికి నాలుగు ఎత్తయిన మినార్లు ఉండేవట. ఇప్పుడొక్కటే మిగిలింది. దానిపై తాపడం చేసిన నీలం, తెలుపు, పసుపు రాళ్లు ఇరాన్ నుండి తెప్పించారట.

బహమనీ సుల్తానులటూంబ్ లు

ఇక్కడికి దగ్గర్లోనే బహమనీ సుల్తానుల సమాధులున్నాయి. అయితే ఇవన్నీ అత్యంత హీనావస్థలో ఉన్నాయి. హుమయున్ సమాధి మాత్రం పిడుగువల్ల రెండుగా చీలిపోయింది. ఇవన్నీ చూస్తే చరిత్ర ఎంత ఘనంగా ఉండేదో అనిపిస్తుంది.


గురుద్వారా, అమృతకుండ్

ఇక్కడ గురునానక్ కొన్నిరోజులు ఉన్నారట. ఇది చాలా ప్రశాంతమైన ప్రదేశం. దాన్ని గురు నానక్ వేసిన మొదటి అడుగు ప్రాంతం అంటారు. అక్కడ ఒక సన్నని నీటిధార వస్తూ ఉంటుంది. అది ప్రవహించి ఒక చిన్న కుండీ వంటి నిర్మాణంలోకి వస్తుంది. దాన్ని అమృతకుండ్ అంటారు.

జలా నరసింహ దేవాలయం

ఇది బీదర్ నరసింహస్వామి దేవాలయం. ఈ దేవాలయం ఒక గుహలో ఉంటుంది. ఈ గుహ దేవాలయాన్ని చేరుకోవడానికి 600 మీటర్ల మేర నీటిలో నడిచి వెళ్లాలి. ఈ గుహలో శివుడు తపస్సు చేసుకుంటూ ఉండగా 'జలాసురుడు' అనే రాక్షసుడు ఆయనను చాలా విసిగిస్తూ వున్నాడట. అప్పుడు లక్ష్మీనరసింహస్వామి వచ్చి జలాసురుడిని సంహరించాడట. జలాసురుడు కొంచెం పుణ్యం చేసుకోవడం వల్ల ఏదైనా మంచి కోరిక కోరుకో తీరుస్తాను అన్నాడట నరసింహస్వామి. దానికి జలాసురుడు నువ్వు ఇక్కడే వెలవాలి. నిన్ను నా పేరుతో కలిపి పిలవాలి అని కోరాడట జలాసురుడు. అప్పుడు నరసింహస్వామి అక్కడ వెలసి జలానరసింహుడుగా పూజలందుకుంటున్నాడు. జలా అంటే నీరు కాబట్టి, నరసింహస్వామి పాదాల నుంచి ఆ గుహలో నీరు ప్రవహిస్తోందట ఈ స్వామి సందర్శనం భక్తులకు అలౌకిక ఆనందాన్ని, అనుభూతిని ఇస్తుందని చెబుతారు.

- శిరీష



దేవత భవన్‌పై 'జెండా మాతరం'

రాజమహేంద్రవరంలో కోటగుమ్మ మనే ప్రాంతం మాత్రం ఉంది. రాజరాజనరేంద్రుడు పరిపాలించిన కాలంలో అక్కడ కోట ఉండేదట. అందుకని ఆ పేరు వచ్చింది. అక్కడ ఎన్ని షాపింగ్ మాల్స్ వచ్చినా, కోటగుమ్మ మనే ఇప్పటికీ పిలుస్తారు. అలాగే, పాల్ చౌక్ కొంత భాగం కోటిపల్లి బస్ స్టాండ్‌గానూ, మిగిలింది పెట్రోల్ పంపూ, అమ్మ వారి గుడి, దుకాణాల సముదాయాలతో పూర్తిగా మారిపోయింది.



ఎడమనుండి కూర్చున్నవారు: దేవత శ్రీరామమూర్తి, సుభాష్ చంద్రబోస్, నిలబడినవారు:దేవత సుబ్బారావు, మద్దూరి అన్నపూర్ణయ్య, అల్లూరి సత్యనారాయణరాజు

ఆ ప్రాంతాన్ని పాల్‌చౌక్ అనే ఇప్పటికీ పిలుస్తుంటారు. స్వాతంత్ర్యోద్యమ కాలంలో బిపిన్ చంద్రపాల్ అక్కడ ప్రసంగించడంతో ఆ ప్రదేశానికి (అప్పట్లో మైదానం) పాల్‌చౌక్ అనే పేరు స్థిరపడింది. అలాగే, మరో జాతీయ స్మారక చిహ్నం సుబ్రహ్మణ్య మైదానం చిక్కి శల్యమైంది. రాజవీధిలో దేవత భవన్, తొలి ఆస్థానకవి శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి గారి భవనం ప్రసిద్ధమైనవే. ఈ రెండూ శిధిలావస్థకు చేరుకోవడంతో వాణిజ్య భవనాలుగా రూపుదిద్దుకున్నాయి. దేవత భవన్‌కి జాతీయోద్యమానికి ఉన్నంత ప్రాముఖ్యం ఉంది. జాతీయోద్యమంలో వందేమాతరం ముఖ్యఘట్టం. వందేమాతరం అని నినదిస్తూ జెండాను ఎగురవేయాలన్న ఉత్సాహం ఆనాడు అందరిలోనూ కట్టలు తెగినప్పటికీ, తెగించి ఆ సాహసం చేసింది దేవత శ్రీరామమూర్తి అనే న్యాయవాది మాత్రమే.

వందేమాతరమని నినదిస్తేనే రాజద్రోహంగా పరిగణించిన ఆనాటి తెల్లదొరల కాలంలో వందేమాతరమని దిక్కులు పిక్కటిల్లేలా నినదిస్తూ తన భవనం మీద జాతీయ జెండాను ఎగురవేసిన దేవత శ్రీరామమూర్తిని చూసి ఆరోజుతో ఆయన పని అయిపోయినట్టేనని అంతా ఊపిరి బిగబెట్టి చూశారు. ఆనాడు జనరల్ డయ్యర్ వంటి క్రూరునిగానూ, నరరూప రాక్షసునిగానూ పేరుమోసిన ముస్తాఫా ఆలీఖాన్ నుంచి జెండాని తీసి వేయమని ఆదేశాలొచ్చాయి. తీయకపోతే పరిణామాలేమిటో ఆ వచ్చిన వారు భయం గొలిపే రీతిలో వర్ణించారు. కానీ, దేవత శ్రీరామమూర్తి మేరు నగధీరుడు. తాటాకు చప్పుళ్ళకు కుందేళ్ళు బెదరవన్న సంకేతాన్నిచ్చారు. చివరికి ముస్తాఫా ఆలీఖాన్ తన బలగంతో వచ్చి దేవత భవన్ వద్ద మొహరించాడు. జెండాను తీసేయమని ఆఖరిసారిగా హెచ్చరించాడు. కళ్ళెర్ర చేశాడు. ఇక అంతే, దేవత శ్రీరామమూర్తి అతడి లాఠీ దెబ్బల నుంచి తప్పించు కోలేరని అంతా ఆందోళన చెందారు. వృత్తి రీత్యా న్యాయవాది కావడం వల్ల ఆయనకు అందరూ అభిమానులే. పైగా సాంఘిక,రాజకీయ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనడం వల్ల ఆయనకు ఎంతోమంది సన్నిహితులు ఉండేవారు. వారంతా ఆయనకు ఏం జరుగుతుందోనని తెగ కంగారుపడిపోయారు. అప్పటికే ఉద్రిక్తత ఏర్పడటంతో ముస్తాఫా ఆలీఖాన్ తెలివిగా వ్యూహం మార్చాడు. శ్రీరామమూర్తిపై కేసు నమోదు చేసి కోర్టులో నమోదు చేశాడు. ఆయన తన కేసును తానే వాదించుకున్నారు. స్థానిక కోర్టులో వచ్చిన తీర్పు నచ్చకపోవడంతో హైకోర్టుకు వెళ్ళి అక్కడ కూడా గట్టిగా వాదించారు. అక్కడి న్యాయమూర్తి పాండలే ఇచ్చిన తీర్పు శ్రీరామమూర్తికి అనుకూలంగా వచ్చింది. దాంతో రెట్టించిన ఉత్సాహంతో తన భవనంపై పతాకాన్ని ఆవిష్కరించి విజయ శంఖారావం చేశారు. పతాక గౌరవాన్ని కాపాడిన దేవత శ్రీరామమూర్తి ఎందరికో స్ఫూర్తి ప్రదాత అయ్యారు. వాడపల్లి రథోత్సవంలో జలియన్‌వాలా బాగ్ సంఘటనలో మాదిరిగా ముస్తాఫా ఆలీఖాన్ అమాయకులపై కాల్పులు జరిపించాడు. ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. ఇందుకు సంబంధించిన కేసులు విచారణకు వచ్చినప్పుడు తనకు వ్యతిరేకంగా ఎవరూ సాక్ష్యమివ్వకుండా అతడు యూనిఫారమ్, చేతిలో లాఠీ,పిస్తోలుతో వచ్చి అందరినీ బెదిరించేందుకు ప్రయత్నించాడు.ఈ విషయాన్ని శ్రీరామమూర్తి న్యాయమూర్తికి ఫిర్యాదు చేయడంతో వెనుదిరిగాడు. ఆ తర్వాత ఆయనను హతమార్చేందుకు ముస్తఫా ప్రయత్నించారట. ఆ విషయం ఆయనకు తెలిసినా ఏమాత్రం బెదరలేదు. ఉద్యమకారుల కేసులను వాదించడం మానలేదు. స్వాతంత్ర్యోద్యమంలో వివిధ ఆందోళనాకార్యక్రమాలు జరిగినప్పుడు వాటికి సంబంధించిన వ్యూహాలు అన్నీ దేవత భవన్‌లోనే రూపుదిద్దుకునేవి. 1931లో మహాత్మాగాంధీ రాజమహేంద్రవరం వచ్చినప్పుడు ఆయనను తన నివాసానికి ఆహ్వానించి స్వాగత సత్కారాలను అందించి గాంధీజీ పట్ల తన భక్తిని చాటుకున్నారు. స్వరాజ్య నిధికి తన పెద్దకోడలు దేవత సూర్యకాంతం చేత వజ్రాలతో నిండిన ఏడువారాల నగలు ఇప్పించారు. అలాగే, శ్రీరామమూర్తిగారికి నేతాజీ సుభాస్ చంద్రబోస్‌తో సన్నిహిత సంబంధాలుండేవి. నేతాజీ రాజమహేంద్రవరం వచ్చినప్పుడు దేవతభవన్‌లో సేదతీర్చుకున్నారు. శ్రీరామమూర్తి, సోషలిస్టు నాయకులు స్వాతంత్ర్యయోధులు మద్దూరి అన్నపూర్ణయ్య, అల్లూరి సత్యనారాయణ రాజు ప్రభృతులు ఆనాడు దేవతభవన్‌లో నేతాజీ ఉద్యమ కార్యాచరణ గురించి సమాలోచనలు జరిపారు. దేవత శ్రీరామమూర్తి సతీమణి లక్ష్మీదేవి సంస్కృత పండితురాలు. వారికి ఇద్దరు కుమారులు,కుమార్తె. పెద్ద కుమారుడు రామమోహన్‌రావు తండ్రి అడుగుజాడల్లో స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నారు. పట్టణాభివృద్ధికి సంబంధించిన సన్నాహక సమావేశాలు, ఎన్నో ఉద్యమాలకు ఆలోచనలు దేవత భవన్‌లో ఎక్కువగా జరిగేవి. స్వాతంత్ర్య యోధుడు, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం శిష్యులు అయిన క్రొవ్విడి లింగరాజు దేవత భవన్‌కీ, స్వాతంత్ర్యోద్యమానికి విడదీయలేని బంధం ఉందనీ, ఆ భవనాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని జాతీయస్మారక చిహ్నంగా తీర్చిదిద్దాలని కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నకాలంలో రాజమహేంద్రవరానికి వచ్చిన మంత్రులకు, నాయకులకూ తరచు విజ్ఞప్తి చేసేవారు. దేవత రామమోహన్‌రావు రాజమహేంద్రవరం వాణిజ్య మండలికి పదేళ్ళ పాటు అధ్యక్షుని గా వ్యవహరించారు. దేశంలోనే తొలిసారిగా ఫ్లడ్‌లైట్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ని సొంత ఖర్చుతో నిర్వహించిన ఘనత ఆయనదే. రామమోహన్‌రావు సోదరుడు దేవత సుబ్బారావు న్యాయవాదిగా చాలా కాలం ప్రాక్టీసు చేసి తర్వాత జిల్లా న్యాయమూర్తిగా సేవలందించారు. దేవత శ్రీరామమూర్తి గారిని ఆ రోజుల్లో అంతా జెండా ప్లీడర్‌గా పిలిచేవారు. ఆరోజుల్లో అందరికీ గాంధీగారి పట్ల ఆరాధనా భావం ఉండేది. గాంధీజీ ప్రభంజనానికి తల ఊపి తనదైన శైలిలో,ధైర్య సాహసాలతో స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న మహనీయుడు ఆయన. ఆనాటి దేవత భవన్ రూపాంతరం చెందినా ముఖ్యమైన చారిత్రక ఘట్టానికి నిలువెత్తు నిదర్శనంగా, సాక్షీభూతంగా పాత తరం వారి స్మృతుల్లో మెదులుతూనే ఉంటుంది.

– చల్లా అనంత పద్మ నాభ స్వామి

● నిన్ను సంతోష పెట్టే వాళ్లంతా మంచోళ్లు కారు, అలాగే నిన్ను బాధపెట్టేవాళ్లంతా చెడ్డవాళ్లు కారు

మానవత్వం పరిమళించింది



మహారాష్ట్రలో ఒక హిందూ వ్యక్తి దహన సంస్కారాలను పొరుగున ఉన్న ముస్లిం యువకులు జరిపారు. మతం కంటే మానవత్వం గొప్పదని చాటే సంఘటన ఇది. ముంబరాలో ఒక హిందు వ్యక్తి చనిపోతే ముస్లిం యువకులు అంత్యక్రియలు చేశారు. ఈ యువకుల ఇంటిపక్కన ఉండే 65 ఏళ్ల వమన్ కదం ఆదివారం రాత్రి అకస్మాత్తుగా తన ఇంట్లోనే చనిపోయాడు. వమన్ ఒక బిల్డింగ్‌లో వాచ్‌మెన్ డ్యూటీ చేస్తున్నాడు. చనిపోయిన వ్యక్తి మొదటి భార్య పిల్లలు, బంధువులు అంత్యక్రియలకు హాజరుకావడానికి వెనకాముందవుతున్నారు. ఈ నేపథ్యంలో రెండో భార్య ఇరుగుపొరుగువారిని సాయం అందించాలని అభ్యర్థించింది. దీంతో 8 మంది ముస్లిం యువకులు ముందుకు వచ్చి ఈ అంత్యక్రియలను సంప్రదాయబద్ధంగా జరిపించారు.

చెత్త వేసినందుకు రెండేళ్ల చిన్నారికి జరిమానా



చెత్త సంచి విసిరేసినందుకు రెండేళ్ల చిన్నారికి అమెరికా ప్రభుత్వం భారీ జరిమానా విధించింది. చెత్త సంచిని విసిరేసినందుకు గాను పాలనా యంత్రాంగం ఏకంగా 75 డాలర్ల జరిమానా విధించింది. ఒక ఆంగ్ల వెబ్‌సైట్ కథనం ప్రకారం ఈ ఘటన వాషింగ్టన్‌లో జరిగింది. చెత్త సంచి వేసినందుకు రెండేళ్ల చిన్నారికి ఈ జరిమానా విధించడం పట్ల సర్వత్రా విస్మయం వ్యక్తమయ్యింది. ఎందుకంటే ఈ చెత్త సంచీని కనీసం ఆమె మోయలేదు. అంతబరువున్న చెత్త సంచిని ఎలా విసురుతుంది అని ఈ చిన్నారి తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. వేరే వ్యక్తులు ఈ చెత్త సంచిని విసిరేస్తే తమ బిడ్డపై నిందమోపారన్నారు. చిన్నారికి పంపిన నోటీసులో *violator* అని రాసి ఉంది.

సలసలా కాగుతున్న నూనెలో ధ్యానం



కొంచెం వేడి నీళ్లు శరీరం మీద పడితేనే మనం గిలగిలా కొట్టుకుంటాం. అటువంటిది ఈ బౌద్ధ భిక్షువు మాత్రం సలసల కాగుతున్న నూనె కడాయిలో కూర్చుని నిష్ఠగా ధ్యానం చేస్తాడు. దీని వెనకాల ఉన్న రహస్యం తెలుసుకుందాం. మనం అగ్నికి దూరంగా ఉండాలని సలహాలు ఇస్తుంటాం. కానీ ఒకవేళ అగ్ని మీద ఉన్న నూనె కడాయిలో కూర్చుని ఉంటే అతని పరిస్థితి ఏం కావాలి? దీనికోసం ఆలోచిస్తేనే భయమేస్తుంది. ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో ఈ ఫోటో చక్కర్లు కొడుతుంది. ఇందులో ఒక బౌద్ధ భిక్షువు కాగుతున్న నూనె కడాయిలో ప్రశాంతంగా కూర్చున్నాడు. అయినప్పటికీ ఈ బౌద్ధ భిక్షువు ధ్యానానికి ఎటువంటి ఆటంకం కలగలేదు.

తానొకటి తలిస్తే... దైవమొకటి తలిచె...



ప్రేమ విచిత్రమైనది. మనిషిని ఏమైనా చేయిస్తుంది. ఎక్కడైతే ప్రేమ ఉంటుందో అక్కడ ద్వేషం కూడా ఉంటుంది. ప్రేమ ద్వేషంగా మారితే ఇద్దరికీ నష్టమే. బాయ్‌ఫ్రెండ్ మీద పగ తీర్చుకోవడానికి ఒక మహిళ వేరొకరి కారుకు నిప్పు పెట్టింది. ఈ వ్యవహారం ఫ్లోరిడాలో జరిగింది. ప్రేమలో మోసపోయిన ఈ మహిళ ప్రతీ కారజ్వాలలు వేరొకరి కారులో చూసుకుంది. ఈ కేసులో కార్మెన్ కాంబ్లీ అనే మహిళని పోలీసులు అరెస్టు చేశారు.

- బి. శ్రీనివాసాచారి

కష్టాలు భయపెట్టడానికి రావు. ఎలా బ్రతకాలో నేర్పడానికి వస్తాయి ●

ముఖా ముఖం

జిల్లేళ్ల బాలాజీ

గౌరీ మనోహరి తలతిప్పి గోడ గడియారం కేసి చూసింది. నాలుగుంపావు కావస్తోంది. సాయంత్రం నాలుగ్గంటలకల్లా ఆ విలేఖరి వస్తానన్నాడు. తను మూడున్నరకల్లా తయారైపోయి అతనికోసం ఎదురుచూస్తోంది. కానీ ఇప్పటికీ అతని జాడ కనిపించలేదు. చాలాకాలమైంది తను పత్రికలకు ఇంటర్వ్యూలిచ్చి! ఎందుకో తనకు మొదటి నుండీ విలేఖరులతో మాట్లాడ్డం, ఫొటోలు తీయించుకోవటం వంటి విషయాల పట్ల పెద్దగా ఆసక్తి లేదు.

ఇరవై ఏళ్ల క్రితం తమ ఇంటికి విలేఖరుల తాకిడి ఎక్కువగా ఉండేది. అందుకు తను కారకురాలు కాదు. తను రమ్మంటే వచ్చినవాళ్లు కారు వాళ్లు. వాళ్లకు కావల్సిన 'వ్యక్తి' వేరే ఉన్నాడు. ఆ వ్యక్తికోసం వాళ్లు పడిగాపులు గాసేవాళ్లు. ఆ వ్యక్తి ఇంటర్వ్యూ కోసం వాళ్ల రాకపోకలు ఎక్కువగా ఉండేవి.

ఆ వ్యక్తి ఇంటర్వ్యూ ఇస్తుంటే, ఆనాడు కూడా అతని భార్యగా తనూ అందులో పాలుపంచుకోవాలని కానీ, అతని పక్కన నిలబడి ఫొటోలు తీయించుకోవాలని కానీ తనకు ఉబలాటం ఉండేది కాదు. చక్కగా ఆ సమయాల్లో గదిలో కూర్చుని సంగీత సాధనలో మునిగిపోయేది.

సంగీతం తనకు ప్రాణం, ఊపిరి, చిరుప్రాయం నుంచే సంగీతం నేర్చుకోవటం వల్ల పదమూడేళ్లకంతా కచేరీలు ఇచ్చే స్థాయికి ఎదిగింది. ఎందరో సంగీత విద్వాంసులు తన సంగీతాన్ని విని అభినందించారు. ఆశీర్వదించారు. అక్కున చేర్చుకున్నారు.

అలా సంగీత సామ్రాజ్యంలో పైపైకి ఎదుగుతున్న సమయంలోనే తల్లిదండ్రులు తనను ఆ వ్యక్తికిచ్చి పెళ్లిచేశారు.

పెళ్లయ్యాక కచేరీలు చేయటానికి ఆ వ్యక్తి అంగీకరించలేదు. అది అతనికి ఇష్టం లేదట. దానికి కట్టుబడే నాలుగ్గోడల మధ్యే తన సంగీతాన్ని బంధించుకోవలసి వచ్చింది. ఆ నాలుగ్గోడలే తన ప్రపంచమైపోయింది.

ఆ వ్యక్తి తనను వదిలేశాక, మళ్లీ గత మూడేళ్ల నుండి తను ముమ్మరంగా సంగీత సాధనలో మునిగిపోయింది. మళ్లీ విరివిగా కచేరీలు చేస్తోంది. ఈ మధ్యే విదేశాల్లో కూడా కచేరీలు చేసింది. అందుకే విలేఖరులు తన ఇంటర్వ్యూ కోసం ప్రయత్నిస్తున్నారు. కానీ తను ఎవరికీ ప్రత్యేకంగా ఇంటర్వ్యూ ఇచ్చేటందుకు సుముఖత చూపటం లేదు. సున్నితంగా తిరస్కరిస్తోంది.

కానీ ఈ విలేఖరి అడిగిన తీరు తనకు బాగా నచ్చింది. 'సారీ' అంటూ యథారీతిన తిరస్కరించినా, వినమ్రంగా తనను అభ్యర్థించాడు. చివరకు తను ఒప్పుకునేలా చేశాడు.


కానీ అతనికి సమయపాలన తెలిసినట్టు లేదు. గంట నాలుగున్నరైనా, ఇప్పటికీ అతని ఆచూకీ కనిపించలేదు.

లేచి కిటికీ దగ్గరకు వెళ్లి ఇంటి ముందరి తోటలోకి దృష్టిని సారించింది. తోటమధ్యలో వేసిన కుర్చీలు, టీపాయ్...తమ రాకకోసం ఎదురుచూస్తున్నాయి. పరాయివాళ్లను ఇంట్లోకి అనుమతించటం తనకు ఇష్టముండదు. అందుకే తోటలో కూర్చునేటందుకు ఏర్పాట్లు చేయించింది.

తలతిప్పి ఆకాశం కేసి చూసింది. నల్లటి మబ్బులు ఎక్కడి నుండో వస్తూ కనిపించాయి. ఈదురుగాలులు మెల్లగా వీస్తున్నాయి. పక్షులు గుంపులు గుంపులుగా తమ నెలవులకు వెళుతూ కనిపించాయి. ఆ ఆహ్లాదకరమైన దృశ్యాన్ని చూస్తూ అక్కడే నిలబడిపోయింది.

ఇంతలో గేట్ వద్ద ఎవరో వ్యక్తి వాచ్‌మేన్‌తో మాట్లాడటం కనిపించింది. ఆమె వెళ్లి మళ్లీ సోఫాలో కూర్చుంది. అతనే విలేఖరి అయ్యుంటాడు. అర్థగంట ఆలస్యంగా వచ్చాడు. బొత్తిగా టైమ్ సెన్స్ లేని మనిషిలా ఉన్నాడనుకుంది.

ఇంతలో పనిపిల్ల లోపలికొచ్చి తనకోసం ఎవరో వచ్చారని చెప్పింది. లేచి చీరను సర్దుకుంటూ గార్డెన్‌లోకి అడుగుపెట్టింది.



తాను వెళ్లేంతవరకూ అతను తోటలోని రోజా పూల మొక్కలను చూస్తూ నిలబడ్డాడు. తనను చూసి పెదాలపై చిరునవ్వును తెప్పించుకుని చేతులు జోడించి నమస్కరిస్తూ.... ''ఆలస్యానికి మన్నించండి మేడమ్!'' అని సున్నితంగా క్షమాపణలు కోరాడు.

గౌరీ మనోహరి అతణ్ణి చూసి ఆశ్చర్యపోయింది. విలేఖరి అంటే ఎవరో తలపండిన వాడు, అనుభవజ్ఞుడైనవాడు వస్తాడనుకుంది. కానీ అతను చదువుకుంటున్న కాలేజీ స్టూడెంట్‌లా ఉన్నాడు.

మనసు తేలికపడి...''కూర్చోండి!'' అనేంతవరకూ అతను చేతులు కట్టుకుని నిలబడే ఉన్నాడు.

''పర్వాలేదు, మర్యాదస్థుడిలాగానే ఉన్నాడు!'' అనుకుంది.

''మేడమ్...మీ తోట చాలా కలర్‌ఫుల్‌గా ఉంది. ఇన్ని రకాల రోజా మొక్కల్ని సేకరించటం అంత సులభమేమీ కాదు. బాగా శ్రమించారు!'' అంటూ తన భుజానికి తగిలించుకున్న సంచిలో నుండి కొన్ని వస్తువుల్ని తీసి టీపాయ్ మీద పెట్టాడు.

''ఔను, నాకు రోజాపూలంటే చాలా ఇష్టం. అవి ఎంతో స్వచ్ఛమైనవి, కల్మషం లేనివి, అందమైనవి. అవి ఎక్కడ కనిపించినా నన్ను నేను మైమరచి పోతాను'' తన్మయత్వంతో అంది ఆమె.

ఆమె సమాధానానికి అతడూ చిరునవ్వు నవ్వుతూ...''మేడమ్ ఇది నా ఐ.డి.కార్డ్!'' అంటూ దాన్ని ఆమెకు చూపించాడు. పత్రికపేరు పెద్ద పెద్ద అక్షరాల్లోనూ, దాని కింద అతని పేరూ (కార్తీక్) కనిపించాయి. 'ఇతను ఆ పత్రికా విలేఖరే, అనుమానం లేదు!' అని రూఢీ చేసుకుని దాన్ని తిరిగి ఇచ్చేస్తూ... అతని క్వాలిఫికేషన్ చూసి ఆశ్చర్యపోయింది.

''ఎం.బి.ఎ.చదివారు. ఇదేనా మీ పర్మనెంట్ ఉద్యోగం?'' అం

● నక్షత్రాలన్నీ చీకట్లోనే కనపడ్డట్టు కష్టాలలోనే సత్యాలు గోచరమవుతాయి

టూ ప్రశ్నించింది.

"లేదు మేడమ్! జర్నలిజం నా హాబీ. నేను పర్మనెంట్ జర్నలిస్ట్‌ను కాను. ఫ్రీలాన్స్ జర్నలిస్టును!" చెప్పాడు వినయంగా.

"ఓహో!"అంది తలాడిస్తూ. అయితే రెంటికీ తేడా ఏంటో ఆమెకు అర్థం కాలేదు. మొత్తానికి జర్నలిస్టేగా అని తనకు తాను సర్దిచెప్పుకుంది.

"మేడమ్, ఇది స్మాల్ టేప్ రికార్డర్!...ఇది నేను మామూలుగా రాసుకునే పెన్ను..." అంటూ వాటిని ఆమెకు చూపించాడతను.

ఎందుకు తనకు అవన్నీ చూపిస్తున్నాడో ఠక్కున ఆమెకు స్ఫురణకొచ్చింది!

అతడు తనకు ఇంటర్వ్యూకు ఒప్పించినపుడు రెండు షరతులు విధించింది. 1) ఇంటర్వ్యూలో తన గత జీవితం గురించి ఎలాంటి ప్రశ్నలూ అడగకూడదు. 2) తన అనుమతి లేకుండా ఫొటోలు, వీడియోలు తియ్యకూడదు.

"మంచిది! షరతులు పాటిస్తున్నారన్న మాట" అంది నవ్వుతూ.

"మీ అనుమతి లేకుండా ఏమీ జరగదు మేడమ్, నన్ను నమ్మండి!"అన్నాడతను. అతణ్ణి నమ్ముతున్నట్టుగా ఆమె తలూపింది.

"ముందుగా... మీరు నాకు ఇంటర్వ్యూ ఇవ్వటానికి అనుమతించినందుకు థాంక్యూ మేడమ్" అన్నాడు మనస్ఫూర్తిగా.

నవ్వి ఊరుకుంది గౌరీ మనోహరి

"శాస్త్రీయ సంగీతంలో మీరు చేస్తున్న ప్రయోగాలు, అందుకుంటున్న పురస్కారాలు ప్రశంసనీయంగా ఉంటున్నాయి. అసలు శాస్త్రీయ సంగీతం పట్ల మీకు ఆసక్తి ఎలా కలిగిందో చెప్పగలరా?" అంటూ ఇంటర్వ్యూను మొదలుపెట్టాడతను.

"మాది సంప్రదాయకమైన బ్రాహ్మణ కుటుంబం. మడీ, ఆచారాలు తప్పకుండా పాటించాల్సిందే. ఆడపిల్లలందరూ తప్పనిసరిగా సంగీతమో, నాట్యమో ఏదో ఒకటి నేర్చుకుని తీరాలి. నాకు నాట్యం మీద అంతగా ఆసక్తి లేదు. వీణ నేర్చుకోవాలని మాత్రం తహతహగా ఉండేది. కానీ మా తాతయ్య పట్టుబట్టి నన్ను గాత్రం నేర్చుకొమ్మని బలవంతం చేశారు. అందుకు రెండు కారణాలున్నాయి. ఒకటి- అప్పటికే మా దగ్గరి బంధువుల్లో చాలా మంది అమ్మాయిలు వీణ, వేణువు, గోటువాద్యం అంటూ వాయిద్య సంగీతాన్ని నేర్చుకుంటున్నారు. కనుక నన్ను వాయిద్యం వద్దన్నారు. రెండు- నా స్వరం సంగీతానికి బావుంటుందట. అందుకనీ గాత్రం నేర్చుకోమన్నారు. నేనూ మరి కాదనలేక ఒప్పుకున్నాను..." అంటూ ఆపింది గౌరీ మనోహరి.

"అంటే... బలవంతంగానే గాత్ర సంగీతంలోకి అడుగుపెట్టారన్నమాట!" అన్నాడతను.

"కానీ, అయిష్టంగా మాత్రం నేను సంగీతం నేర్చుకోలేదు. ఒకసారి గురువు దగ్గర చేర్పించే శాకసంగీతాన్ని నాకు ఇష్టంగా మార్చుకున్నాను. అందుకే ఏ కోశానా నాలో సంగీతం పట్ల ఎలాంటి అయిష్టతా లేదు". మనస్ఫూర్తిగా చెప్పింది ఆమె.

"మరి మీ సాధన ఎలా సాగిందంటారు?"



వీణ నేర్చుకోవాలని మాత్రం తహతహగా ఉండేది. కానీ మా తాతయ్య పట్టుబట్టి నన్ను గాత్రం నేర్చుకొమ్మని బలవంతం చేశారు. అందుకు రెండు కారణాలున్నాయి. ఒకటి-అప్పటికే మా దగ్గరి బంధువుల్లో చాలా మంది అమ్మాయిలు వీణ, వేణువు, గోటువాద్యం అంటూ వాయిద్య సంగీతాన్ని నేర్చుకుంటున్నారు. కనుక నన్ను వాయిద్యం వద్దన్నారు. రెండు-నా స్వరం సంగీతానికి బావుంటుందట. అందుకనీ గాత్రం నేర్చుకోమన్నారు. నేనూ మరి కాదనలేక ఒప్పుకున్నాను..."

"గంటల తరబడి సాధన చేసేదాన్ని, లేచినా, కూర్చున్నా, ఏ పనిచేస్తున్నా గురువుగారు చెప్పిన కీర్తనను ఆలపిస్తుండేదాన్ని. ఆనాడు టీవీలు, ఇంటర్నెట్‌లు ఏమీలేవుగా. రేడియోనే కాలక్షేపం. ఖాళీ సమయాల్లో రేడియోలో వచ్చే కార్యక్రమాల్ని వింటూ ఉండేదాన్ని. కానీ మా తాతయ్య ఉదయం ఎనిమిదిన్నర కాగానే, మద్రాస్ స్టేషన్‌కి తిప్పేసేవారు. ఆ సమయంలో ఒక గంట శాస్త్రీయ సంగీత కచేరీ ప్రసారమయ్యే ది. గాత్రం, వాయిద్యం, నాదస్వరం... ఇలా ఏదో ఒకటి ఉండేది. దాన్ని వింటూ ఒక పుస్తకంలో స్వరకర్త పేరు, రాగం, తాళం, పల్లవి, మూర్ఛన అన్నీ రాసిపెట్టుకునేదాన్ని. అలా కొత్త కొత్త రాగాలనూ, కీర్తనలనూ వినే అవకాశం కలిగింది నాకు. అంతేకాక ఎక్కడ సంగీత కచేరీలు జరిగినా తాతయ్య నన్ను వెంటబెట్టుకుని వెళ్లేవారు. నవంబరు, డిసెంబరు మాసాల్లో ఇక్కడి సంగీత సభల్లో జరిగే కచేరీలలో గొప్పవాళ్ల కచేరీలు ఎప్పుడో తెలుసుకుని టిక్కెట్లు బుక్ చేయించేవారు తాతయ్య. ఇద్దరమూ వెళ్లేవాళ్లం. అలా సంగీతాన్ని ఎంతో ఇష్టంగా అభిమానించి, ముమ్మరంగా సాధనచేసి, నా పదమూడో ఏట ఇదే మద్రాస్‌లో నారద గానసభా మంటపంలో అరంగేట్రం చేశాను. అప్పటినుండి మరి ఏడేళ్లు నిర్విరామంగా నా సంగీత జైత్రయాత్ర కొనసాగింది. జీవితమంతా అలాగే కొనసాగుతుందని అమాయకంగా ఊహించుకున్నాను... కానీ, అలా జరగలేదు" నిట్టూరిస్తూ అంది ఆమె.

ఎందుకు జరగలేదో చెబుతుందేమోనని ఆసక్తిగా ఆమె వంక చూశాడు విలేఖరి.

"నా జీవితంలో పదేళ్లు...సంగీత కచేరీలకు ఫుల్‌స్టాప్ పడింది. అదో పీడకల. చీకటి అధ్యాయం...అంతే! మళ్లీ ఇప్పుడు మూడేళ్ల నుండి మునుపటిలా మళ్లీ కచేరీలు చేస్తున్నాను" అంది గతంలో నుండి తేరుకుంటూ.

ఆమె సంగీత కచేరీలకు ఎందుకు ఫుల్‌స్టాప్ పడిందో... ఆకారణాన్ని అతడు ప్రశ్నించలేదు.

'అయితే ఎలాగైనా ఆ విషయాలను ఆమె నుండి రాబట్టాలి" ఆమె తానుగా వాటిని చెప్పేలా చేయాలి. అందుకోసమేగా తాను ఇక్కడి కొచ్చింది!' మనసులో అనుకున్నాడు విలేఖరి.

"దక్షిణాది సంగీతాన్ని 'మూసపద్ధతి' అని, ఉత్తరాది సంగీతం, 'నవ్యత'కు మారుపేరని ఒక భావన ఉంది..."

"అది తప్పుడు అభిప్రాయం. ఒక క్రమ పద్ధతిని 'మూస' అనుకుంటే ఎలాగా? అది అంతే! అలాగే ఉంటుంది"

"మీకు ఉత్తరాది సంగీతమంటే ఇష్టమేనా?"

"ఎందుకిష్టం ఉండదు. అక్కడా గొప్ప గొప్ప సంగీత కళాకారులున్నారు. వాళ్ల సంగీతమూ గొప్పదే!"

"ఎప్పుడైనా మీరు వాళ్లతో కలిసి కచేరీ చేశారా?"

"ఒకట్రెండు సార్లు వాళ్లతో కలిసి జుగల్‌బందీ చేశాను. చాలా బావుంటుంది. అది శ్రోతల్ని బాగా ఆకట్టుకుంటుంది"

"సంగీతానికి సంబంధించి...నిజమైన కళాపోషకులు' అని మీరు ఎవర్ని అనుకుంటున్నారు? అకాడమీలనా, వివిధ సభలనా లేదూ సంస్థలనా? ఉన్నత వర్గ ప్రజానీకాన్నా? కచేరీలు స్పాన్సర్స్ చేస్తున్న వాళ్లనా? ఎవర్ని...?"

"సంగీతంతో నిజంగా పరిచయమున్న వ్యక్తులు కొంత శాతమైతే, అసలైన అభిమానులంటూ ఎవరంటే-సాయంకాలాల్లో అలా వాకింగ్‌కో, మార్కెట్‌కో వచ్చి వెళుతూ వెళుతూ.... సంగీత సభల దగ్గరికొచ్చి ఓ అర్ధగంట సంగీతం విని, ఏ నెరవల్‌కో, రాగాలాపనకో మైమరచి పోయి... 'వావ్! శెభాష్!" అంటూ మనస్ఫూర్తిగా మెచ్చుకుని, కీర్తన పూర్తయ్యాక హాయిగా చప్పట్లు కొట్టి... ఇంటికి వెళుతూ ఫలానా కీర్తనలో ఆ గమకం పాడాడు చూడండీ...అది ఆ కీర్తనకే హైలైట్ అనో, ఫలానా చోట ఆ రాగంలో ఈ స్వరాన్ని చేర్చి ఇంకేదో రాగఛాయల్ని ఆవిష్కరించిన తీరు అద్భుతం అని కామెంట్లు చేసుకుంటూ బయటికి వెళతారు. చూడండీ-వాళ్లను నేను నిజమైన అభిమానులుగా పరిగణిస్తాను. అసలైన సంగీత పోషకులుగా భావిస్తాను. ముందే సీట్ రిజర్వ్ చేసుకుని, కచేరీ జరుగుతుండగా కునుకు తీసే వాళ్ల

పొగిడే వారి పట్ల జాగ్రత్తగా ఉండు, లేనిచో ఖాళీ కంచంతో నీ కడుపు నింపగలరు ●


కన్నా... లోపలి కొచ్చి కూర్చుంటే... కచేరీలో మునిగిపోతే..ఎక్కడ సకాలానికి ఇంటికి చేరుకోలేమోనని భావించి, వాకిలి దగ్గరే కూరగాయల బ్యాగుతో నిలబడి సంగీతాన్ని ఆస్వాదించే 'మామూలు మనిషే' నా దృష్టిలో అసలు సిసలైన సంగీతాభిమాని. వాళ్ల మెచ్చుకోళ్లే మాకు నిజమైన అనుభూతినీ, ఆనందాన్నీ ఇస్తాయి...." అంటూ ఆమె ఇచ్చిన సుదీర్ఘమైన వివరణ అతనికీ బాగా నచ్చింది.

"బావుంది! కానీ ఈ శాస్త్రీయ సంగీతం, పట్టణాలు, నగరాలకే పరిమితమై పోతున్నాయి. పల్లెటూళ్లకీ, పామరజనం దగ్గరికీ తీసుకెళ్లాల్సిన బాధ్యత కళాకారులపై లేదంటారా?" అని ప్రశ్నిస్తున్న అతని ముఖంలోకి పరిశీలనగా చూసింది గౌరీ మనోహరి.

"తప్పకుండా ఉంది. శ్రమజీవులైన పామరులకు సంప్రదాయ సంగీతంలోని మాధుర్యాన్ని అందజేయాల్సిన అవసరం ఎంతో ఉంది. అంతేకాక, వాళ్ల నుండి కూడా కళాకారుల్ని తయారుచేయాల్సిన బాధ్యత కూడా చాలా ఉంది! నా మటుకు నేను అటువంటి వాళ్లకు ఉచితంగా సంగీతం నేర్పించటానికి ఎప్పుడూ సిద్ధంగా ఉన్నాను" అంది మనస్ఫూర్తిగా.

"గుడ్! ఇంతకీ మీకు వారసులుగా మీరు ఎవరిని తయారుచేస్తున్నారు? మీ అబ్బాయినా లేక అమ్మాయినా?"

ఆ ప్రశ్నకు ఆమె మనస్సు చివుక్కుమంది. కోపంతో సర్రున అతని వంక చూసింది. నిర్మలమైన మనస్సుతో, కల్మశంలేని చూపులతో తన సమాధానం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఆ యువకుణ్ణి చూసి తన కోపాన్ని అణుచుకుంది.



పాపం అతనికేం తెలుసు, తనకు సంతానం లేదన్న విషయం. భగవంతుడే తనకు ఆ వరం ఇవ్వలేదు. 'సంతానం లేని మోడు వృక్షాన్ననీ, గొడ్రాలిననీ తనను ఆడిపోసుకున్న అత్తామామలు, బంధువర్గం గుర్తొచ్చి ఆమె కళ్ల నుండి కన్నీళ్లు జారి క్రిందపడ్డాయి. 'ఆ కారణాన్నే సాకుగా చూపి ఆ వ్యక్తి తనను వదిలించుకున్న వైనం కళ్ల ముందు కదలాడి ఆమె మనసు కకావికలమైంది.

ఆమె కన్నీళ్లు పెట్టుకోవటం చూసి ఆ విలేఖరి కూడా బాధపడుతూ...'ఈ ప్రశ్నతోనైనా ఆమె తన గతం గురించి చెబితే ఎంతో బావుణ్ణు' అని మనసులో అనుకుని... "సారీ మేడమ్, తప్పయిపోయింది. నన్ను క్షమించండి. మీ షరతును మీరినట్టున్నాను..." అని అతను అంటూ ఉండగానే... ఆకాశం నుండి వేగంగా రెండు నీటి బొట్లు వచ్చి ఆమె చేతిమీద టప్ టప్ మంటూ పడ్డాయి. ఆమె తలపైకెత్తి ఆకాశంలోకి చూసింది. మేఘాలు దట్టంగా కమ్ముకుని ఉన్నాయి. ఈసారి మరో రెండు నీటిబొట్లు వచ్చి ఆమె ముఖంమీద పడ్డాయి. ఏమిటో ఈ అకాల వాన అనుకుంటూ ఉండగానే.. పళపళమంటూ మరికొన్ని నీటి బొట్లు వచ్చిపడ్డాయి! క్రమంగా... అవి చినుకులుగా మారాయి. వెంటనే ఉరుములు మెరుపులు లేని వర్షం మొదలైంది.

ఆమె లేచి వడివడిగా నడుచుకుంటూ ఇంటి లోపలికెళ్లింది. అతను లేచి నిలబడి టేప్ రికార్డర్‌ను ఆఫ్ చేసి బ్యాగులో పెట్టాడు.

"వచ్చేయండి, తడుస్తారు" అంటూ అతణ్ణి ఇంట్లోకి రమ్మని గట్టిగా కేకపెట్టింది గౌరీ మనోహరి.

అతను బ్యాగును తన చాతీకి గట్టిగా అదిమి పట్టుకుని ఇంట్లోపలికి పరుగుపెట్టాడు. క్షణాల్లో వర్షం జోరందుకుంది.

"అలా కుర్చీలో కూర్చోండి, ఇప్పుడే వస్తాను..." అని ఆమె లోపలికెళ్లింది.

విలేఖరి కర్చీఫ్‌తో ముఖం తుడుచుకుంటూ...తలతిప్పి గోడకు తగిలించి ఉన్న ఫొటోల కేసి ఆసక్తిగా చూశాడు. ఒక ఫొటో దగ్గర అతని దృష్టి ఆగిపోయింది. ఆ 'ప్రముఖ నటుడి' పక్కన నవ్వుతూ నిలబడున్న 'సంగీత సామ్రాజ్ఞి!' దగ్గరి కెళ్లి ఫొటోలోని ఆ ప్రముఖ నటుడి పాదాలను స్పృశిస్తూ.... 'నాన్నా, ఎందుకు మమ్మల్ని మోసం చేశావ్?... మమ్మల్ని ఒంటరి వాళ్లను చేసి ఎందుకు వెళ్లిపోయావ్?...' అంటూ సన్నగా గొణిగాడు.

ఇంతలో ఆమె వస్తున్న అలికిడి వినిపించటంతో ఆ ఫొటో నుండి పక్కకు జరిగి వేరే ఫొటోల్ని చూస్తున్నట్టుగా నిలబడ్డాడు.

"మీ అనుమతి లేకుండా ఫొటోల్ని చూస్తున్నందుకు మన్నించండి మేడమ్" నొచ్చుకుంటున్నట్టుగా అన్నాడతను.

"పరవాలేదు చూడండి. టీ తాగుతూ చూడండి! అన్నట్టు మీరు టీ తాగుతారుగా?...." అంటూ చేతిలోని టీ కప్పును బల్లమీద పెట్టి, ఫ్యాన్ స్విచ్ ఆన్‌చేసి అక్కడున్న కుర్చీలో కూర్చుంది. అతను ఆ టీ కప్పును అందుకోలేదు.

"మేడమ్. ఒక చిన్న రిక్వెస్ట్! నేను వయసులో మీకంటే చాలా చిన్నవాణ్ణి. నన్ను 'మీరు, అండీ' అంటూ పిలవకండీ ప్లీజ్! కార్తిక్ అన్న నా పేరుతోనే పిలవండి. సరిపోతుంది" అన్నాడు అభ్యర్థిస్తున్నట్టుగా, ఆమె అతడి వంక వాత్సల్యపూర్వకంగా చూసింది.

అతను బ్యాగులో నుండి పుస్తకం, పెన్నూ తీసుకుని ఆమెకు అభిముఖంగా ఉన్న కుర్చీలో కూర్చుంటూ... "మేడమ్, ఇందాక నేనలా మిమ్మల్ని అడిగి ఉండకూడదు. అయాం రియల్లీ సారీ!" అన్నాడు మరోసారి క్షమాపణలు కోరుతూ...

"నువ్వేం తప్పు చేశావ్ బాబూ, క్షమించమనటానికి? అది నీ వృత్తిధర్మం. అడిగావు. అంతే! నిజానికి అది అడగకూడని ప్రశ్నేం కాదు. కానీ ఆ వ్యక్తిని గుర్తుచేసుకోవటం నాకిష్టం లేదు. ఎందుకంటే అతను నా పట్ల చాలా నీచంగా ప్రవర్తించాడు. నాకు పిల్లలు పుట్టరని తెలిసి నన్నెంత హీనంగా చూశాడనీ? ఎన్నెన్ని మాటలు అన్నాడనీ? పిల్లలులేని తల్లుల బాధ వర్ణనాతీతం?..."

'కాదు పెద్దమ్మా! పిల్లల్ని కనీ...తన దారిన తాను ఆ తండ్రి వెళ్లిపోతే... అనాథలుగా మిగిలిపోయిన నాలాంటి వాళ్లు పడే బాధ, వేదన... ఇంకా ఘోరంగా ఉంటుంది పెద్దమ్మా!' మనసులోనే బాధపడ్డాడు ఆ విలేఖరి.

"వంశాన్ని నిలబెట్టటానికి తనకు వారసులు కావాలనీ, అది ఇవ్వలేని నేను అతనికి అక్కర లేదనీ, నన్ను ఇంటి నుండి వెళ్లగొట్టాడు. అక్కడే ఉండి నరకయాతన అనుభవించేదానికన్నా, వెళ్లిపోవటమే మంచిదని భావించి అతని నుండి దూరమైపోయాను"

'నాన్నా... నువ్వు పెద్దమ్మను వదిలించుకునేటందుకు నీకు తగిన కారణమే దొరికింది! కానీ నన్నూ, అమ్మను వదిలించుకున్నావే, దానికి కారణమేమిటో ఇప్పటికీ నాకు అర్థం కాలేదు నాన్నా' మనసులోనే గొణుక్కున్నాడు విలేఖరి.

"భర్త వదిలేసిన భార్యగా, బిడ్డల్లేని తల్లిగా, ఒంటరితనంతో నేనెంతగా కుమిలిపోయానో

● కళ్లు చూడలేని వాటిని కొన్నిసార్లు హృదయం చూడగలుగుతుంది

తెలుసా బాబూ...''

''ఊహించగలను పెద్దమ్మా, నాన్న మమ్మల్ని వదిలి వెళ్లిపోయాక... ఇంటికి మగదిక్కు లేక, చిన్నవాణ్ణయిన నన్ను పెట్టుకుని మా అమ్మ పడిన బాధల్ని నేనూ అనుభవించాను. కనుక మీరు ఎన్ని బాధలు పడి ఉంటారో గ్రహించ గలను పెద్దమ్మా'.

''వాటి నుండి బయటపడటానికే నా కిష్టమైన సంగీతాన్ని మళ్లీ అక్కున చేర్చుకున్నాను. అతని తోడు లేకున్నా ఒంటరిగా ఈ సమాజంలో బ్రతకగలనని నిరూపించుకోవాలనుకున్నాను. కసితో సాధన చేశాను. ఇప్పుడు నేను నేనుగా నా కాళ్లమీద నిలబడ్డాను''

''పెద్దమ్మా...సంగీతం లాంటి ఒక గొప్ప కళ మీ జీవితానికొక ఆలంబనగా ఉంది. అదే మీకు శ్రీరామరక్ష. కానీ, మీ స్థానంలో ఒక సాధారణ స్త్రీని ఊహించి చూడండి. ఒంటరిగా ఆమె ఎలా మనుగడ సాగించగలుగుతుంది? తన బిడ్డను ఎలా వృద్ధిలోకి తేగలుగుతుంది? ఆ జీవన పోరాటంలో రాటుదేలి నేనొక నిర్ణయానికొచ్చాను. అందుకు మీ తోడ్పాటు కావాలనే మిమ్మల్ని వెతుక్కుంటూ వచ్చాను పెద్దమ్మా'అని పైకి చెప్పలేక మౌనం వహించాడు. కానీ, ఆమెను రెచ్చగొట్టే ధోరణిలో ఇలా అన్నాడు. ''మీరు ఈ సమాజంలో ధైర్యంగా తలెత్తుకుని నిలబడ్డ తీరు ప్రశంసించతగ్గదే. కానీ ఏం ప్రయోజనం? మిమ్మల్ని ఇంతగా బాధించిన ఆ వ్యక్తిని మీరు ఏం చేయగలిగారు? మీతో ఏడడుగులు నడిచి, మిమ్మల్ని జీవితాంతం సుఖంగా చూసుకుంటానని అగ్నిసాక్షిగా ప్రమాణం చేసి, ఇలా అర్థాంతరంగా మీ మానాన మిమ్మల్ని వదిలేయటం ఎంతవరకూ న్యాయమని మీరతణ్ణి నిలదీయగలిగారా? అనుక్షణం ఒంటరిగా కుమిలిపోతూ కూడా, అతణ్ణి ఇప్పటికీ మీ భర్త స్థానంలోనే పదిలంగా ఉంచుకున్నారుగా? అతను కట్టిన తాళిని భద్రంగా దాచుకుంటూ, చివరి వరకూ అతని భార్యగానే ఉండిపోదామనుకుంటున్నారుగా? అది ఎవరికి జవాబుదారీతనం? మీ బంధువులకా? ఈ సమాజానికా? మన సంప్రదాయానికా? ఇంకా ఎవరి కోసం ఈ వేషం?'' సూటిగా ప్రశ్నించాడు ఆ విలేఖరి.

అతను అడిగిన ప్రశ్నలకు ఆమె ఏమీ సమాధానం చెప్పలేక మౌనంగా ఉండిపోయింది.

''ఇలా మీరు మౌనంగా ఉండబట్టే అలాంటి వాళ్ల ఆటలు ఇంకా సాగుతున్నాయి. మిమ్మల్ని వెళ్లిపొమ్మన్నప్పుడే అతణ్ణి ఎందుకు మీరు నిలదీయలేకపోయారు? దాని పర్యవసానం ఏమైందో తెలుసా?...మీలాగా మా అమ్మకూడా అతనికి బలైపోయింది'' ఆవేశంగా అంటున్న అతనివైపు ఆశ్చర్యంగా చూస్తూ... ''అంటే నువ్వు...'' అర్థమయ్యీ అర్థంకాక అడిగింది ఆమె.

''ఎవరి చేతిలో మీరు మోసపోయారో, అతనిచేత మోసగింపబడ్డ మరో స్త్రీ కన్నబిడ్డను'' ఆవేదనగా అన్నాడతను.

ఒక్కసారి అతణ్ణి నిలువెల్లా పరీక్షగా చూసింది ఆమె.

''ఇప్పుడు మా అమ్మను కూడా వదిలించుకుని ఇంకో స్త్రీని పెళ్లిచేసుకోబోతున్నాడు. ఇలా ఎంతమందిని అతను పెళ్లి చేసుకుంటాడు? దానికి ముగింపు అక్కర్లేదా? మీరిలా ఉదాసీనంగా ఉండబట్టే అతను తన ఇష్టమొచ్చినట్టు ప్రవర్తిస్తున్నాడు. నిజానికి అతనికి పెళ్ళిళ్ల పట్ల కానీ, స్త్రీల పట్ల కానీ ఏ మాత్రం గౌరవం లేదు. అతనికి కావలసింది 'భార్య' కాదు. 'ఆడది!' దగ్గరికొచ్చిన కీటకాల్ని దీపజ్వాల ఎలా దహించి వేస్తుందో, అలా తను చేజిక్కించుకున్న స్త్రీని పీల్చి పిప్పిచేసి వదలించుకుంటున్నాడు. అతన్నలా చూస్తూ వదిలేయకూడదు. అతనికి తగిన గుణ పాఠం చెప్పాలి. అతని నీచ స్వభావానికి ముగిం పు పలకాలి. అందుకు మీ సాయం కావాలి పెద్దమ్మా'' అర్థిస్తున్నట్టుగా ఆమె వైపు చూశాడు కార్తీక్.

ఆ పిలుపు ఆమెలో ఎక్కడో దాగిన స్తబ్దతను పటాపంచలు చేసింది. ఇన్నాళ్లూ అణగారిపోయిన మాతృత్వాన్ని తట్టిలేపింది.

''నువ్వు...నువ్వు... నన్నిప్పుడు ఏమని పిల్చావ్?'' ఆశ్చర్యంతో పులకించిపోతూ అడిగింది గౌరీ మనోహరి.

''పెద్దమ్మా... అని పిల్చాను'' మెల్లగా అన్నాడు కార్తీక్.



> ''మీరు ఈ సమాజంలో ధైర్యంగా తలెత్తుకుని నిలబడ్డ తీరు ప్రశంసించ తగ్గదే. కానీ ఏం ప్రయోజనం? మిమ్మల్ని ఇంతగా బాధించిన ఆ వ్యక్తిని మీరు ఏం చేయగలిగారు? మీతో ఏడడుగులు నడిచి, మిమ్మల్ని జీవితాంతం సుఖంగా చూసుకుంటానని అగ్ని సాక్షిగా ప్రమాణం చేసి, ఇలా అర్థాంతరంగా మీ మానాన మిమ్మల్ని వదిలేయటం ఎంతవరకూ న్యాయమని మీరతణ్ణి నిలదీయగలిగారా? అనుక్షణం ఒంటరిగా కుమిలిపోతూ కూడా, అతణ్ణి ఇప్పటికీ మీ భర్త స్థానంలోనే పదిలంగా ఉంచుకున్నారుగా?

''అమ్మ!... నేను... నేను అమ్మనా? నీకు అమ్మనా? పెద్ద అమ్మనా...'' పలవరిస్తూ అలా ఉండిపోయింది ఆమె.

''చెప్పు పెద్దమ్మా, నీ సాయం కోసమే నేనిక్కడికొచ్చాను'' మళ్లీ అడిగాడు కార్తీక్.

''ఏ సాయం కావాలి బాబూ నీకు...?'' వాస్తవంలోకి వస్తూ మెల్లగా అడిగింది అతణ్ణి.

''మనల్ని దుఃఖంలో ముంచేసి అతను మాత్రం సుఖభోగాలతో తేలిపోతున్నాడే, ముందు అతణ్ణి ఆకాశం నుండి నేలమీదికి ఈడ్చుకు రావాలి. అతనికి స్త్రీల పట్ల ఉన్న నీచభావాన్ని బహిర్గత పరచాలి. అతని కీర్తి ప్రతిష్టల్ని దిగజార్చాలి'' ఆవేశంగా అన్నాడతను.

''అలాగే చేద్దాం!'' అన్నట్టుగా తలూపింది గౌరీమనోహరి.

''పెద్దమ్మా, అతను మా అమ్మను పెళ్లి చేసుకున్న విషయం మీకు తెలుసా?''

''తెలియదు బాబూ....''

''అంటే, మొదటి భార్య బ్రతికుండగా, ఆమె అనుమతి లేకుండా రెండో వివాహం చేసుకోవటం చట్టరీత్యా నేరం. కానీ, మోసం చేసి మా అమ్మను రెండో పెళ్లిచేసుకుని, మమ్మల్ని అర్థాంతరంగా వదిలించుకుని అధోగతి పాల్జేశాడు. ఆ కోణం నుండి నేను అతనిపై కేసు పెడతాను. మొదటి భార్య అయిన మీకు పిల్లల్లేరన్న కారణంగా ఇంటి నుండి వెళ్లగొట్టి మీకు అన్యాయం చేయటం మరో నేరం. ఈ కోణం నుండి మీరు ఇటువంటి కేసు పెట్టండి. ఇద్దరం అతన్ని కోర్టుకు లాగుదాం. మనకు జరిగిన అన్యాయానికి భరణం కోరుదాం! ఏమంటావ్ పెద్దమ్మా?'' అంటూ ఆమె వైపు చూశాడు కార్తీక్. అలాగే నంటూ తలాడించింది గౌరీమనోహరి.

'మీలో ఈ స్పందన కలిగించటానికే నేనిక్కడికొచ్చాను పెద్దమ్మా. మీలాగే అమ్మ కూడా చాలా కృంగిపోయింది. అమ్మకు ధైర్యం చెబుతూ, ఆమెను మామూలు మనిషిని చెయ్యటానికి ఎంతగానో ప్రయత్నిస్తున్నాను. అతనిపై పోరాటానికి నేనొక్కణ్ణే కాకుండా మీరు కూడా చెయ్యి కలిపితే...అతనికి తగిన గుణపాఠం చెప్పొచ్చు...'' ఉత్సాహంగా అన్నాడు కార్తీక్.

''అలాగే చేద్దాం బాబూ!'' మనస్ఫూర్తిగా అంది గౌరీమనోహరి.

''థాంక్స్ పెద్దమ్మా. ఇక నేను వెళ్లి రానా?'' పైకి లేస్తూ అన్నాడతను.

''బాబూ! అప్పుడప్పుడూ ఈ పెద్దమ్మను చూడ్డానికి వస్తావుగా?...'' అభ్యర్థిస్తున్నట్టుగా అడిగింది.

''తప్పకుండా పెద్దమ్మా....'' అంటూ కార్తీక్ ఆత్మవిశ్వాసంతో బయటికి దారితీశాడు. అతడు వెళ్తున్న వైపే చూస్తూ ఉండిపోయింది గౌరీ మనోహరి.

బయట వర్షం ఆగిపోయి...

ఆకాశం నిర్మ లంగా ఉంది.

రచయిత సెల్ నెం. 9866628639

అన్నీ మన మంచికే అనుకుంటే ఆపదలో కూడా ఆత్మవిశ్వాసం పోదు ●

కలసి ఉంటే కలదు సుఖం

కథ



అనగనగా ఒక అడవి. చాలాకాలంగా రకరకాలైన జంతువులు కలసికట్టుగా ఆ అడవిలో జీవిస్తూ ఉండేవి. అయితే ఆ సంవత్సరం ఎండలు విపరీతంగా కాసాయి. దాంతో చెరువులు, కాలువలు, తటాకాలు అన్నీ ఎండిపోయాయి. తాగటానికి నీళ్లు లేక జంతువులన్నీ అల్లాడిపోతున్నాయి. ఏం చేయాలో ఎవరికీ తోచటం లేదు. గ్రామాల్లోకి వెళ్లి తాగుదామా అంటే మనుషులు ఎక్కడ తమని పట్టి బంధిస్తారోనని ప్రాణభయం. నీరు లేక ఒక్కొక్క జంతువూ చనిపోసాగింది. అది చూసి మిగతా జంతువులన్నింటికీ భయం వేసింది. ఈ సమస్య నుంచి ఎలాగైనా బయటపడాలని అడవి రాజు సూచనతో జంతువులన్నీ ఒకచోట సమావేశమయ్యాయి. వాళ్లందరినీ ఉద్దేశించి అడవిరాజు సింహం ఇలా అంది.

''నీటి సమస్య చాలా అధికంగా ఉంది. రోజురోజుకీ మన జాతి అంతరించిపోతూంది. మన అడవిలో చాలా కప్పలు ఉండేవి కదా, కప్పలు బెకాబకలాడితే వర్షాలు కురుస్తాయని అంటారు. పైగా అవి నీళ్లల్లోనూ, బయటా కూడా బ్రతుకుతాయి.వాటితో బెకబెకలాడిస్తే వర్షాలు కురుస్తాయేమో...ఒక ప్రయత్నం చేద్దామా?''

''నిజమే సింహరాజా...కప్పల అరుపులకు వర్షాలు కురుస్తాయని ప్రతీతి. అయితే తటాకాల్లో నీరు ఎండిపోవటంతో అవి కూడా ఎక్కడికో వెళ్లిపోయాయి...''అంది తోడేలు.

''అయ్యో...ఒక్క కప్ప కూడా లేదా?'' నిరాశగా అంది సింహం. లేవన్నట్టుగా అరిచాయి జంతువులన్నీ. ఈ మాటలు చాలా ఏళ్లుగా ఆ అడవిలో నివసిస్తున్న తాబేలుకి నచ్చలేదు. దాంతో....

''కప్ప అరిస్తే వర్షాలు కురుస్తాయనేది ఒక నమ్మకం మాత్రమే అడవి రాజా....! ఎన్నో ఏళ్లుగా ఈ అడవిలో నివసిస్తున్నదానను. గతంలో ఎప్పుడూ ఇంత నీటి సమస్య మనకి రాలేదు. కారణం మన అడవిలోని చెట్లను మనుషులు కొట్టి తీసుకెళ్లిపోవటమే....! మనుషులు వాళ్ల చెట్లే కాదు మన అడవిలోని చెట్లను కూడా నరికివేస్తున్నారు. అందుకే వర్షాలు లేవు. దీనికి శాశ్వత పరిష్కారం ఒక్కటే. మన అడవిలో విత్తనాలు చల్లుకుని మొక్కలను పెంచుకుందాం. అలా మొక్కలకీ, మనకీ కూడా నీళ్లు కావాలి కాబట్టి గుంటలను తవ్వుకుందాం. మనమంతా కలసి ఆ పనిచేస్తే మన అడవిలో కురిసిన వర్షం నీరు మనకెంతో మేలుచేస్తుంది. కనుక మనం ఇప్పట్నించే ఆ పని మొదలుపెడితే మనమే కాదు మన తర్వాత తరం జంతువులకు కూడా ఎలాంటి నీళ్ల ఇబ్బందులూ ఉండవు అని నా అభిప్రాయం'' అంది తాబేలు.

''నిజమే...నిజమే'' అంటూ అరిచాయి జంతువులన్నీ సంతోషంగా చప్పట్లు చరుస్తూ. ఇదంతా విని సింహం అంది.....

''తాబేలు చెప్పింది నిజమే. అయితే ఒక పనిచేద్దాం. కప్పలు అరిస్తే వర్షాలు కురుస్తాయని మా పెద్దలు కూడా చెప్పారు. అందులో ఎంతో కొంత నిజం లేకపోతే ఇన్నేళ్లుగా ఆ నమ్మకం నిలబడి ఉండేది కాదు. కాబట్టి జంతువులన్నీ రెండు గ్రూపులుగా విడిపోండి. ఒక గ్రూపు శివారు గ్రామానికి వెళ్లి మీ మీ తెలివితేటలతో ఒక్క కప్పనైనా బ్రతిమాలి తీసుకురండి. మన సమస్యను వివరించి ''బెకబెక''మని అరవమందాం. ఇంకొక గ్రూపు గుంటలు త్రవ్వండి. అలా త్రవ్వటం వల్ల ఎక్కడైనా నీరు పడితే తక్షణం మన సమస్య తీరుతుంది. కప్పలు అరవటం వల్ల వర్షాలు పడితే గుంటలు నిండుతాయి. రెండు పనులూ అవుతాయి...''అని ఇతర జంతువులను ఆజ్ఞాపించింది.

''ఒకవేళ గుంటలు తవ్వినా నీళ్లు పడకపోతే?'' సందేహం వెలిబుచ్చింది ఎలుగుబంటి.


''అప్పుడు అందరం కలిసి మనకు దగ్గర్లో ఉన్న గ్రామం వెళ్లి గ్రామస్తులతో మొరపెట్టుకుని సహాయం చెయ్యమని, మనల్ని బ్రతికించమని అడుగుదాం. మంచిగా అడిగితే ఎవ్వరూ కాదనరు. అందరూ కలసికట్టుగా వెళితే వాళ్లూ మనల్ని నమ్ముతారు. నాకు ఆ నమ్మకం ఉంది. కాబట్టి ముందు మీరంతా మీమీ పనులు మొదలు పెట్టండి''అని ఆజ్ఞాపించింది. దాంతో జంతువులన్నీ రెండు గ్రూపులుగా విడిపోయి ఒక గ్రూపు గ్రామానికి వెళితే, మరొక గ్రూపు గుంతలు త్రవ్వటం మొదలెట్టింది. అలా గుంటలు తవ్వుచుండగా అదృష్టవశాత్తూ ఆ అడవిలో ఒకచోట నీరు ఇంతెత్తున చివ్వున ఎగసిపడింది. అదే సమయంలో గ్రామశివారుకి వెళ్లిన గ్రూపు కూడా కప్పకు పరిస్థితిని వివరించి తమ కూడా తీసుకుని వచ్చాయి. సాదరంగా మిగతా జంతువులన్నీ కప్పకు ఆహ్వానం పలికాయి. దాంతో కప్ప కూడా తనకు దక్కిన గౌరవానికి చాలా సంతోషపడి, ఆనందంతో అరవటం మొదలెట్టింది. అదే సమయంలో.....నీళ్లకోసం నిజాయితీగా అడవిలోని జంతువులన్నీ కలిసి కట్టుగా చేస్తున్న కృషికి మెచ్చి వరుణుడు వర్షించసాగాడు. అలా కుండపోతగా కురిసిన వర్షానికి గుంటలన్నీ నిండిపోయి అడవిలోని జంతువులన్నింటిలో ఆనందం ఉప్పొంగింది.


- కన్నెగంటి అనసూయ

సెల్ నెం. 9246541249

• నీవల్ల ఒకరు కన్నీరు కారిస్తే అది పాపం. నీకోసం ఒకరు కన్నీరు కారిస్తే అది ప్రేమ

తేడాలు గుర్తించండి





పిల్లలూ! పైనున్న రెండు ఫొటోలలో కొన్ని తేడాలున్నాయి. అవేమిటో కనుక్కోగలరేమో జాగ్రత్తగా పరిశీలించి చూడండి.

జై చిరంజీవ



ఆకుల గీత్ వరుణ్
హైదరాబాద్
పుట్టినరోజు తేదీ: సెప్టెంబర్ 21
అమ్మా,నాన్న: శ్రీనివాసరావు, నాగలక్ష్మి
తమ్ముడు: నృసింహ మయూర్ కార్తీక్
నానమ్మ, తాతయ్య, అమ్మమ్మ, తాతయ్య శుభాకాంక్షలతో...

పుట్టినరోజు శుభాకాంక్షలు

దారిచూపిస్తారా?



కనుక్కోండి చూద్దాం!

చంద్రయ్య తన 11ఎకరాల పొలాన్ని రామయ్యకి కౌలుకి ఇచ్చాడు. ఒక్కో ఎకరానికి సంవత్సరానికి 21 బస్తాల ధాన్యం కానీ లేక ధాన్యం మార్కెట్ రేట్ చొప్పున సొమ్ము చంద్రయ్యకి ఇవ్వాలి అని ఒప్పందం కుదుర్చుకున్నారు. పంట వచ్చిన వెంటనే అమ్మే బదులు ఆ ధాన్యంను ఒక నెల నిల్వ ఉంచి అమ్మితే మార్కెట్ విలువ 11శాతం ఎక్కువ పలుకుతుందని వ్యాపారి రామయ్యకి సలహా ఇచ్చాడు. ఇంకేం చంద్రయ్యకి, రామయ్య ఫోన్‌చేసి మీధాన్యం బస్తారూ.1275 అమ్మాను. వీలు చూసుకొని ఒక వారం, పదిరోజులలో మీ ఊరు వచ్చి ఇస్తాను అని చెప్పి, ధాన్యం అమ్మకుండా కాలయాపన చేసి, ఒక నెల తరువాత అమ్మి ఆ సొమ్ములో నుంచి చంద్రయ్యకి ఇవ్వాల్సిన సొమ్ము చెల్లించాడు? ఇలా చేసి నందుకు రామయ్య ఎంత లాభం పొందాడు?

– చామర్తి వెంకట రామకృష్ణ

జవాబు: రామయ్య (11X 21 x1275) రూ 294525 చంద్రయ్యకి సొమ్ము చెల్లించాడు. రామయ్య (294525X 11 /100) రూ.32397.75 లాభం పొందాడు.

కనిపెట్టండి!

పిల్లలూ! పక్కనున్న ఫొటోలో నాలుగు కోతులు అరటిపండ్లను చేతితో పట్టుకున్నాయి ఈ ఫొటోలో మొత్తం అరటిపండ్లు ఎన్ని ఉన్నాయో కనిపెట్టగలరా! బెస్టాఫ్ లక్!



తేడాలు గుర్తించండి జవాబులు: 1. పాము తోక తక్కువైంది 2. చెట్టు కొమ్మలో ఒక కొమ్మ లేదు 3. బ్రౌన్ కలర్ డాగ్ వెనుక చుక్కల్లో ఒకటి మిస్సయింది. 4. బ్రౌన్ కలర్ డాగ్ కూర్చున్న చెట్టు వ్రేళ్లలో ఒక బ్లాక్ లైను తక్కువైంది 5. బ్రౌన్ కలర్ కుక్కకి ఒక చెవి లేదు 6. చెట్టుకి ఒక యాపిల్ లేదు

● అనుమానాలు ఎక్కువైతే సంతోషం దూరమవుతుంది

● పదబంధం - 133

1		2	3	★	4	5	6	7	★
	★	8			★	9			
10		★		★	11				★
	★	12		13	★	★		★	14
15			★	16	17	★	18	19	
	★	20	21			★	★	22	
23	24	★	25			★	26	★	★
★		★		★	★	27		28	29
30		31	★	32	33	★	34		
35			★	36				★	

ఆధారాలు

అడ్డం

1. అద్దె గర్భతల్లులు (4)
2. బీడీలు చుట్టే ఆకు (4)
8. బీడీల్లోనైనా,సిగరెట్లలోనైనా లోపల ఇదివేసే చుడతారు (3)
9. పిలిస్తే ....పలకవేంటని? అటుగా అడగండి (4)
10. అనుష్క నటించిన ఒక అడ్వెంచరస్ మూవీ అటుగా వచ్చింది (2)
11. రెండుమద్యాలు పొంగుతాయి ఎలక్షన్లప్పుడు (4)
12. 'అటాక్' అలాగే అస్తవ్యస్తం (3)
15. చాలాకాలం అటునుండి (3)
16. 'లీడ్' అచ్చంగా తెలుగులో (2)
18. 'యంగేజ్' (3)
20. 'కపోతం' మరోలా చెదిరింది (4)
22. 'రద్దుని' ఉర్దూలో చెప్పండి (2)
23. 'బంధింపబడ్డవాడు' ఎదురొచ్చాడు (2)
25. అబ్బాయి మరోలా (3)
27. ఆలోచించి, ఆచితూచి మాట్లాడటం, వ్యవహరించడం అంటే ఇది చెందినట్లే (4)
30. బిడ్డప్పు (3)
32. మాసుని మించినది ఈ మాసు (2)
34. 'పావలా' వాడుకలో అటుగా వచ్చింది (3)
35. గుంపుగా (3)
36. ముగ్గురు కవుల సంగమం (4)

నిలువు

1. 'సంధులూ-సమాసాల్లో' మీరీ సంధిని చాలాసార్లు ఉటంకించి ఉంటారు (7)
2. గతించినది (2)
3. 'సింబాలిక్' అలాగే శూన్యలుప్తంగా (4)
5. నిప్పు మీద ఇది కప్పుకుంటుంది (3)
6. చేదు కాయ (5)
7. 'మతమ్ము' కాదు (3)
12. రాక్షసుడు (3)
13. తెలుగు సినీ పరిశ్రమ (4)
14. 'మంచి కాఫీ లాంటి సిన్మాగా' అప్పట్లో ఇది హిట్టు (4)
17. సంక్రాంతి పండగప్పుడు ఈయన దహనమేగా చేసేది (3)
19. ఉప్మా దీంతోనే కదా చేస్తారు (2)
21. పాలకూర (3)
24. రాయిలాంటి మొరటు పిల్లగాడు (4)
26. పెళ్లి (4)
28. 'బాహుబలి'లో విలన్ శీర్షాసనమేసాడు (2)
29. 'పంచాయితీ' అలాగే వాడుకలో పైకి (3)
30. లఘువులు కాదు (2)
31. 'బురుగు' అలాగే తోకకట్ (2)
32. పొయ్యిలో కుక్కి మండించేది (2)
33. సూర్యుడే కవిలా ధ్వనించాడు (2)

నిర్వహణ: హుమయూన్ సంఘీర్

పదబంధం 132 - సమాధానాలు

1 అ	ర్థ	నా	రి	★	2 ప	★	3 ప	4 డ	5 తి
ర్థ	★	★	★	6 చ	ర	7 ణం	★	8 పే	ర
9 భా	10 గ	11 స్వా	12 మి	★	12A వ	ర	13 ము	★	గ
గం	★	14 తి	ర	15 నా	ళ్ళు	★	16 క	17 డ	లి
★	18 మ	★	19 ము	ప	★	20 సం	తూ	ర్	★
21 హి	సా	బ్	★	22 రా	రా	దూ	★	23 పొ	24 చ్
25 తో	క	★	26 రా	యి	★	27 క్	28 చు	★	హ
29 ప	లి	★	జ	★	30 నీ	★	31 న్ని	32 పి	★
దే	★	33 వి	హం	34 గం	★	35 కు	★	36 ర	37 సం
38 శం	ఖం	★	39 స	త	తం	★	40 స	ము	ద్రం

● అందరిలో మంచిని చూడటం నీ బలహీనత అయితే ఈ ప్రపంచంలో నీ అంత బలవంతులు వేరొకరు లేరు



గుండ్రంగా తిరిగే భూమి ఆగిపోతే...

● గుండ్రంగా తిరుగుతున్న భూమి సడన్‌గా ఆగిపోతే, సముద్రం నీరు గంటకు 16వందల కిలోమీటర్ల వేగంతో జెర్క్ అవుతాయట.

● ఎక్కువ ఐక్యూ ఉన్నవాళ్లకు బ్రెయిన్ యాక్టివిటీ కూడా ఎక్కువే! ఆ కారణంగా వీళ్లు డిప్రెషన్‌కు గురైతే ఆ ప్రభావం మిగతా వాళ్ల కంటే వీళ్లపై మూడు రెట్లు ఎక్కువ ఉంటుంది.

చిత్రకారుడే కాదు...

● మోనాలిసా బొమ్మను గీచింది లియోనార్డో డావిన్సీ. ఆయనకు ఆమె పెదవులను చిత్రించడానికే పదేళ్లు పట్టిందట. ఆయన ఒకే సమయంలో ఒక చేత్తో రాస్తూ, మరో చేత్తో బొమ్మలు గీసేవాడట. లియోనార్డో చిత్రకారుడే కాదు... ఆర్కిటెక్ట్ , సంగీతకారుడు, ఇంజనీర్, సైంటిస్ట్ కూడా. చిన్నప్పుడు డిస్‌లెక్సియా వ్యాధి బారిన పడటంతో అప్పుడప్పుడూ అక్షరాలు వెనక నుంచి ముందుకు రాస్తుండేవాడు.





మనుషుల ముఖాల్ని గుర్తుపెట్టుకుంటాయట!

● కాకులు మనుషుల ముఖాల్ని గుర్తుపెట్టుకోగలవు. ఎవరైనా నచ్చకపోతే వాళ్ల మీద పగ పెంచుకుంటాయి కూడా!

● మిన్నెసోటాలో మీ పుట్టినరోజు, పెళ్లి వేడుకనాడు యుద్ధ ట్యాంకుని నడిపే అనుమతి ఉంది. ఆ ట్యాంకుతో కార్లను తొక్కించినా నేరంగా పరిగణించరట.

అతి పెద్ద గ్రహం బృహస్పతి

● మిగిలిన అన్ని గ్రహాలూ కలిపితే ఎంత ఉంటాయో, అంతకంటే పెద్దగా ఉంటుంది బృహస్పతి!

● భూమికంటే సూర్యుడు మూడు లక్షల ముప్పై వేల 330 రెట్లు పెద్దవాడు.

● శనిగ్రహమ్మీద 800కిలోమీటర్ల స్పీడులో గాలులు వీస్తుంటాయట!

● అంతరిక్షంలో భూమ్యాకర్షణ శక్తి ఉండకపోవడంతో మనిషి ఏడవలేడు.



సముద్రంలో మునిగిపోయే దేశం?

ప్రపంచంలో 196 దేశాలున్నాయి. ఆ దేశాల గురించి ఎంతో కొంత తప్పకుండా తెలిసుంటుంది. కానీ తెలియని, తెలుసుకోవాల్సిన కొన్ని ఆసక్తికరమైన విషయాలు కూడా ఉంటాయి. అలాంటివి కొన్ని!

● ఎక్కువ టైమ్ జోన్లను కవర్ చేసే దేశం- ఫ్రాన్స్

● కొంతకాలానికి సముద్రంలోకి మునిగిపోబోయే దేశం -మాల్దీవ్స్

● ఎక్కువ బరువుగల మనుషులు ఉండే దేశం- నౌరూ

● ప్రతి మనిషికి 350 గొర్రెలున్న దేశం- పాల్‌కండ్ ఐలాండ్స్ (ఇంగ్లండ్)



● ఇరుగుపొరుగు వాళ్లని కలుసుకోలేని దేశం- మంగోలియా

● యుద్ధ ట్యాంకులు ఎక్కువగా ఉన్న దేశం- రష్యా

● ఎక్కువ విధానములున్న దేశం- ఇండియా

● ఎక్కువమంది ప్రజలు విదేశాల్లో ఉంటున్న ప్రాంతం -మాల్టా



● పూర్తిగా అడవుల్లో ఉన్న దేశం -సురినాం

● చెట్లే లేని దేశం -హైతీ

● పొలాలే లేని దేశం- సింగపూర్

● చదువుకున్నవాళ్లు ఎక్కువగా ఉన్న దేశం- కెనడా

● ఎక్కువ ఆక్సిజన్ ఉత్పత్తి చేసే దేశం- రష్యా

● జైళ్లలో ఎక్కువ మంది ఉన్న దేశం -అమెరికా

ఆటపాటల్లోనే కాదు...జీవితపు ఆటుపోటుల్లోనూ తోడుండేదే నిజమైన స్నేహం ●

వారఫలాలు




18-09-2016 నుంచి 24.09.2016 వరకు

- చిర్రావూరి అనంత్
సెల్. నెం. 9440055103



మేషం: (అశ్వని, భరణి, కృత్తిక 1. పా)

మీ ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. కొంత పని ఒత్తిడి మానసికమైన ఒత్తిళ్లు ఉన్నా ప్రసన్నంగా ఉండడానికి ప్రయత్నం చేయడం వలన పరిష్కారం లభిస్తుంది. ఇతరులకు మీరు అందించే సహకారం వలన లాభదాయకమైన ప్రతిఫలాన్ని పొందగలుగుతారు. విశేషమైన కార్యాలలో భాగస్వామ్యానికి అవకాశం ఉంటుంది. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో అనుకూలత లభిస్తుంది. "**అమందానంద కందళిత హృదయారవింద గోవింద**" అనే మంత్రం చేసుకోవడం మంచిది.



తుల: (చిత్త 3, 4 పా, స్వాతి, విశాఖ 1, 2, 3 పా)

ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాలకై ధనాన్ని వినియోగించే సూచనలున్నాయి. గురువుల సందేశాలు మార్గనిర్దేశాన్ని చేస్తాయి. సంతానోన్ముఖులైన వారికి ఆరోగ్యం సహకరిస్తుంది. **క్రీం అచ్యుతానంద గోవింద** అనే మంత్రం చేసుకోవడం మంచిది. **నమో దేవ్యై మహాదేవ్యై....గర్భ రక్షాం కురుష్వ నః**" అనే శ్లోకం చేసుకోవడంతో పాటుగా ప్రతిరోజు పెరుగు దానం చేసుకోవడం మంచిది. మీ ఆలోచనలు కొత్త మార్గాలను అన్వేషించడానికి, తగిన రీతిలో అభివృద్ధి చెందడానికి ఉపకరిస్తాయి.



వృషభం: (కృత్తిక 2,3,4పా, రోహిణి, మృగశిర 1,2 పా)

విశేషమైన ఆతిథ్యం లభించే అవకాశాలున్నాయి. వ్యవహారాలు అనుకూల ఫలితాలనిస్తాయి. వ్యాపారాభివృద్ధికి సూచనలున్నాయి. దీర్ఘకాలికమైన ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పెట్టుబడులకు సిద్ధపడడం మంచిది కాదు. మీ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించగలగడం కోసం ప్రయత్నం చేయడం మంచిది. ఇతరులపై భారం వేయడం వలన పనులలో ఆలస్యం జరిగే సూచనలున్నాయి. మీ పర్యవేక్షణ అవసరం. "**శ్రీరామ జయరామ జయ జయ రామ రామ**" అనే మంత్రం చేయడం మంచిది.



వృశ్చికం: (విశాఖ 4 పా, అనురాధ, జ్యేష్ఠ)

పనులు సానుకూలం అవుతున్నప్పటికీ ప్రయోజనాలు సిద్ధించడం ఆలస్యం కావచ్చు. ఇతరులకు సహకరించడం కోసం పనులలో విజయాలు సంతృప్తినిస్తాయి. కుటుంబ వ్యవహారాలలో ఘర్షణాత్మకత లేకుండా జాగ్రత్త తీసుకోవాలి. ఆహార విషయంలో దోషాలు రాకుండా జాగ్రత్తపడాలి. "**క్రీం అచ్యుతానంద గోవింద**" అనే మంత్రం చేసుకోవడం మంచిది. సాత్వికాహారానికి ప్రాధాన్యాన్నివ్వడం వలన ఆరోగ్యం సిద్ధిస్తుంది. విషయావగాహనతో చేసే పనులు సానుకూలమౌతాయి.



మిథునం: (మృగశిర3, 4 పా, ఆర్ద్ర, పునర్వసు1, 2, 3పా)

అభిప్రాయాలలో వైవిధ్యం అపార్థాలకు దారితీయవచ్చు. భావవ్యక్తీకరణ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. మీ కార్యనిర్వహణా దక్షత మరిన్ని బాధ్యతలను తీసుకురావచ్చు. ఇతరుల నుండి ఆశించిన సహకారం తగిన స్థాయిలో లభించకపోవచ్చు. శ్రమ అధికంగా ఉంటుంది. "**లక్ష్మీ వాణీ నిషేవితాయై నమః**" అనే మంత్రం చేసుకోవడం మంచిది. విషయాసక్తి వలన విద్యార్థులకు కొత్త విషయాలు తెలుసుకునే అవకాశం ఉంటుంది. గురువులతో ఏకాత్మ భావన చేయడం మంచిది.



ధనుస్సు: (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా)

పట్టుదలతో చేసే పనులు విజయాన్నిచ్చినా పంతం పనికిరాదు. పరిమితులను అనుసరించి ప్రవర్తించడం మంచిది. కోపోద్రేకాలకు లోనుకాకుండా ప్రవర్తించడం చాలా అవసరం. ఆధ్యాత్మిక సాధన ద్వారా ఆటంకాలను సులభంగా అధిగమించగలుగుతారు. ఉన్నతస్థాయి వ్యక్తుల, అధికారుల నుండి అనుకూలత పొందగలుగుతారు. వివాహ ప్రయత్నాలలో విజయావకాశాలు బాగున్నాయి. "**కళ్యాణరామ**" అనే మంత్రం చేసుకోవడం మంచిది.



కర్కాటకం: (పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

విందు, వినోదాలు, స్నేహితులతో ఇష్టాగోష్టి వంటి వాటి ప్రాధాన్యంతో గడిచే అవకాశాలున్నాయి. నూతన విషయాలపై విద్యార్థులు ఆసక్తి చూపిస్తారు. విశేషమైన కార్యక్రమాలలో పాల్గొనటానికి అవకాశాలున్నాయి. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడం వలన పనులలో విజయం సాధించడం సులభమౌతుంది. వ్యాపారస్తులు కొంత స్వప్రయోజనాలను విడిచిపెట్టడం మేలు. "**శ్రీ దత్త శరణం మమ**" అనే మంత్రం చేసుకోవడం మంచిది.



మకరం:(ఉత్తరాషాఢ2,3,4, శ్రవణం, ధనిష్ఠ1, 2పా)

అనవసర ఖర్చులను నియంత్రించుకోవడం అవసరం. సమాజంలో గుర్తించదగిన వ్యక్తిగా మార్పుకి అవకాశాలున్నాయి. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకునే ప్రయత్నం మంచిది. స్వలాభాపేక్ష నష్టానికి దారితీస్తుంది. వ్యాపారస్తులకు రావలసిన డబ్బు ఆలస్యం కావడం, చేతికందిన డబ్బు సద్వినియోగం కాకపోవడం వంటి వాటికి సూచనలున్నాయి. "**సుమంతో సుమంతో శ్రీకార్తవీర్యార్జునాయ నమః**" అనే మంత్రం చేసుకోవడం మంచిది.



సింహం: (మఖ, పుబ్బ, ఉత్తర 1 పా)

స్వలాభాపేక్షకు పరిమితులను పాటించడం మంచిది. రోగనిరోధకశక్తిని పెంపొందించుకునే ప్రయత్నం చేయడం మంచిది. ఘర్షణలకు దూరంగా ఉంటూ సామరస్యంగా వ్యవహరించడం వలన సమస్యలు ఇతరుల ప్రమేయంతో సద్దుమణిగే అవకాశం ఉంటుంది. గంభీరంగా ఉండడం వలన ప్రత్యర్థుల నుండి ఎదురయ్యే సమస్యల తీవ్రతను అదుపుచేయగలుగుతారు. "**దుర్గాయై నమః**" అనే మంత్రం చేసుకోవడం మంచిది.



కుంభం: (ధనిష్ఠ3,4, శతభిషం,పూర్వాభాద్ర 1,2,3 పా)

వ్యవహారాలలో అధికారుల అలసత్వం వలన ఆలస్యాలు జరగవచ్చు. ప్రభుత్వ సంబంధమైన విషయాలలో పనులు వాయిదా పడే సూచనలున్నాయి.సంస్థలలో అధికారులకి ఉద్యోగులకు మధ్య ప్రతికూలతలు ఏర్పడే సూచనలున్నాయి. "**శ్రీ రాజమాంతంగ్యై నమః**" అనే మంత్రం చేసుకోవడం మంచిది. చిన్నచిన్న అపార్థాలు పెద్ద సమస్యలు కాకముందే నివారించుకునే ప్రయత్నం మంచిది. గురువుల నుండి మార్గదర్శనం లభిస్తుంది.



కన్య: (ఉత్తర 2,3,4 పా, హస్త, చిత్త 1,2 పా)

మీ ఆలోచనలు పలువురికి ఉపకరించవచ్చు. ఇతరులకు సహకరించే మీ దృక్పథం ప్రశంసించబడే అవకాశాలున్నాయి. అధికారవర్గంలోని వారి నుండి వచ్చే ఆదేశాలు మీకు శ్రమను అధికం చేయవచ్చు. ఇతరులు ఆశించకుండా సలహాలు ఇవ్వడం వలన వ్యక్తులు దూరమవుతారు. కుటుంబంలో స్త్రీజన సహకారం మీకు అనుకూలించడం వలన ప్రయోజనాలను సాధించుకోగలుగుతారు. "**సదాశివకుటుంబిన్యై నమః**" అనే మంత్రం చదువుకోండి.



మీనం: (పూర్వాభాద్ర 4 పా, ఉత్తరాభాద్ర, రేవతి)

విద్యయందు మీకున్న ఆసక్తికి తగిన గుర్తింపు ప్రోత్సాహం లభిస్తుంది. కార్యసాధనకు కావలసిన ధనాన్ని పొందడానికి అవకాశాలున్నాయి. "**జనని కనకవృష్టి దక్షిణాంతేర్పయామి**"అనే మంత్రం చేసుకోవడం ద్వారా సంపద అనుభవయోగ్యమౌతుంది.ఇతరులకు సహకరించే లక్షణం ప్రశంసలను అందుకుంటుంది. ప్రభుత్వాధికారులు లేదా అనుబంధ వ్యక్తులతో పరిచయాలు ఏర్పడే సూచనలున్నాయి. ఆడంబరాల ఖర్చు తగ్గించండి

సమస్యలకు హేతువు స్లాబ్ కింద సంపు



చివుకుల రాఘవేంద్ర శర్మ

ప్రశ్న : గురువుగారు! మా ఇంటికి నీటి సంపు స్లాబ్ కిందనే ఉన్నది. అలా ఉండవచ్చునా? మేము ఈ ఇల్లు రెండు సంవత్సరాల క్రితం కొనుగోలు చేసాం. కానీ ఇక్కడకు వచ్చిన దగ్గర నుండి అన్నీ సమస్యలే. పరిష్కారం తెలుపగలరు?

- గీతిరెడ్డి (అనంతపూర్)

జవాబు: స్లాబ్ క్రిందనే నీటి సంపు ఉండటం దోషం అవుతుంది. దీనివలన అనారోగ్య సమస్యలు, ఆర్థికంగా అలాగే ప్రతి పనీ వాయిదా పడుతూ అభివృద్ధి అనేది కుంటుపడుతుంది. మీకు ఖాళీ స్థలం ఉన్నట్లయితే స్లాబ్ కిందకు రాకుండా నీటి సంపును ఏర్పాటు చేసుకోండి. దీనివలన మీకు అంతా మంచి జరుగుతుంది.

మానసిక అశాంతికి ఇల్లే కారణమా?

ప్రశ్న : మేము ఇటీవల ఒక ఇంటిని కొనుగోలు చేసిన దగ్గర నుండి ఆర్థిక సమస్యలు ఎక్కువగా వస్తున్నాయి. అలాగే మానసికంగా అశాంతి కూడా ఉన్నది. దీనికి మా ఇల్లే కారణం అవుతుంది?

- కల్పన (ఒంగోలు)

జవాబు: మీ ఇంటికి నైరుతీ దోషాలు వలన ఆర్థిక పరమైన సమస్యలు కలుగుతాయి. అలాగే అనారోగ్య సమస్యలు కూడా ఉంటాయి. కావున ఆ నైరుతి దోష నివారణ చేసుకోండి. మీ ఇంటికి నైరుతిలో మెట్ల కింద టాయిలెట్స్ ఉన్నాయి. అలా ఉండకూడదు. వాటిని తీసివేయండి. శుభం.

వీధిపోటు నివారణ ఎలా?

ప్రశ్న : మా ఇంటికి తూర్పు ఆగ్నేయంలో వీధిపోటు ఉన్నది? దానికి ఎదురుగా ఎవరో చెబితే పెద్ద గోడ నిర్మాణం చేయవచ్చా? అలా గోడ ఏర్పాటు చేసినా కానీ ఎటువంటి ప్రయోజనం లేదు. ఇంకా సమస్యలు ఎక్కువయ్యాయి? దీనికి శాశ్వత పరిష్కారం ఉందా? తెలుపగలరు?

- రంగారావు (గుత్తి)

జవాబు: తూర్పు ఆగ్నేయ వీధిపోటు చెడు వీధిపోటు దీనివలన ఆడవారికి సమస్యలు వస్తాయి. చాలామంది చేస్తున్న తప్పు ఎవరో చెప్పారు అని మరొక పెద్దగోడను నిర్మిస్తున్నారు. ఇలా వీధికి ఎదురుగా నిర్మాణం చేపట్టడం వలన మీ సమస్యలు తీరవు. దీనికి సంబంధించి ''వీధిపోటు నివారణ'' యంత్రం ఉంటుంది. అది ప్రతిష్టించుకోండి మీ సమస్యలు తగ్గుముఖం పడతాయి. శుభం.

సమస్యలకు పరిష్కారమేమిటి?

ప్రశ్న : మేము ప్రభుత్వం వారు ఇచ్చిన ఇంటిలో నివసిస్తున్నాం. మేము ఈ ఇంటికి వచ్చిన దగ్గర నుండి అనుకోకుండా ఏదో ఒక సమస్య మావెన్నంటి ఉంటున్నది. ఆర్థికంగా, అనారోగ్య సమస్యలు, వీటికి తోడు పిల్లలతో కూడా చాలా సమస్యలు వస్తున్నాయి. దీనికి మేము నివసిస్తున్న ఇల్లు కారణం అవుతున్నదా? ఇంటి ప్లాన్ పరిశీలించి నివారణ మార్గాలు తెలుపగలరు? మార్పులు చేయాలి అంటే ప్రభుత్వం వారివి కాబట్టి వీలు కాదు. పరిష్కారం తెలుపగలరు.

- గంగాధరరావు (మంచిర్యాల)

జవాబు: మీరు పంపిన ప్లాన్ పరిశీలించిన తరువాత ఆ ఇంట్లో అనేక లోపాలు కనబడ్డాయి. ఎక్కువగా ఈ వాస్తు దోషాలు ప్రభుత్వం వారు ఇచ్చే ఇళ్లల్లోనే కనబడతాయి. ముందుగా నైరుతి గల టాయిలెట్స్‌ని తీసివేయాలి. అలాగే ఈశాన్యంలో గల మెట్లు, వంటగది కూడా ఈశాన్యంలోనే ఉండటం దీని తర్వాత ఇంటికి సింహద్వారం తూర్పు ఆగ్నేయంలో ఉండటం కూడా చాలా పెద్దదోషం. ఇన్ని లోపాలు ఉండటం. అలాగే మిగిలిన ఇళ్ల స్లాబ్ కూడా మీ ఇంటి స్లాబ్‌తో కలిసి ఉండటం కూడా చాలా పెద్ద దోషం అవుతుంది. కొన్ని మార్పులకు సాధ్యం అవుతాయి. మరి కొన్ని మార్పులకు సాధ్యం కాదు. కనుక వాటికి ప్రత్యామ్నాయ పద్ధతులు ద్వారానే సాధ్యం అవుతుంది. కనుక మీరు ఒకసారి సంప్రదించండి. శుభం భూయాత్.

పడమరలో బోర్?

ప్రశ్న : మా ఇంట్లో బోర్ ఈశాన్యంలో వేసిన కొన్ని రోజుల తర్వాత నీళ్లు రావడం లేదు అని ఇంకొక బోర్ పడమరలో వేయించాం. కానీ అలా ఉండకూడదు అని చాలా మంది అంటున్నారు. అది నిజమేనా? అలా ఉంటే ఏమైనా దోషాలు కలుగుతాయా?

- అఖిల (తెనాలి)

జవాబు: బోర్ అనేది పడమరలో ఉండకూడదు. దీనివలన ఆర్థికంగా, అనారోగ్య సమస్యలు, వ్యాపారంలో నష్టాలు ఉంటాయి. ఈ దోష నివారణ కోసం ఒకసారి సంప్రదించండి. శుభం.

పడమరలో స్థలాన్ని కలుపుకోవచ్చా?

ప్రశ్న : గురువుగారు!మా ఇంటికి పడమరలో గల స్థలాన్ని కొనాలి అనుకొంటున్నాం. అలా కొనుగోలు చేయవచ్చా? కొనుగోలు చేస్తే ఏమైనా దోషమా?

- రాజరాజేశ్వరి (బొబ్బిలి)

జవాబు: ఇంటికి పడమర/దక్షిణంలో గల స్థలాలను కొనుగోలు చేయకూడదు. ఒకవేళ కొనుగోలు చేసినట్లయితే రెండు స్థలాలను కలుపుకోకుండా ఏ స్థలానికి ఆ స్థలంలో ఇంటినిర్మాణం చేసుకోవడం చాలా ఉత్తమం.

నైసర్గిక వాస్తు దోషం?

ప్రశ్న : శర్మ గారు! మా ఇంటికి పడమరలో గల వాళ్ల ఇల్లు చాలా లోతుగా ఉంటుంది. అలా ఉండవచ్చా? ఏమైనా దోషమా!

- రమణారెడ్డి (అనకాపల్లి)

జవాబు: పడమరలో లోతుగా ఉండటం వలన అనారోగ్య సమస్యలతో సతమతమవుతాయి. అలాగే డాక్టర్ దగ్గరకు వెళ్లగా కూడా మీకు గల జబ్బు ఏమిటో కనుక్కోలేకపోతారు. ఇది 'నైసర్గిక వాస్తు' క్రిందికి వస్తుంది కాబట్టి దీనికి పరిష్కారం యంత్రాల ద్వారానే సాధ్యం అవుతుంది. శుభం.

•


వాస్తుశిఖామణి, వాస్తురత్న **చివుకుల రాఘవేంద్ర శర్మ**
ప్లాట్.నెం. 63, రోడ్ నెం.1, , టి. నగర్
చెన్నై షాపింగ్‌మాల్‌కి ఎదురుగా , డా. ఎ.ఎస్.రావ్ నగర్,
సికింద్రాబాద్- 062
సెల్.నెం. 9642706128, 9291805128,
ఇమెయిల్: sampadhavasthu@gmail.com

మీ ఆలోచనలను అదుపులో ఉంచి మీకు మీరే యజమానులై మార్గదర్శకులుగా మెలగండి •

తెలంగాణ రుబాయీలు

మనుగడంతా సాగరంలో ప్రయాణం
ఉప్పునీరూ, తుప్పు పడవన ప్రయాణం
అటు తీరమేదీ ఉండబోనీ అగాథం
మునక ఉందని తెలిసి కూడా ప్రయాణం

కనిపించే గాలివి నీవు
వినిపించే వెలుగువు నీవు
దశాబ్దాల తపఃఫలంగా
నడిచొచ్చిన కలవే నీవు



మరాఠాలో జన్మించిన తెలుగునదీ వందనం
మా బీళ్లను తడిపినావు మాతల్లీ వందనం
నువ్వు నడిస్తే నందనమే రూపు గట్టుకుంటుంది
జీవులపై నీ ప్రేమే నాగార్జున సాగరం

పరుగు పరుగున వస్తావు; పచ్చికలను తెస్తావు
గళగళ ప్రవహిస్తావు; ధాన్యరాసులిస్తావు
పుష్కరమను పేరు నిన్ను కలుషితే చేసినాం
అయినా మా తల్లి! మమ్ము పునీతుల్ని చేసావు

'ప్రాంత'మ్మను దారిద్ర్యం లేని నదీమాత
భాష అను పట్టింపులు లేనిది జలమాత
ప్రకృతిలో స్వచ్ఛతకు ఆమే ఒక సంకేతం
మనుషులకే కాదు సకల జీవరాశికీ దాత

- ఏనుగు నరసింహారెడ్డి
సెల్.నెం.9849904230

మహోన్నత లక్ష్యం



నేస్తమా!
సృష్టి ప్రసవించినపుడు
సమస్య శిశువుతో పాటు
ఉమ్మనీటి సమాధానం పుట్టింది
ప్రతీ దారిద్ర్య విషానికి
విరుగుడు కషాయం ఉంది.
ధీరోధాత్తా!
నీలో పుష్పించే ఉత్పత్తి వనరులు
విశృంఖలశ్రమశక్తి వినియోగంతో
ఆర్థిక దరిద్రాన్ని తరిమే
కలియుగ కుబేరుడివి.
స్నేహితుడా!
నీలో పారిశుద్ధ్య పోషకాహారాలు
అనేకానేక అవగాహనాచరణలతో
ఆరోగ్య దరిద్రాన్ని తరిమే
స్వస్థ సురక్షకునివి.
నెచ్చెలీ!
నీలో నివురుగప్పిన అక్షరాగ్ని
నిరంతర అభ్యసన సాధనతో
అక్షర దరిద్రాన్ని తరిమే
బహుముఖ ప్రజ్ఞాశాలివి.
ఆజానుబావా!
నీలో నిరహంకార నిర్మలత్వం
అనంత విశ్వశాంతి పరివ్యాప్తితో
ఆధ్యాత్మిక దరిద్రాన్ని తరిమే
జ్ఞాన ప్రబోధకుడివి.
భజరంగభళీ!
నీలో అపార నైపుణ్య సృజనదీప్తి
నీలాకాశానికినిచ్చెనేసి అతికించిన
తళుకుల ధృవతారలా ప్రకాశిస్తూ
ఉద్యోగ దరిద్రాన్ని తరిమే
విశ్వ విజేతవి.
బాహుబలీ!
నీలో అమోఘ సేవా తపన
కొమ్మ రెమ్మలకు
వేలాడే కుసుమఫలాలు
ఆర్తులకందించే
మహా మార్గదర్శివి.
సేవకుడా!
ఈ అద్భుత విశ్వంలో
తనువు తాత్కాలికం సేవే శాశ్వతం.

- నాశబోయిన నరసింహ,
సెల్ నెం. 9542236764

అలా అనుకోలేదు!



పక్షిలా వాలాలనుకున్నా
నీవు వృక్షమై ఆశ్రమిస్తావనుకోలేదు
మబ్బునై ఉరమాలనుకున్నా
చినుకై తడిపేస్తావనుకోలేదు
అలనై ఉరకాలనుకున్నా
తీరమై చేయందిస్తావనుకోలేదు
పవనమై వీయాలనుకున్నా
ఊపిరై శ్వాసనందిస్తావనుకోలేదు
వెన్నెలై కురవాలనుకున్నా
వెలుగై నింపేస్తావనుకోలేదు
నదినై ప్రవహించాలనుకున్నా
సంద్రమై హృదయద్వారం తెరుస్తావనుకోలేదు
చిగురునై ఊగాలనుకున్నా
పువ్వువై సుమగంధాల్ని వెదజల్లుతావనుకోలేదు
ఊహలు వాకిళ్లలో ముగ్గులు వేయకముందే
ముచ్చట దృశ్యాల్ని ఒంపుతూ
తడి తడి జీవితాల్ని పరుస్తావనుకోలేదు


-గవిడి శ్రీనివాస్
సెల్ నెం. 08722784768

భగ్నోదయం



హర్షధ్వనులతో దగ్ధమైన నా హృదయం
చితిమంటల చిరునిప్పురవ్వల సవ్వడి నవ్వులు
చిగురాకుల చప్పుళ్లలో
ఓ చిన్న స్వప్నం...!
వెదురు పందిళ్లలో, రెళ్ళు దిబ్బళ్ళలో
రణరంగ ధ్వనులతో
దగ్ధమైన హృదయంతో
వేడిపుట్టే చెకుముకి ముక్కలా
నిప్పురవ్వల, అగ్నిజ్వాలల
కిరణాల రాగాలలో రాత్రి మబ్బుల్లో
రాలిపోతున్న వెన్నెల వెలుగులో
నా చెలిమోము ముందుకై వస్తాను
నా చెలి చెంతకై వస్తాను
మరల...మరల
నా చెలి పెదవుల చెంతకై....వస్తాను
తిరిగి వస్తాను...మరల వస్తాను
ఉదయం...
సూర్యుడునై వస్తాను

-తంగిరాల సోని
సెల్ నెం.9676609234



సకల కవితా ప్రక్రియల సమాహారం

మహాకవి శేషేంద్రశర్మగారి 1994లో వచ్చిన జనవంశమ్ ఆధునిక మహాభారతము అనుబంధ కావ్యాన్ని ప్రముఖ చలనచిత్ర దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ధర్మకర్తగా రెండవ పునర్ముద్రణ సమర్పిస్తున్నారు. శేషేంద్రగారిపై త్రివిక్రమ్‌కున్న అపారమైన అభిమానానికిది నిదర్శనం.

పూర్వకాలంలో ప్రతి ఇతిహాసానికి ఒక అనుబంధ కావ్యం ఉండేదని, వాల్మీకి రామాయణానికి ఉత్తరకాండ, వ్యాసమహాభారతానికి హరివంశం, హోమర్ విరచిత ఇలిమడ్ ఇతిహాసానికి ఆడిస్సీ అనుబంధ కావ్యాల్లాగా ''ఇతిహాస కావ్య రచనా ప్రక్రియానుసారంగా ఆధునిక మహాభారతానికి అనుబంధ కావ్యంగా ఈ జనవంశమ్ వచ్చింది'' అని ప్రకాశకీయం (పుట.31) స్పష్టం చేస్తోంది.

జనవంశమ్ (కావ్యకృతి)
శేషేంద్ర శర్మ
పేజీలు: 272,వెల : రూ.450/-
ప్రతులకు: ప్రముఖ పుస్తక కేంద్రాలలో

ఆధునిక మహాభారతము శేషేంద్ర వచన కవితా సంకలనాల పుష్పగుచ్చం. కానీ అనుబంధ కావ్యమైన ఈ జనవంశమ్‌లో ఛందోబద్ధ పద్యం, గేయం, గీతం, వచన కవిత, మినీ కవిత, శేషేంద్ర సృజించిన చమత్కారిక- అన్ని కవితా రూపాలూ ఉన్నాయి. అవి కవితా ప్రక్రి యల పుష్పగుచ్చం. ధనికుల మీద క్రోధం పెల్లుబికే ఋతుఘోష, చంపూవినోదిని ఛందోబద్ధ పద్యాలు, సమాజంలో వైషమ్యాలపై వెటకారం చేసే గేయాలు, చమత్కారికలు పాఠకుడిని ఆలోచనా సంద్రంలో పడేస్తాయి. అంగారతరంగాలు ముంచెత్తుతాయి. ''రచిత అక్షరం కంటే రాయే అతిశ్రేష్ఠము. సగటు మనిషి గతి చూస్తే ఇదే మనకు స్పష్టము''

''నగరం చంబల్‌వ్యాలీ, గాయం దేశానికి కూలీ'' వంటి ఖండికలు ఈనాటి సామాజిక వ్యవస్థను తీవ్రంగా ఖండిస్తున్నాయి. శేషేంద్రలోని దార్శనిక పార్శ్వం ఎంతో నిగూఢమైంది. కాలం గురించి రాస్తూ ఒక కొమ్మ గురించి ఇలా అంటారు ''అది నగ్నరేఖేగానీ కాలం అందులో ప్రవహిస్తోంది రాగితీగలో విద్యుత్తులా''

''బాధల్లో మునుగుతాను సంతోషాల్లో ఉదయిస్తాను నేను మానవ సూర్యుణ్ణి''-

ఇటీవలే ఆధునిక మహాభారతము కవిసేనమేనిఫెస్టో వెలువడ్డాయి. ఇప్పుడు జనవంశమ్ కూడా వచ్చింది. ''అక్షరాల శక్తిముందు ఆయుధాలు ఎందుకు'' అన్న శేషేంద్ర సాహిత్యం మొత్తం మనముందుంది. సాహితీవేత్తలకు కవితాభిమానులకు ఇది సువర్ణావకాశం. డా. అద్దంకి శ్రీనివాస్ మాటల్లో చెప్పాలంటే ''శేషేంద్ర మనకు కావ్యేతిహాసం లేనిలోటు తీర్చారు. శేషేంద్ర దేశ పౌరుని ఆత్మకథా ఆ దేశ చరిత్ర అని నిరూపించిన దార్శనికుడు. మనిషితత్త్వాన్ని కవిత్వ తత్త్వంగా మలిచిన మహాకవి.

- వసంత



పాత్రికేయ వృత్తి ఉద్యోగంగా మారిందా?


ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఆంధ్ర సారస్వత పరిషత్తుగాని, రాష్ట్రవిభజన తరువాత తెలంగాణ సారస్వత పరిషత్తుగా ఎన్నో విలువైన గ్రంథాలను ప్రచురిస్తూ వస్తున్నది. ఈ గ్రంథాలలో వస్తు వైవిధ్యంతో తన విలక్షతను చాటుకుంటూ వస్తున్నది. ఇప్పుడు తెలంగాణ సారస్వత పరిషత్తు డా॥సి.నారాయణరెడ్డి ప్రధాన సంపాదకులుగా, డా॥జె.చెన్నయ్య సంపాదకులుగా ''తెలుగు పత్రికలు, ప్రసార మాధ్యమాల భాషా స్వరూపం'' అనే గ్రంథాన్ని వెలువరించింది. ఇందులో పత్రికలో ప్రారంభంలో భాష ఎలా ఉండేది, నేడు ఎలా ఉన్నది, ఎలక్ట్రానిక్ మీడియాలలో ఎలా ఉంటున్నది, ఎలా ఉండాలి వంటి అనేక విషయాలు కనిపిస్తాయి. పాత్రికేయులు అంటే ఏమిటి, వారి పాత్ర ఏమిటి ఎలా ఉండాలి, ఇప్పుడెలా ఉందనేది ఈ గ్రంథంలో చూడవచ్చు. లబ్ద ప్రతిష్టులైన 29 మంది తన వ్యాసాలను ఈ గ్రంథానికందించారు. దాదాపు అందరూ మీడియారంగంతో అనుబంధమున్నవారే. అందువల్ల ఈ గ్రంథం ఒక గొప్ప గ్రంథంగా రూపుదిద్దుకుంది. తెలుగు భాష నాశనం అవుతుందని గుండెలు బాదుకునే కంటే మంచి భాష రాసే వారిని, ప్రోత్సహించడానికి, సవ్యంగా రాయని వారిని మందలించడానికి ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకుంటే మంచిదంటారు కె.రామచంద్రమూర్తి తన వ్యాసంలో, తెలుగు నాటి గ్రాంథిక, వ్యావహారిక భాషా రీతులను దాటుకొని చాలా ముందుకొచ్చామంటారు గోవిందరాజు చక్రధర్, జర్నలిస్టులు ఎలా రాయాలో సూచిస్తారు కె.ఎల్.రెడ్డి. 'ఆంధ్ర ప్రభ' తెలుగు పత్రికా రచన ఆధునీకరణ దిశకు వేదికగా మారిందని, ఆ పత్రిక 1938 ఆగస్టు 15 సోమవారం మద్రాసులో ప్రారంభమైనదని తెలుపుతారు డా॥జె.చెన్నయ్య. పత్రికల తొలిదశ నుండి నేటి వరకు వచ్చిన పరిణామ క్రమాన్ని జెన్నయ్య వివరించారు. డి. వెంకట రామయ్య, టి. ఉడయవర్లు, డా॥ఆర్. అనంతపద్మనాభరావు, దోర్బల బాలశేఖర శర్మ, తోట భావనారాయణ, ఆర్.దిలీప్‌రెడ్డి, రెంటాల జయదేవ్, టి. చంద్రశేఖరరెడ్డి, పార్వతీశ్వరశర్మ, బండారు శ్రీనివాసరావు, అమిర్నేని హరికృష్ణ పి. గోపినాథ్ రాథోడ్, కొలకలూరి శ్రీధర్ ఇలా ఇందులో ఉన్న 29మంది తమ తమ వ్యాసాల్లో ఎన్నో విలువైన విషయాలను అందించారు. నేటి జర్నలిస్టులు, కాబోయే జర్నలిస్టులు, వ్యాసకర్తలు, విద్యార్థులు అందరూ చదవవలసిన గ్రంథమిది.

తెలుగు పత్రికలు,
ప్రసార మాధ్యమాల భాషా స్వరూపం
తెలంగాణ సారస్వత పరిషత్తు
వెల: రూ.100/-, పేజీలు: 240
ప్రతులకు: తెలంగాణ సారస్వత పరిషత్తు తిలక్‌రోడ్, హైదరాబాద్
ఫోన్ నెం. 040-24753724

- నియోగి
సెల్.నెం.9553097319




అందుకున్నాం...




వెన్ను విరిగిన కంకులు
డా॥ మక్కెన శ్రీను
పేజీలు:50, వెల: రూ. 60/-
ప్రతులకు: డా॥మక్కెన శ్రీను, టిఎఫ్3, బొడ్డపాటి మాన్షన్, ఇఎస్ఐ బస్‌స్టాప్ దగ్గర, గుణదల, విజయవాడ- 520 004
సెల్ నెం. 9885219712




ప్రాచీన బోయముత్తురాజులు మూలాలు-సంస్థానముల చరిత్ర
భీమనాథుని శ్రీనివాస్
(సాయి సిద్ధార్థ)
పేజీలు:312, వెల: రూ.175/-
ప్రతులకు
సెల్ నెం. 8297594166



అమెరి'కలకలం' కథలూ కమామీషులూ
వంగూరి చిట్టెన్‌రాజు
పేజీలు: 190, వెల: రూ.50/-
ప్రతులకు: జ్యోతి వలబోజు
సెల్ నెం. 8096310140



నీలివర్ణ నగరమిదే!



ప్రపంచంలో ప్రతి ఒక్కరూ తమ ఇంటిని తమకు నచ్చిన కలర్‌తో పెయింటింగ్ చేసుకుంటారు. ఎక్కడా కూడా రెండు ఇళ్ల కలర్ ఒకేలా ఉండదు. కాని ఈ నగరాన్ని చూస్తే మీరు ఆశ్చర్యపోవలసిందే. ఎందుకంటే ఈ నగరంలో ప్రతి ఇల్లూ బ్లూకలర్‌తోనే పెయింట్ చేసి ఉంటుంది. మొరాకోలోని చెఫ్‌చౌహెన్ అనే ఈ నగరాన్ని బ్లూనగరంగా పిలుస్తారు. ఎందుకంటే ఈ నగరంలో ఇళ్లన్నీ బ్లూకలర్‌లోనే ఉంటాయి. వింతేమిటంటే డస్ట్‌బిన్లు కూడా బ్లూకలర్‌లోనే ఉంటాయట. 15వశతాబ్దంలో అప్పటి రాజైన జాస్‌ఫ్లెడ్ స్పెయిన్ బ్లూని పవిత్రరంగుగా భావించి అన్నిటిని బ్లూకలర్‌తోనే పెయింటింగ్ చేసేవాడట. అప్పటి నుండి ఆ పద్ధతినే అక్కడి ప్రజలు ఆచరిస్తూ వస్తున్నారు. ఇంటిని బ్లూకలర్‌తో పెయింట్ చేయడం వల్ల స్వర్గంగా భావిస్తారు.





ది.వి 28-03-2017 మంగళవారము రోజుననే సరి అయిన హేమలంబి నామ సంవత్సర ఉగాది. అదే రోజు ఉగాది పండుగ

కల్యాది 5117, శాలివాహన శకం 1938, శ్రీ దుర్ముఖి నామ సం॥ పౌష్య శు॥ తదియ ఆదివారం నుండి మాఘ శు॥ చవితి మంగళవారం వరకు.

2017
జనవరి JANUARY

సూచన : ఇందులోని గంటలు తిథి నక్షత్రముల యొక్క అంత్యములను, వర్జ్యము యొక్క ఆద్యంతములను తెలుపును. రాహు కాలము, వార దుర్ముహూర్తము, యమగండ కాలము ఉ॥ 6-00 గ॥లకు సూర్యోదయముగా గుర్తించి రాయడం జరిగినది. ఇతర వివరములకు సిద్ధాన్తి గారిని ఫోన్‌ద్వారా సంప్రదించగలరు.

పఞ్చాఙ్గ కర్త : **బ్రహ్మశ్రీ "దైవజ్ఞ" యల్. సుబ్రహ్మణ్య సిద్ధాన్తి,** కంచిపీఠ ఆస్థాన సిద్ధాంతి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆగమ సలహాదారులు. సెల్ :9963732303

ఆది రాహు సా.4-30-6-00 యమ మ.12-00-1-30 దు.సా.4-24ను 5-12కు **SUN**	శు॥ **1** **తదియ మ. 03-33** శ్రవణం సా. 4-01 వ.రా. 8-10 ల 9-49 వ.	శు॥ **8** **దశమి ఉ. 07-52** ఉపరి ఏకాదశి రా.తె. 5-03 భరణి మ. 12-27 వ.రా. 11-22 ల 12-49 వ.	బ॥ **15** **తదియ ఉ. 11-39** మఖ రా. 10-44 వ.ఉ. 10-49 ల 12-25 వ.	బ॥ **22** **దశమి రా. 09-59** విశాఖ ఉ. 11-03 వ.మ. 3-32 ల 5-20 వ.	శు॥ **29** **విదియ రా.తె. 05-25** ధనిష్ఠ రా. 11-03 వ.రా.తె. 6-16 లగాయిత్తు.
సోమ రాహు ఉ.7-30-9-00 యమ ఉ.10-30-12-00 దు.మ.12-24ను 1-12 కు దు.మ.2-48ను 3-36 కు **MON**	శు॥ **2** **చవితి మ. 03-50** ధనిష్ఠ సా. 4-52 వ.రా. 12-11 ల 1-49 వ.	శు॥ **9** **ద్వాదశి రా. 02-00** కృత్తిక ఉ. 10-17 వ.రా. 12-43 ల 2-09 వ.	బ॥ **16** **చవితి ఉ. 11-15** పుబ్బ రా. 11-18 వ.ఉ. 6-55 ల 8-33 వ.	బ॥ **23** **ఏకాదశి రా. 12-21** అనూరాధ మ. 1-57 వ.రా. 8-09 ల 9-56 వ.	శు॥ **30** **తదియ రా.తె. 04-43** శతతార రా. 11-05 శే.వ.ఉ. 7-52 వ. పునఃవ.రా.తె.5-23లగాయిత్తు.
మంగళ రాహు మ.3-00-4-30 యమ ఉ.9-00-10-30 దు.ఉ.8-24ను 9-12కు దు.రా.10-48ను 11-36కు **TUE**	శు॥ **3** **పంచమి మ. 03-42** శతతార సా. 5-17 వ.రా. 11-41 ల 1-16 వ.	శు॥ **10** **త్రయోదశి రా. 10-54** రోహిణి ఉ. 7-56 మృగశిర రా.తె. 5-33 వ.మ. 12-58 ల 2-25 వ.	బ॥ **17** **పంచమి ఉ. 11-39** ఉత్తర రా. 12-38 వ.ఉ. 6-54 ల 8-55 వ.	బ॥ **24** **ద్వాదశి రా. 02-22** జ్యేష్ఠ సా. 4-33 వర్జ్యం లేదు.	శు॥ **31** **చవితి రా.తె. 03-41** పూర్వాభాద్ర రా. 10-45 శే.వ.ఉ. 6-58 వ.
బుధ రాహు మ.12-00-1-30 యమ ఉ.7-30-9-00 దు.ఉ.11-36ను 12-24కు **WED**	శు॥ **4** **షష్ఠి మ. 03-06** పూర్వాభాద్ర సా. 5-15 వ.రా. 2-39 ల 4-13 వ.	శు॥ **11** **చతుర్దశి రా. 07-51** ఆర్ద్రా రా.తె. 3-17 వ.మ. 1-09 ల 2-36 వ.	బ॥ **18** **షష్ఠి మ. 12-48** హస్త రా. 2-38 వ.ఉ. 9-44 ల 11-28 వ.	బ॥ **25** **త్రయోదశి రా.తె. 3-56** మూల సా. 6-47 వ.సా. 5-02 ల 6-47 వ. పునఃవ.రా.తె. 5-05 ల 6-48 వ.	
గురు రాహు మ.1-30-3-00 యమ ఉ.6-00-7-30 దు.ఉ.10-00ను 10-48 కుదు.మ.2-48ను 3-36 కు **THU**	శు॥ **5** **సప్తమి మ. 02-00** ఉత్తరాభాద్ర సా. 4-45 వ.రా.తె. 4-15 ల 5-47 వ.	○ శు॥ **12** **పౌర్ణిమ సా. 05-03** పునర్వసు రా. 1-20 వ.మ. 2-19 ల 3-47 వ.	బ॥ **19** **సప్తమి మ. 02-37** చిత్త రా.తె. 5-11 వ.ఉ. 11-29 ల 1-15 వ.	బ॥ **26** **చతుర్దశి రా.తె. 5-01** పూర్వాషాఢ రా. 8-32 వ.రా.తె. 4-58 ల 6-39	
శుక్ర రాహుఉ.10-30-12-00 యమ మ.3-00-4-30 దు.ఉ.8-24ను 9-12 కు దు.మ.12-24ను 1-12 కు **FRI**	శు॥ **6** **అష్టమి మ. 12-25** రేవతి మ. 3-45 వర్జ్యం లేదు.	బ॥ **13** **పాడ్యమి మ. 02-40** పుష్యమి రా. 11-50 వ.ఉ. 8-50 ల 10-20 వ.	బ॥ **20** **అష్టమి సా. 04-54** స్వాతి పూర్తి (24గం॥) వ.ఉ. 11-27 ల 1-15 వ.	● బ॥ **27** **అమావాస్య రా.తె. 5-36** ఉత్తరాషాఢ రా. 9-50 వ.రా. 1-58 ల 3-37 వ.	
శని రాహు ఉ.9-00-10-30 యమ మ.1-30-3-00 దు.ఉ.6-00ను 7-36కు **SAT**	శు॥ **7** **నవమి ఉ. 10-21** అశ్విని మ. 2-18 వ.ఉ. 10-33 ల 12-03వ. పునఃవ.రా.11-10ల12-38వ.	బ॥ **14** **విదియ మ. 12-49** ఆశ్రేష రా. 10-55 వ.మ. 12-09 ల 1-41 వ.	బ॥ **21** **నవమి రా. 07-26** స్వాతి ఉ. 8-04 వ.మ. 2-22 ల 4-10 వ.	మాఘ శు॥ **28** **పాడ్యమి రా.తె. 5-43** శ్రవణం రా. 10-39 వ.రా.తె. 2-43 ల 4-21	

ముఖ్య దినములు

1. ఆంగ్లవత్సరాది
3. షష్ఠ్యోపవాసం
8. రైవత మన్వాది
కృత్తికోపవాసం,
త్రిపుష్కరం
స్మార్తానాం **ముక్కోటి** ఏకాదశి
9. మధ్వ వైష్ణవానాం **ముక్కోటి** ఏకాదశి
10. భౌమ ప్రదోష వ్రతం
12. గురుపుష్యయోగం
వివేకానంద జయన్తి
13. భోగి పండుగ
14. మకర సంక్రమణం
ఉ॥07-39 ని॥లకు
సంక్రాన్తి పండుగ
ఉత్తరాయణం ప్రారంభం
15. కనుమ పండుగ
సంకష్టహర చతుర్థి
16. త్యాగరాజస్వామి ఆరాధన
23. సర్వేషాం ఏకాదశి
సుభాష్ చంద్రబోస్ జయని
25. ప్రదోష వ్రతం
26. గణతంత్ర్య దినోత్సవం
మాస శివరాత్రి
30. గాంధీ వర్ధంతి

పఞ్చాఙ్గ కర్త :
బ్రహ్మశ్రీ "దైవజ్ఞ" సుబ్రహ్మణ్య సిద్ధాన్తి,
కంచిపీఠ ఆస్థాన సిద్ధాంతి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆగమ సలహాదారులు.
సెల్ :9963732303

అంతరిక్ష నిరూపణకు సరిపోయే దృక్పద్ధతే (దృక్సిద్ధాంతమే) సర్వదా ఆచరణ యోగ్యము

ది.వి 28-03-2017 మంగళవారము రోజుననే సరి అయిన హేమలంబి నామ సంవత్సర ఉగాది. అదే రోజు ఉగాది పండుగ

కల్యాది 5117, శాలివాహన శకం 1938, శ్రీ దుర్ముఖి నామసం॥ మాఘ శు॥పంచమి బుధవారం నుండి ఫాల్గుణ శు॥ విదియ మంగళవారం వరకు.

2017
ఫిబ్రవరి FEBRUARY

సూచన : ఇందులోని గంటలు తిథి నక్షత్రముల యొక్క అంత్యములను, వర్జ్యము యొక్క ఆద్యంతములను తెలుపును. రాహు కాలము, వార దుర్ముహూర్తము, యమగండ కాలము ఉ॥ 6-00 గం॥లకు సూర్యోదయముగా గుర్తించి రాయడం జరిగినది. ఇతర వివరములకు సిద్ధాన్తి గారిని ఫోన్‌ద్వారా సంప్రదించగలరు.

పఞ్చాఙ్గ కర్త : బ్రహ్మశ్రీ "దైవజ్ఞ" యల్. సుబ్రహ్మణ్య సిద్ధాన్తి, కంచిపీఠ ఆస్థాన సిద్ధాంతి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆగమ సలహాదారులు. సెల్ :9963732303





ఆది రాహు సా.4-30-6-00 యమ మ.12-00-1-30 దు.సా.4-24ను 5-12కు **SUN**		శు॥ **5** **నవమి సా. 06-29** కృత్తిక సా. 5-07 శే.వ.ఉ. 7-23 వ.	బ॥ **12** **విదియ రా.తె. 04-41** మఖ ఉ. 8-40 వ.సా. 4-46 ల 6-24 వ.	బ॥ **19** **అష్టమి మ. 02-17** అనూరాధ రా. 10-07 వ.రా.తె. 4-22 ల 6-09	● బ॥ **26** **అమావాస్య రా. 08-28** ధనిష్ఠ ఉ. 7-16 వ.మ. 2-20 ల 3-55 వ.
సోమ రాహు ఉ.7-30-9-00 యమ ఉ.10-30-12-00 దు.మ.12-24ను 1-12 కు దు.మ.2-48ను 3-36 కు **MON**		శు॥ **6** **దశమి సా. 04-09** రోహిణి మ. 3-29 వ.ఉ. 8-02 ల 9-31 వ. పునః వ.రా. 8-42 ల 10-11వ.	బ॥ **13** **తదియ రా.తె. 04-56** పుబ్బ ఉ. 8-59 వ.సా. 4-29 ల 6-08 వ.	వ. బ॥ **20** **నవమి సా. 04-41** జ్యేష్ఠ రా. 12-53 వర్జ్యం లేదు.	ఫాల్గుణ శు॥ **27** **పాడ్యమి రా. 07-06** శతతార ఉ. 6-50 పూర్వాభాద్ర రా.తె. 5-57 వ.మ. 1-00 ల 2-32 వ.
మంగళ రాహు మ.3-00-4-30 యమ ఉ.9-00-10-30 దు.ఉ.8-24ను 9-12కు దు.రా.10-48ను 11-36కు **TUE**		శు॥ **7** **ఏకాదశి మ. 01-47** మృగశిర మ. 1-49 వ.రా. 9-40 ల 11-09 వ.	బ॥ **14** **చవితి రా.తె. 05-51** ఉత్తర ఉ. 9-57 వ.సా. 6-54 ల 8-36 వ.	బ॥ **21** **దశమి సా. 06-45** మూల రా.తె. 3-18 వ.రా. 1-32 ల 3-18 వ.	శు॥ **28** **విదియ సా. 05-20** ఉత్తరాభాద్ర రా.తె. 4-44 వ.మ. 3-04 ల 4-35 వ.
బుధ రాహు మ.12-00-1-30 యమ ఉ.7-30-9-00 దు.ఉ.11-36ను 12-24కు **WED**	శు॥ **1** **పంచమి రా. 02-20** ఉత్తరాభాద్ర రా. 10-07 వ.ఉ. 8-06 ల 9-39 వ.	శు॥ **8** **ద్వాదశి ఉ. 11-29** ఆర్ద్ర మ. 12-14 వ.రా. 11-31 ల 1-01 వ.	బ॥ **15** **పంచమి పూర్తి** (24గం॥) హస్త ఉ. 11-32 వ.రా. 8-15 ల 10-00 వ.	బ॥ **22** **ఏకాదశి రా. 08-19** పూర్వాషాఢ రా.తె. 5-12 వ.మ. 1-39 ల 3-23 వ.	
గురు రాహు మ.1-30-3-00 యమ ఉ.6-00-7-30 దు.ఉ.10-00ను 10-48 కుదు.మ.2-48ను 3-36 కు **THU**	శు॥ **2** **షష్ఠి రా. 12-42** రేవతి రా. 9-12 వ.ఉ. 9-39 ల 11-11 వ.	శు॥ **9** **త్రయోదశి ఉ. 09-21** పునర్వసు ఉ. 10-48 వ.సా. 6-25 ల 7-57 వ.	బ॥ **16** **పంచమి ఉ. 07-23** చిత్త మ. 1-41 వ.రా. 7-54 ల 9-40 వ.	బ॥ **23** **ద్వాదశి రా. 09-18** ఉత్తరాషాఢ రా.తె. 6-30 వ.మ. 1-38 ల 3-19 వ.	
శుక్ర రాహు ఉ.10-30-12-00 యమ మ.3-00-4-30 దు.ఉ.8-24ను 9-12 కు దు.మ.12-24ను 1-12 కు **FRI**	శు॥ **3** **సప్తమి రా. 10-49** అశ్విని రా. 8-02 వ.సా. 4-13 ల 5-45 వ. పునః వ.రా.తె. 5-5 ల 6-35వ.	○ శు॥ **10** **చతుర్దశి ఉ. 07-30** ఉపరి పౌర్ణమి రా.తె. 6-02 పుష్యమి ఉ. 9-40 వ.రా. 10-04 ల 11-37	బ॥ **17** **షష్ఠి ఉ. 09-25** స్వాతి సా. 4-18 వ.రా. 10-34 ల 12-22	బ॥ **24** **త్రయోదశి రా. 09-38** శ్రవణం పూర్తి (24గం॥) వ.ఉ. 10-37 ల 12-15	
శని రాహు ఉ.9-00-10-30 యమ మ.1-30-3-00 దు.ఉ.6-00ను 7-36కు **SAT**	శు॥ **4** **అష్టమి రా. 08-44** భరణి సా. 6-39 వ.రా.తె. 5-53 లగాయితు.	వ. బ॥ **11** **పాడ్యమి రా.తె. 5-04** ఆశ్లేష ఉ. 8-55 వ.రా. 8-47 ల 10-22 వ.	వ. బ॥ **18** **సప్తమి ఉ. 11-48** విశాఖ రా. 7-11 వ.రా. 11-40 ల 1-28 వ.	వ. బ॥ **25** **చతుర్దశి రా. 09-20** శ్రవణం ఉ. 7-11 వ.ఉ. 11-12 ల 12-48	

ముఖ్య దినములు

1. వసంత పంచమి
2. షష్ఠ్యోపవాసం
3. **రథసప్తమి**
   వైవస్వత మన్వాది
4. భీష్మాష్టమి
5. మధ్వ నవమి
   కృత్తికోపవాసం
7. సర్వేషాం ఏకాదశి
   భీష్మైకాదశి,ద్విపుష్కర యోగం
8. భీష్మ ద్వాదశి
   ప్రదోష వ్రతం
9. వరాహ కల్పాది
   గురుపుష్యయోగం
12. **కుంభ సంక్రమణం**
   రా॥08-39 ని॥లకు
14. సంకష్టహర చతుర్థి
   వాలెంటైన్స్ డే
18. త్రిపుష్కర యోగం
19. శివాజీ జయన్తి
22. సర్వేషాం ఏకాదశి
24. **మహా శివరాత్రి**
   ప్రదోష వ్రతం
25. మాస శివరాత్రి
26. ద్వాపర యుగాది
27. చంద్రోదయం

అంతరిక్ష నిరూపణకు సరిపోయే దృక్పద్ధతే (దృక్సిద్ధాంతమే) సర్వదా ఆచరణ యోగ్యము

ది.వి 28-03-2017 మంగళవారము రోజుననే సరి అయిన హేమలంబ నామ సంవత్సర ఉగాది. అదే రోజు ఉగాది పండుగ

కల్యాది 5117, శాలివాహన శకం 1938, శ్రీ దుర్ముఖి నామసం॥ ఫాల్గుణ శు॥తదియ బుధవారం నుండి శ్రీహేమలంబ సం॥ చైత్ర శు॥ చవితి శుక్రవారం వరకు.

2017
మార్చి MARCH

సూచన : ఇందులోని గంటలు తిథి నక్షత్రముల యొక్క అంత్యములను, వర్జ్యము యొక్క ఆద్యంతములను తెలుపును. రాహు కాలము, వార దుర్ముహూర్తము, యమగండ కాలము ఉ॥ 6-00 గ॥లకు సూర్యోదయముగా గుర్తించి రాయడం జరిగినది. ఇతర వివరములకు సిద్ధాన్తి గారిని ఫోన్‌ద్వారా సంప్రదించగలరు.

పఞ్చాఙ్గ కర్త : **బ్రహ్మశ్రీ "దైవజ్ఞ" యల్. సుబ్రహ్మణ్య సిద్ధాన్తి,** కంచిపీఠ ఆస్థాన సిద్ధాంతి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆగమ సలహాదారులు. సెల్ :9963732303

ముఖ్య దినములు
3. షష్ఠ్యోపవాసం
4. కృత్తికోపవాసం త్రిపుష్కర యోగం
8. సర్వేషాం ఏకాదశి,ఉమెన్స్ డే
9. గురుపుష్యయోగం
10. దక్షిణభారతప్రాంత కామదహనం, ప్రదోష వ్రతం
11. ఉత్తరభారతప్రాంత కామదహనం
12. హోళికోత్సవం బ్రహ్మసావర్ణిక మన్వాది
13. వసంతోత్సవం
14. మీన సంక్రమణం సా॥05-33 ని॥లకు
15. బ్రహ్మకల్పాది
16. సంకష్టహర చతుర్థి
20. శుక్రమౌఢ్యమి ప్రారంభం
24. మతత్రయ ఏకాదశి
25. శనిత్రయోదశి
26. మాసశివరాత్రి
28. శ్రీ హేమలంబ నామ సంవత్సర యుగాది

ఆది SUN రాహు సా.4-30-6-00 యమ మ.12-00-1-30 దు.సా.4-24ను 5-12కు		**5** శు॥ **అష్టమి రా.తె. 03-59** రోహిణి రా. 9-01 వ.మ. 1-30 ల 3-00 వ. పునఃవ.రా. 2-19ల 3-49 వ.	○ **12** శు॥ **పౌర్ణమి రా. 08-23** పుబ్బ సా. 5-41 వ.రా. 1-12 ల 2-52 వ.	**19** బ॥ **సప్తమి పూర్తి** (24గం॥) జ్యేష్ఠ పూర్తి (24గం॥) వ.మ. 12-31 ల 2-19 వ.	**26** బ॥ **త్రయోదశి మ. 12-29** శతతార సా. 4-29 వ.రా. 10-34 ల 12-06 వ.
సోమ MON రాహు ఉ.7-30-9-00 యమ ఉ.10-30-12-00 దు.మ.12-24ను 1-12 కు దు.మ.2-48ను 3-36 కు		**6** శు॥ **నవమి రా. 02-01** మృగశిర రా. 7-42 వ.రా.తె. 3-43 ల 5-15వ.	**13** బ॥ **పాడ్యమి రా. 08-51** ఉత్తర సా. 6-42 వ.రా.తె. 3-38 ల 5-20 వ.	**20** బ॥ **సప్తమి ఉ. 08-19** జ్యేష్ఠ ఉ. 9-10 వర్జ్యం లేదు.	**27** బ॥ **చతుర్దశి ఉ. 10-44** పూర్వాభాద్ర మ. 3-20 వ.రా. 12-17 ల 1-46 వ.
మంగళ TUE రాహు మ.3-00-4-30 యమ ఉ.9-00-10-30 దు.ఉ.8-24ను 9-12కు దు.రా.10-48ను 11-36కు		**7** శు॥ **దశమి రా. 12-17** ఆర్ద్రా సా. 6-37 వ.రా.తె. 6-11 లగాయిత్తు.	**14** బ॥ **విదియ రా. 09-49** హస్త రా. 8-12 వ.రా.తె. 4-52 లగాయిత్తు.	**21** బ॥ **అష్టమి ఉ. 10-31** మూల ఉ. 11-51 వ.ఉ. 10-04 ల 11-51 వ. పునఃవ.రా. 10-22 ల 12-07 వ.	● **28** బ॥ **అమావాస్య ఉ. 08-26** ఉపరి శు॥పాడ్యమిరా.తె.5-44 ఉత్తరాభాద్ర మ. 1-41 వ.రా. 12-40 ల 2-08 వ.
బుధ WED రాహు మ.12-00-1-30 యమ ఉ.7-30-9-00 దు.ఉ.11-36ను 12-24కు	**1** శు॥ **తదియ మ. 03-17** రేవతి రా.తె. 3-16 వ.సా. 4-00 ల 5-30 వ.	**8** శు॥ **ఏకాదశి రా. 10-49** పునర్వసు సా. 5-46 శే.వ.ఉ. 7-44 వ. పునఃవ.రా. 1-35ల 3-8 వ.	**15** బ॥ **తదియ రా. 11-17** చిత్త రా. 10-11 శే.వ.ఉ. 6-36 వ. పునఃవ.రా.తె. 4-20ల 6-6వ.	**22** బ॥ **నవమి మ. 12-18** పూర్వాషాఢ మ. 2-07 వ.రా. 10-41 ల 12-23 వ.	**29** శు॥ **విదియ రా. 02-46** రేవతి ఉ. 11-39 వ.రా.తె. 5-47 లగాయిత్తు.
గురు THU రాహు మ.1-30-3-00 యమ ఉ.6-00-7-30 దు.ఉ.10-00ను 10-48 కుదు.మ.2-48ను 3-36 కు	**2** శు॥ **చవితి మ. 01-03** అశ్విని రా. 1-41 వ.రా. 9-57 ల 11-27 వ.	**9** శు॥ **ద్వాదశి రా. 09-39** పుష్యమి సా. 5-12 వ.రా.తె. 5-53 లగాయిత్తు.	**16** బ॥ **చవితి రా. 01-11** స్వాతి రా. 12-35 వర్జ్యం లేదు.	**23** బ॥ **దశమి మ. 01-27** ఉత్తరాషాఢ మ. 3-47 వ.రా. 7-57 ల 9-37 వ.	**30** శు॥ **తదియ రా. 11-42** అశ్విని ఉ. 9-24 శే.వ.ఉ.7-14 వ. పునఃవ.సా. 6-05 ల 7-32 వ.
శుక్ర FRI రాహుఉ.10-30-12-00 యమ మ.3-00-4-30 దు.ఉ.8-24ను 9-12 కు దు.మ.12-24ను 1-12 కు	**3** శు॥ **పంచమి ఉ. 10-43** భరణి రా. 12-04వ.ఉ. 10-38 ల 12-08 వ.	**10** శు॥ **త్రయోదశి రా. 08-49** ఆశ్రేష సా. 4-59 శే.వ.ఉ. 7-28 వ. పునఃవ.రా.తె. 5-03 లగాయిత్తు	**17** బ॥ **పంచమి రా.తె. 3-26** విశాఖ రా.తె. 3-19 వ.ఉ. 6-49 ల 8-36 వ.	**24** బ॥ **ఏకాదశి మ. 01-53** శ్రవణం సా. 4-45 వ.రా. 8-47 ల 10-24 వ.	**31** శు॥ **చవితి రా. 8-40** భరణి ఉ. 7-06 కృత్తిక రా.తె. 4-53 వ.సా. 5-59 ల 7-26 వ.
శని SAT రాహు ఉ.9-00-10-30 యమ మ.1-30-3-00 దు.ఉ.6-00ను 7-36కు	**4** శు॥ **షష్ఠి ఉ. 08-23** ఉపరి సప్తమి రా.తె. 6-07 కృత్తిక రా. 10-29వ.ఉ. 11-17 ల 12-46 వ.	**11** శు॥ **చతుర్దశి రా. 08-2** మఖ సా. 5-07శే.వ.ఉ. 6-40 వ.పునఃవ.రా. 1-19ల 2-57 వ.	**18** బ॥ **షష్ఠి రా.తె. 05-52** అనూరాధ రా.తె. 6-15 వ.ఉ. 7-48 ల 9-36 వ.	**25** బ॥ **ద్వాదశి మ. 01-33** ధనిష్ఠ సా. 4-59 వ.రా. 12-02 ల 1-36 వ.	పఞ్చాఙ్గ కర్త : బ్రహ్మశ్రీ "దైవజ్ఞ" సుబ్రహ్మణ్య సిద్ధాన్తి, కంచిపీఠ ఆస్థాన సిద్ధాంతి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆగమ సలహాదారులు. సెల్ :9963732303

అంతరిక్ష నిరూపణకు సరిపోయే దృక్పద్ధతే (దృక్సిద్ధాంతమే) సర్వదా ఆచరణ యోగ్యము

☎ : 0883 - 246 25 65

mohan PUBLICATIONS

అజంతా హోటల్ ఎదురుగా, కోటగుమ్మం,
రాజమహేంద్రవరం - 533 101.

ది.వి 28-03-2017 మంగళవారము రోజుననే సరి అయిన హేమలంబి నామ సంవత్సర ఉగాది. అదే రోజు ఉగాది పండుగ

కల్యాది 5118, శాలివాహన శకం 1939, శ్రీహేమలంబ సం॥ చైత్ర శు॥ పంచమి శనివారం నుండి వైశాఖ శు॥ పంచమి ఆదివారం వరకు.

2017
ఏప్రిల్ APRIL

సూచన : ఇందులోని గంటలు తిథి నక్షత్రముల యొక్క అంత్యములను, వర్జ్యము యొక్క ఆద్యంతములను తెలుపును. రాహు కాలము, వార దుర్ముహూర్తము, యమగండ కాలము ఉ॥ 6-00 గ॥లకు సూర్యోదయముగా గుర్తించి రాయడం జరిగినది. ఇతర వివరములకు సిద్ధాన్తి గారిని ఫోన్‌ద్వారా సంప్రదించగలరు.

పఞ్చాఙ్గ కర్త : బ్రహ్మశ్రీ "దైవజ్ఞ" యల్. సుబ్రహ్మణ్య సిద్ధాన్తి, కంచిపీఠ ఆస్థాన సిద్ధాంతి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆగమ సలహాదారులు. సెల్ :9963732303

